# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వతపత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*



సంక్రాంతి
శుభాకాంక్షలతో
తె.క.స.

[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

January 1990

ADDRESS CORRECTION REQUESTED

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

సంపుటి 7 జనవరి 1990 సంచిక 1

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
1650 Ohio Avenue, North Brunswick, NJ 08902

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 937-6991

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 956-9151

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

**Annual Events**
Ms. Madhavi Vemuri
(201) 251-4983

**Membership Services**
Ms. Prema Reddy
(201) 876-9138

**Special Programs**
Dr. M.D.N. Rao
(201) 627-8245

**Philanthrophic Projects**
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

**Youth Activities**
Ms. Bharathi Kintala
(201) 580-0991



**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.


## మామాట:

ఇరవయ్యో శతాబ్దపు ఆఖరు దశాబ్దం వచ్చింది. ఎన్నో యంత్రాలు, మారణ యంత్రాలతో నిలయమైన ఇరవ శతాబ్దం వెళ్ళిపోతూ వస్తున్నది. వచ్చే శతాబ్దానికి స్వాగతం పలికే ఆలోచనలకిది సమయం. ముందు తరాలను గురించిన ఆలోచనలకు కూడా యిది సమయమే. ప్రశాంతంగా వుండి తమాషాలు చూడకుండా ప్రత్యక్షంగా ఉద్యమంలోనూ పాల్గొని, తగు రీతిని సలహాలను యిచ్చి, రాబోయే తరాలకు మార్గదర్శకులవ్వాలి. విభేదాలను ఛేదించాలి. ఒకే మార్గంపై నడువగలగాలి. నడిపించగలగాలి. మనిషిని మనిషి చూడగలగాలి. లేకుంటే ఈ యంత్రాల కౌగిలిలో, కంప్యూటర్ల రణగొణధ్వనిలో మన వ్యక్తిత్వమే మరచి పోగలిగే సమయం వస్తున్నది. కేవలం నంబర్లతోనే సంచరించకుండా, ఆ నంబర్ల వెనుక వ్యక్తులూ, వ్యక్తిత్వాలు వున్నారనే భావించుకోవాలి. లేకుంటే మనమందరమూ యంత్రాలైపోము!! మస్తిష్కాలే మాయమైపోవూ!!!

— కి. ర. —

## విషయ సూచిక:


1. మామాట ... 2
2. కథ ... 3
3. Election Results, News ... 5
4. కన్నతల్లి " కథ.. పి. సత్యవతి ... 7,8,9
5. గ్రాంఫోనీయం.. కథ.. కూచి సాయిశంకర్ ... 9
6. 20 Questions .... K.V. RAO ... 11
7. ఇందుప్రియ.. సీరియల్.. పాలబండ విజయలక్ష్మి 13,14,15,16,17
8. Application Form ... 15
9. MISS & MR. TANA ANNOUNCEMENT ... 21
10. నాకే మొగుడువద్దు.. కథ.. కే. సరోజ ... 22,23
11. కళావేదిక-2 ... ఈశ్వర వేణుగోపాల్ ... 23
12. Question of the month ... 23
13. MATRIMONIAL ... 25
14. సుభాషితాలు ... 25
15. పిల్లకాలువలు.. కథ.. కొయిలి ఉస్సర్ల ... 27,28,29,30,31
16. బ్రతికేందుకు సాకు.. కథ.. పే. యస్. మూర్తి .. 28,29,30,31
17. పిచ్చిపిల్లి.. గేయం.. పాలపర్తి కృష్ణమూర్తి నంద్యప్రసాద్ ... 31
18. దేవుని భూమి-కథ... బోయ జంగయ్య ... 33
19. సంక్రాంతి లక్ష్మి.. గేయం.. ఏ. రామసుబ్బారెడ్డి ... 33
20. ANSWERS TO 20 QUESTIONS ... 34


ఇరవయ్యో శతాబ్దం ఆఖరు దశాబ్దంలో మీ కందరకూ శుభం కలగాలి...


EDITORIAL COMMITTEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.



Ad Donations: Cover Pages: $400, Full Page: $300, ½ Page: $175, ¼ Page: $100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.

PLEASE PATRONIZE OUR ADVERTISERS.....


సంక్రాంతి శోభ

— చురకా చలం

బూంబాయి. ఇందిరా


The Articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.

ఇంటర్వల్‌లో లైట్లు వేశారు హాల్లో. ఆఫీసరు శెలవు పెట్టాడని తెలిసి మాట్నీ కొచ్చిన జగన్నాథం కాఫీ త్రాగడానికని లేచాడు. యథాలాపంగా ఆడవాళ్ళ సీట్లకేసి చూసేసరికి పక్కింటి పార్వతి కనబడింది. ఆమెతో బాటు తన భార్యకూడా వచ్చిందేమోనన్న అనుమానం కలిగింది.

పార్వతి వంగుని పక్కను న్నామెతో మాట్లాడుతోంది. పార్వతి కాస్త తప్పుకుంటే తన భార్య వుందో లేదో చూడొచ్చు. కాని ఎంతకీ పార్వతి తప్పుకోదే?

కాని అంతకు ముందే పార్వతి జగన్నాథాన్ని చూసి అతని భార్య కామేశ్వరి కనబడకుండా అడ్డంగా నిలబడిందని జగన్నాథానికి తెలియదు.

సినిమా వదిలే వేళకు ముందుగా బయట పడి ఆడవాళ్ళ గేటు దగ్గర కాపలా వేశాడు జగన్నాథం కాస్త దూరంగా నిలబడి.

సందేహం లేదు తన భార్య కూడా వచ్చింది. తన్నడగ లేదు, డబ్బులడగ లేదు. ఆశ్చర్యపోయి ఆలోచించాడు.

"పాలపాకెట్లు తెప్పించడంలోను, కూరలు, సరుకులు కొనడంలోను ఆడవాళ్ళు కమిషన్ కొట్టేసి వాళ్ళకి కావలసిన వస్తువులు కొనుక్కుంటారు. మనం ఆఫీసు నుంచి యింటి కొచ్చే వేళకు హాయిగా మాట్నీలకు, నూన్ షోలకు వెళ్ళి వస్తుంటారు. అందుకే నేను ప్రత్యేకించి డబ్బులివ్వను. డబ్బంతా నా దగ్గరే వుంచుకుని మానేజి చేస్తా"నని ఓ మిత్రుడు మాటల సందర్భంలో చెప్పిన విషయం గుర్తుకొచ్చింది జగన్నాథానికి.

ఆఫీసు నుంచి మామూలుగా వచ్చే వేళకు యింటికి వచ్చాడు జగన్నాథం.

కామేశ్వరి పని హడావిడిలో మామూలుగానే వుంది. పిల్లలు ముందు గదిలో చదువుకోవడం చూసి వంటింట్లోకి వచ్చి "పార్వతి సినిమాకి వెళ్ళినట్లుంది యివాళ. ఆ మీదుగా ఆఫీసు నుంచి వస్తుంటే గేట్లోంచి వస్తూ కనబడింది" అన్నాడు జగన్నాథం.

ఏదో వస్తువు వెతుకుతున్నట్లుగా మొహం చాటేసింది కామేశ్వరి.

'ఎంత తెలివి? ఆఫీసు ఎగ్గొట్టి తను సినిమాకి వచ్చింది చెప్పకుండా ఆవిడ వెళ్ళిందని అంటాడు!' అనుకుంది లోపల. 'తన్ను కూడా చూశాక ఎందుకో యీ ముసుగులో గుద్దులాటలాగ అడగడం? తనేం చెప్తుందో విందామని కాకపోతే-'అనుకుంది.

"ఆ నన్ను కూడా బలవంతంగా తీసి కెళ్ళింది. వెధవ సినిమా ఏం బాగాలేదు. నేను మిమ్మల్ని అడగలేదు. నా దగ్గర డబ్బుల్లేవని అన్నా వినక లాక్కెళ్ళింది. ఆ డబ్బులావిడకు యివ్వాలి" అన్నది కామేశ్వరి.

'అమ్మయ్య తనను ఆడవాళ్ళిద్దరూ చూడలేదను కున్నాడు జగన్నాథం- మనసులో.

"అలాగే యిద్దాంలే జీతం వచ్చాక" అని అవతలి గదిలోకి వెళ్ళాడు.

'నేను వెళ్ళలేదు-నాకు తెలియదు. ఆవిడ వెళ్ళిందేమో అని అంటానేమోనని ఆరా తీయడం కాకపోతే ఏమిటో యీ యన మాటలు! పార్వతిని చూసినాయన నన్ను చూడకనా యీ అడగటం- 'అందుకే ఉన్న నిజం చెప్పాననుకుంది కామేశ్వరి.

నెలాఖరున జగన్నాథం మిత్రుని మాటలు నిజమవడంతో "సినిమా డబ్బు లివిగో! పార్వతికి అప్పు తీర్చు" అని కామేశ్వరికి డబ్బులివ్వలేదు.

"మగవాడిని ఎప్పుడలా ఎదురుగా ఎదిరించ కూడదు. ఒక వేళ రెండు మాటలు మొగడున్నవాడు అన్నా యివతలికి రావాలి గాని ఎందుకన్నానని నిగ్గదీయ కూడదు_నాకు ఎందుకు హక్కు లేదు, స్వేచ్ఛ లేదు- అని ఎదిరించక తల వంచుకుని వాళ్ళు ఆఫీసు నుంచి యింటికి వచ్చేలోగా నీకు కావలసిన పనులు నువ్వు నేర్పరితనంగా చేసుకోవచ్చు. ఆ చాకచక్యమే ఆడదానికి కావలసింది"అని తనను కాపురానికి పంపించేముందు తల్లి చెప్పిన మాటలు గుర్తుకు వచ్చి భర్తను సినిమా బాకీ తీర్చేందుకు డబ్బు లిమ్మని కామేశ్వరి అడగలేదు.

ఒకరి లొసుగులొకరికి తెలుసు కాని ఎవరూ దాన్ని గురించి మాట్లాడుకోరు.

ఏతావాతా పది మంది అనుకునేదేమంటే కామేశ్వరి గుణవతి. భర్త జగన్నాథమే ఇల్లు మానేజి చేస్తాడు. ఆవిడ చేతికి డబ్బు లివ్వడు-అని.








# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

Century 21®

REALTOR® MLS

ANN CAIAZZO REALTY, INC.
1525 HIGHWAY 1 SOUTH
NORTH BRUNSWICK, NEW JERSEY 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

* Buying a home
* Selling a home
* Commercial and Investment Property
* Relocation assistance

MURALI B. MANIKONDA
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

## LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

E HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

# పరిచయం

జీవితం ఒక రైలు ప్రయాణం లాంటిది. ఇందులో ఎన్నో మజిలీలు. ఎన్నో అనుబంధాలు. ఎన్నో మరపురాని సంఘటనలు.... ఆమె నన్ను మరచిపోవచ్చు కాని, నేనుమటుకు మరువలేను ఏం జరిగిందంటే ......"

అది వానాకాలం రోజులు....

ఆరోజు కంపార్ట్‌మెంట్ అంతా దాదాపు ఖాళీగా వుంది. బహుశా పిల్లల సెలవులయిపోవటం వలన, బిజినెస్ సీజన్ కాకపోవటంవలన కాబోలు. కంపార్ట్‌మెంట్‌లో చాల కొద్ది మంది మటుకే ఉన్నారు. రైలు స్పీడు తగ్గింది. మెల్లగా స్టేషన్ చేరింది.

'లోనావాల చిక్కీ' 'లోనావాల చిక్కీ'. అబ్బాయి గట్టిగా అరుస్తున్నారు. అప్పుడే 'లోనవాల' వచ్చేసిందనుకొన్నాను. ఇంతలో ఒక అమ్మాయి హడావిడిగా, కిటికీ ప్రక్కనున్న ఎదురు సీటులో వచ్చి కూర్చుంది. అమ్మాయి అమ్మా, నాన్న అనుకుంటాను అన్ని జాగ్రత్తలు చెపుతున్నారు. అపరిచయస్తులతో మాట్లాడవద్దని చేతులు పైకి పెట్టవద్దని. ఆమె 'అలాగే ... అలాగే' అంటూ నాకు దగ్గరగా జరుగుతుంది.

ప్రపంచమే ఒక ఉద్యానవనం. రంగు రంగుల పూలతో, లతలతో, మొక్కలతో. చెట్లతో కోటలు అందాలు వెదజల్లుతున్నట్లే ఈ జనావళిలో కూడా చిత్ర, విచిత్ర వేషధారులు, భాషలు, హావభావాలు....గమనిస్తుంటే చాల విచిత్రంగా, సరదాగా వుంటుంది. సప్త రంగులతో, ఇంద్రధనుస్సు కాంతులతో నిండిన ఈ ప్రపంచాన్ని చూసి ఆనందించే వాళ్ళెందరు? పసిమి కాంతులను బంతిపూలను, ముద్ద మందారాలను చూసి భగవంతుని సృష్టిని మెచ్చుకొనేవాళ్ళు కొందరే ఉంటారు. సర్వేంద్రియాలలో కళ్ళు చాల ముఖ్యమయినవి. కళ్ళులేని జీవితం చాల కష్టం, అంధకార అగాధం.... శూన్యం!

యుద్ధంలో గాయపడిన నా కళ్ళు మళ్ళీ ఈ జగత్తును చూడటానికి పనికిరాకుండా పోయాయి. ఇప్పుడు చెవులే నా కళ్ళు! శబ్దం, వాసన, రుచి.... వీటినిబట్టి ఏం జరుగుతోందో ఏదేమిటో తెలుస్తోంది.

దాన్నిబట్టి ఆ అమ్మాయి గాజు గాజులు రెండు చేతులకూ వేసుకుందని గ్రహించాను. గొంతు బాగుంది. మనిషి కూడా బాగుండవచ్చు!

"మీరుకూడా బొంబాయి వస్తున్నారా?" అని అన్నాను. చిన్న ఊపుతో బయల్దేరిన రైలు వేగం పుంజుకుంది.

"................"

బహుశ అపరిచయస్తులతో మాట్లాడవద్దని చెప్పిన విషయం ఆ అమ్మాయికి గుర్తుండవచ్చు.

"మీరుకూడా బొంబాయి వస్తున్నారా?" గొంతు కాస్త హెచ్చించి అడిగాను.

"క్షమించండి. నన్నడిగారనుకోలేదు" తియ్యగా, నెమ్మదిగా వుంది ఆమె స్వరం.

"ఒకవేళ బొంబాయివెళ్ళే రైలు ఎక్కినప్పుడు అక్కడికే వస్తున్నారా అని అడగటం తప్పేననుకోండి". సంభాషణ కొంత సాగిద్దామని అన్నాను.

"అప్పే దాదిదేనుండండి నేను దాదర్ వరకు వస్తున్నాను. అక్కడ మావ స్టేషన్‌కి వస్తామని క్రిందటి వారం ఉత్తరం వ్రాశారు. మీరు బొంబాయిలో ఎక్కడుంటారు?" అందామె.

"జుహూ బీచ్ దగ్గర మా అన్నగారిల్లు ఉంది. మా అన్న దగ్గర కొన్నాళ్ళు ఉందామని వెళ్తున్నాను." సిగరెట్టు వెలిగించుకుంటూ అన్నాను.

"ఓహో! జుహూ బీచ్ దగ్గర మీ ఇల్లు. చాలా అదృష్టవంతులండి. రోజూ బీచ్‌కి వెళ్ళొచ్చు. సంధ్యాసమయంలో ఎంత బాగుంటుందో. ఒంటెమీదకూర్చుని తిరుగుతూ ఉంటే చాల సరదాగా ఉంటుంది" చిన్ననాటి విషయాలు గుర్తుచేసుకుంటూ అంది.

"వర్షం చాల బాగా పడుతోంది" అన్నాను కిటికీ షట్టర్ క్రిందికి లాగుతూ.

"ఊఁ" అందామె.

ఈసారి కొంత ధైర్యం చేసి "మీరు బాగుంటారండి" అన్నాను. నల్ల కళ్ళజోడు కొంచెం పైకి సర్దుకొంటూ.

"థాంక్స్. చాల మంది అలాగే అంటారు" అంది ఆమె.

ఆమె నిజంగానే బాగుంటుంది కాబోలు అనుకున్నాను పొడుగుపాటి జడ, తీరయిన ముఖం, విశాలమైన నేత్రాలు, దానిమ్మ గింజల్లాంటి పళ్ళు, చెంగావి రంగు చీర కట్టుకున్న అందమయిన అమ్మాయి నాకు అంతర్లీనంగా కనిపించింది.

"..........!?"

"..........!?"

వాన పూర్తిగా తగ్గిపోయినట్లుంది. ఆ అమ్మాయి కిటికీ షట్టర్ పైకి ఎత్తింది. ఇంతలో దాదర్ స్టేషన్ వచ్చేసింది. ప్రయాణం తొందరలో ముగిసినందుకు నాలో నేను సంతోషించాను. ఆ అమ్మాయి తన సూట్‌కేస్ తీసుకుని నడుస్తుండగా "వస్తానండి" అని చెప్పి ఆ అమ్మాయి రైలు దిగి వెళ్ళిపోయింది.

ఇంతలో ఇంకొక వ్యక్తి వచ్చి ఎదురు సీటులో కూర్చున్నాడు. అతను మాట్లాడే భాషను బట్టి, తెలుగు వాడనుకొన్నాను. కుతూహలంతో అడిగాను. "ఆ బీ[illegible] లడ్‌కీ యహాఁసే చలీ గయీనా [illegible] హై?"

"బహుత్ సుందర్ లడ్‌కీ హై", తమలపాకు నములుతూ అన్నాడు

"పర్ క్యా ఫాయదా, ఓ అంధీ హై" అన్నాడు.

రైలు వేగంగా బయల్దేరి వి.టి.వి చేరుకోటానికి వేగం పెంచుకుంది. నాకు చాలా బాధ అనిపించింది. ఆలోచనలమీద ఆలోచనలు సముద్రపు కెరటాల వలె ఒకదానిమీద ఒకటి రావటం మొదలుపెట్టాయి. విశాలమయిన నేత్రాలు... తీరైన ముఖం ....పసిమిఛాయ .... దానిమ్మ గింజల్లాంటి పళ్ళు.... చెంగావి రంగు చీర....పొడుగైన జడ.... ఆలోచనల నుంచి తేరుకొనేలోగా "విక్టోరియా టెర్మినస్" స్టేషన్ వచ్చేసింది.

—వి. ఎ. మాణిక్యాంబ

తెలుగు జ్యోతికి మీ రచనలను పంపండి. మీ పిల్లలను కూడా ప్రోత్సహించి, రచనలను వ్రాయమనండి.

— కె. ర.



---

News:

1. Dr. Appajosyula Sathyanaranay, Associate Professorin Electrical Engg. & Computer Science, Stevens Institute of Technology has been awarded the 1989 Alexander Crombic Humphrey's distinguished teaching Associate Professor Award consisting of $1000 and a Citation from STevens. In 1988, he was the recipient of Jess H. Davis Memorial Research Award carrying a cash prize of $1000. TFAS congratulates our life member for these distinguished awards.

2. Our member Ms. Vatsala Gabbur is conducting Telugu classes on Saturday at 11.30 A.M. and 4.00 P.M. at 206 Derby Street, East Williston, NY 11596, (516) 741-8325. Those interested may contact her. She also mentioned that if a party of more than 5 are interested in learning Telugu, she would adjust the timings.

*************************************************

PLEASE RENEW YOUR MEMBERSHIP OF TFAS AND RECEIVE TELUGU JYOTHI UNINTERRUPTED AND ENJOY THE OPPORTUNITY TO PARTICIPATE IN THE FUNCITONS AND WORKINGS OF TFAS.



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE AND PENSION SERVICES

**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**

(718) 762-7173
(718) 961-3654
(201) 463-0876

SEMINARS ON TAXES, INSURANCE AND PENSION TOPICS

CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

# "కన్నతల్లీ–నిన్ను కడుపులో దాచుకోనా..."

— పి. సత్యవతి



శరీరంలో శరీరం, రక్తంలో రక్తం, రూపానికి ప్రతి రూపం ఆ చిన్నారి జీవం. అప్పుడే కళ్లు విప్పిన కందు.

రత్నం తన కడుపు చించుకుని వచ్చిన ప్రాణాన్ని సంభ్రమంగా చూసింది. తాను అనుభవించిన కొద్ది సుఖం రూపు దిద్దుకుని వచ్చిన జీవాన్ని- పువ్వుల్నీ, వెన్నెల్నీ చూస్తే దుఃఖోపశమనం

కారుమేఘాలు కమ్మి, ఇప్పుడో ఇంకాసేపటికో కురవడానికి సిద్ధంగా వున్న ఆకాశంలా వుంది.

అవును. ఒక్కొక్క చెమట బిందువూ ఒక్కొ రూపాయిగా కష్టపడి, సంచెడు రూపాయిలు ప్రోగు చేసుకుని ప్రాణ సమానంగా దాచుకంటే- అవి నీవి కావు ఎవరికో ఇచ్చెయ్ అంటే ఎలా వుంటుంది? ఈ సామ్యం సరయినది కాదేమో! రూపాయిలకి జీవం లేదు. రత్నా నికి చదువు రాదు. ఆమె కథలూ, నవలలూ ఎప్పుడూ చదవలేదు. ఎక్కువ సినిమాలు చూడలేదు. భూమి లున్నాయి కానీ భాష లేదు. శరీరంలో రక్తం, మెదడులో ఆలోచనా, హృదయానికి స్పందనా వున్న ప్రతి ప్రాణికీ భావాలుంటాయి- అనుభూతులుంటాయి భాష లేక పోయినా.

రత్నం తన ప్రతిరూపాన్ని ఆర్తంగా గుండెకి హత్తుకుంది. ఆ స్పర్శ అమృతప్రాయం, ఆ లేలేత పెదవుల్ని తన వేలితో తడిమింది. ఆమె హృదయం వుప్పొంగింది. 'ఇది నాది-నాది-నా రక్తం- నా ప్రాణం- నా జీవితం ఖరీదిది-' ఆ భావనకి ఆమె కళ్లు నీళ్లు నిండాయి.

ముప్పై అయిదేళ్ల రత్నం- దేనికీ ఎన్నడూ కంటి తడి పెట్టని రత్నం- ఆడవాళ్లు కష్టపడ్డానికే పుట్టారని చాలా గాఢంగా నమ్మిన రత్నం. తను పుట్టింది ఎదుటివాళ్లని సుఖపెట్టడానికే అని నమ్మిన రత్నం ఇప్పుడెందుకో అలా అనుకోలేకపోతోంది. తన నమ్మకాలన్నీ తప్పేమో అనే అనుమానం వస్తోంది.

రత్నం పక్క మంచం కేసి చూసింది. ఇరవై నిండీ నిండని బాలింత పచ్చని మొహం, తల చుట్టూ ఎర్రని మఫ్లర్ చుట్టింది. అతను వచ్చేడు. ఆమెకి సంతాన భిక్ష పెట్టినవాడు- మెడలో మంగళసూత్రం కట్టిసంఘంచేత ఆమోద ముద్ర వేయించుకున్నవాడు. బిడ్డని ఎత్తుకుని చూసి చూసి మురుస్తున్నాడు. ఆ

దృశ్యం మాస్తేనే వాలు ఎంత పుణ్యం వస్తుందో, దేవుడి పటానికి దండ వేసి, ''ఎంత బావుందీ అనుకుంటారు'' చాలామంది. కాని ఇలాంటి దృశ్యాల్ని పటం కట్టించరు ఎందుకో. దేవుడు ఆ ప్రేమలో తేడా? ఆ ఆనందంలో తేడా? రత్నం చూసింది. ఇంకా మాడాలనుంది, రత్నం తల్లి వచ్చింది.

''ఇంద కాఫీ త్రాగు. ఇవ్వాళ్టితో నీ కష్టాలు తీరి పోయాయి.''

రత్నానికి కాఫీ త్రాగాలనిపించలేదు. మూడు రోజుల ప్రసవ వేదన అనంతరం శరీరం భారంగా, చాలా నీరసంగా వుంది. కానీ, వంద సంవత్సరాల కఠోర తపస్సు అనంతరం భగవంతుని సాక్షాత్కారం అయి మోక్షం ప్రసాదింపబడ్డట్టు ఈ చిన్నారి చిట్టితల్లి తనకి సాక్షాత్కరించింది. వాలు! ఆకలి లేదు, నీరసం లేదు.

రత్నం తల్లి చాలా గంభీరంగా వుంటుంది ఎప్పుడూ- నవ్వడం మహాపరాధం అన్నట్టు ఆడవాళ్లు నవ్వకూడదని మనసా వాచా నమ్మిన మనిషి.

''మాయదారి ముండ. ఎంత బావుందో'' అంది ఆవిడ. మాయదారి ముండ! నవ్వొచ్చింది రత్నానికి. ఆ పక్క మంచంమీద ఆవిడకి పుట్టిన బిడ్డ బంగారు తల్లి. ఇది మాయదారి ముండ. ''అమ్మా అది మాయదారి ముండ కాదు. బంగారు తల్లి. నిజం అమ్మా, అది నా కడుపులోంచి వచ్చింది. నాదమ్మా, నాది. నా స్వంతం'' అని చెప్పాలనిపించింది.

రత్నానికి మొదటినుంచీ అమ్మంటే భయం.

''కాఫీ త్రాగు'' అంది తల్లి.

రత్నం చాలా యాంత్రికంగా లేచి కూర్చుని ఆమె తెచ్చిన కాఫీ త్రాగింది. తల్లి మొహంలోకి చూసింది. అందులో అలసట, ఆవేదన కనిపించాయి. మూడు రోజులుగా తనని కంటికి రెప్పలా కాచింది, కంటి మీద కునుకు లేకుండా. అవును, తను ఆమె బిడ్డ. ఆమె రక్తంలో రక్తం.

''మొత్తానికి ఎలాగో వొడ్డున పడ్డావు. అయిదు నెలలాయె పూరొదిలి. ఇల్లూ వాకిలీ, మీ నాన్నా ఎలా వున్నారో ఏమో, ఎల్లుండి పథ్యం తిని రాత్రి బండిలో ఎక్కుదాం. అమెరికన్ ఆస్పత్రి దొరసానమ్మతో మాట్లాడాను. అంతా అయిపోయింది'' తల్లి కూడా కాఫీ త్రాగుతూ చెప్పింది.

ఆవిడ ప్రాణం కుదుట పడింది. ఇక రత్నం ఎప్పటికీ తమదే.

''మీ వదినె ఇల్లంతా ఓ కొలిక్కి తెమ్పుంటుంది. మన సామాన్లన్నీ ఆమె భాగంలో వేసుకుని వుంటుంది. మీ నాన్నకి తిన్నగా తిండి పెడుతోందో లేదో, తాగి ఆమైనే పడుంటున్నాడో'' ఆవిడ ఇల్లు, ఆవిడ మొగుడు-వాటి గురించి తలుచుకుంటుంది.

''పది రోజులు విశ్రాంతి తీసుకుని డాక్టరమ్మగారిని మళ్లీ పని అడుగు. బంగారమంటి పని'' అన్నది.

''ఇలాంటివి అందరికీ మామూలే. ఉప్పు కారం తినేవోళ్లకి తప్పుతుందా! మన జాగర్తలో మనం వుండాలి'' అన్నది.

రత్నం ఉలిక్కిపడింది. 'అమ్మా!' అనుకుంది. ఈ సంగతి అమ్మే కాదు, వదినె కూడా చెప్పింది. ''నీ చెల్లెలు సురీకాతం మాత్రం బయటికెళ్లి పని చేయడంలా. అదింకా సినిమాలవీ కూడా చూస్తుంది. నీలా ఇంత అసమర్థంగానా?'' అని నవ్విందావిడ. అవును! గదిన్నర ఇంట్లో తడికె చాటున నువ్వూ- మీ ఆయనా నలుగురు పిల్లల్ని కనండి. నీ కంటే పెద్ద దాన్నయిన నేను ఆ తడికె అవతల పడుకుని నీ కిలకిలలూ, కలకలలూ వింటూ నెత్తిమీద చెంగు వేసుకుంటాను అనుకుంది రత్నం.

నువ్వేనా, నీ అత్త- అదే మీ అమ్మ. ముప్పై అయిదేళ్ల విధవ కూతుర్నీ, పాతికేళ్ల పెళ్లికాని కూతుళ్లనీ పెట్టుకుని తాగి వచ్చిన మగాడితో వాళ్లేదటే సిగ్గు లేకుండా, ఓహో అవును లోకంలో ఇవన్నీ సహజం అని మాకు తెలీదా? తెలుసు.

డాక్టరమ్మగారి డ్రయివరు, నాయుడు తనని పెళ్లి చేసుకుంటానని అడిగితే ''మా వంశంలో మారు మను షులు లేవని'' అతడిని తరిమికొట్టింది అమ్మ. ఎందుకు?

ఆ రోజు నాయుడు అన్నాడు ''నువ్వు సంపాదించి ఇచ్చే నాలుగు వందల కోసం మీ అమ్మ ఇన్ని నాటకాలాడ్తా వుంది రత్నం. నీ చెల్లెళ్లు పైసా ఇంటికివ్వరు. అందుకని. నీ అన్న సరేసరి. నువ్వు పాడి ఆవువి కదా!'' అని.

ఆ రోజు రత్నం నాయుడు మాట నమ్మలేదు. అమ్మ అంటే రత్నానికి భయమే కాదు. భక్తి కూడా. భక్తికి కారణం వుంది. చిన్నతనం నుంచి ఆవిడ త్రాగొచ్చిన మగడి చేతిలో దెబ్బలు తినడం చూడ్డమే. దెబ్బలతో ఆవిడ ఒళ్ళు స్పర్శ జ్ఞానాన్ని సహితం కోల్పోవడం, ఆయన కొట్టినప్పుడల్లా ఆవిడ ఇన్ని దెబ్బలు తినీ తను బ్రతికేది పిల్లల కోసమేననడం- రత్నానికి బాగా జ్ఞాపకం.

అమ్మని కాదని ఏ పనీ చెయ్యలేని బలహీనత రత్నానిది. పది కాసుల బంగారం, రెండు పట్టు చీరెలు, వుండడానికి స్వంత ఇల్లు వున్నాయని, రెండో పెళ్లివాడికి రత్నాన్నిచ్చి అంటగట్టినా కిమ్మనలేదు. అతగాడి క్షయ వ్యాధికి ఆ పది కాసుల బంగారమూ ఆహుతై పోయింది. అతని పెద్ద భార్య కొడుకు ఇల్లు ఆక్రమించుకుని రత్నాన్ని తోలేసాడు బయటికి. రత్నం ఒంట్లో బలం- ఆమె సంపాదించే డబ్బు ఎవరికి చేదు. రత్నం బుద్ధిమంతురాలు. చాటు తిళ్ళూ,తిరుగుళ్లు లేవు.వచ్చిన జీతం పైసాతో సహా అమ్మ చేతిలో పోసేది. రత్నం విధవై తిరిగొచ్చిన వేళ మంచిది. రెండు పూటలా తిండికి కరవు లేదు. కట్టుకోవడానికి డాక్టరమ్మగారి పాత చీరెలు వుండనే వున్నాయి. రత్నం నిజంగా అమ్మ పాలిట రత్నం. అలా సాగింది జీవనం. నాయుడు రత్నానికి రోజూ చెప్పేవాడు- పెళ్లి చేసుకుని ఇల్లు ఏర్పాటు చేసుకోమని. తన అన్న పిల్లలే తన పిల్లలు. తన చెల్లెళ్లే తనని చూస్తారు అనుకునేది రత్నం. పెద్ద చెల్లెలు సూరీడు పాచి పని చేసినా జీతం అమ్మకివ్వదు. అక్కడ పెట్టింది అక్కడే తింటుంది. కనీసం ఓ గుడ్డ ముక్కయినా ఇవ్వదు. రెండోది సరేసరి. అన్న సంపాదన వదిన గారి సినిమాలకీ, చీరెలకీ సరి. పిల్లలకి పుస్తకాలు, బడి జీతాలు వుండనే వున్నాయి. వదినె పని చెయ్యదు. అన్న ముఠా కూలీ అయితే ఆవిడకి పని చేయనవసరం లేదట. వాళ్లు వేరే వండుకుంటున్నారు. అయినా రత్నానికి ఎప్పుడైనా డాక్టరమ్మ గారిచ్చే పిండివంటలవీ వాళ్లకే ఇస్తుంది. ఇలా సజావుగా సంపాదిస్తూ అమ్మకీ, అన్న బిడ్డలకీ పెడుతూ పరోపకారమే జీవనంగా బ్రతుకుతున్న రత్నం జీవితం మలుపు తిరిగింది- ఒక రోజు-

తను అందంగా వుంటానని, తన వొంట్లోనూ వొంపుసొంపులున్నాయనీ, అవి చాలా మందిని ఆకర్షిస్తాయని రత్నం ఎప్పుడు ఆలోచించలేదు. ఉన్న నాలుగు చీరెలూ శుభ్రంగా వుతుక్కొని, సబ్బుతో స్నానం చేసి, తల దువ్వుకుని ముడివేసుకుని, పనిలోకి తల వంచుకుని రావడమే తెలుసు. శుభ్రంగా లేకపోతే డాక్టర్ వూరుకోదు.

డాక్టరుగారి మరిది గారొచ్చేరు. వారు ఏదో పని మీద పది రోజులున్నారు. పెద్ద డాక్టరుగారు లేరు. ఆయనేదో పనిమీద ఎక్కడికో వెళ్లారు. అమ్మగారు ఆస్పత్రికి వెడతారు. వంటా వార్పూ పనీ అంతా రత్నమే. నాయుడు వెళ్లాడతానన్నాడే కాని రత్నం అందచందాలెప్పుడూ వర్ణించలేదు. కళ్లలోకి చూసి నవ్వ లేదు. కబుర్లు చెప్పలేదు. కాని మరిదిగారు వదినె గారు ఆస్పత్రికి వెళ్లగానే రత్నం వెనక తిరిగేవారు. రత్నం స్థితికి ఆయన మనస్సు కరిగి నీరైపోయింది.

ఆయనలా జారి పడీ పడీ శారీరక సుఖం అంటే ఏమిటో మర్చిపోయిన రత్నానికి దాన్నిగురించి బోధించి, చవి చూపించి ఆమెని ఉద్ధరించి వెళ్ళిపోయారు. సుఖం ఎప్పుడూ సుఖమే. దాని పర్యవసానం ఇదీ అని తెలిసి ఉలిక్కిపడింది రత్నం. రత్నం పెరట్లో వాంతి చేసుకోవడం, పని మీద ధ్యాస పెట్టక కూరలవీ మాడ్చడం డాక్టర్‌గారు చూడనే చూశారు. ఆవిడ రత్నాన్ని నిలదీసి ప్రశ్నించడానికి తీరిక చేసుకునే వేళకి తరుణం మించి పోయింది. ఎవరూ ఏమిటీ అని ఆవిడ అడగలేదు.

''ఇలా ఎందుకు చేశావు రత్నం. కొంచెం ముందు చెప్పుంటే బావుండేది కదా!'' అని విచారించింది. ఇంట్లో రభస. తిట్లు- చివాట్లు, కన్నీళ్లు ఓ రెండు నెలలు ధారావాహికంగా సాగాయి.

''రత్నం కడుపు ఎత్తుగా వుందేం''- అని ఎవరో ఒక రోజు అడగనే అడిగారు.

''దీన్ని తీసుకుని మా తమ్ముడూరుకు పోయి పురుడు పోసుకుని వస్తాను. అక్కడ అమెరికన్ ఆస్పత్రిలో పిల్లని ఇచ్చేసి వస్తాను''- అని రత్నాన్ని తీసుకొని ఊరు కాని ఊరు వచ్చింది రత్నం తల్లి.

ఆవిడకి ఏళ్ళు పైబడుతున్నాయి. చూపు మందగిస్తోంది. ఇద్దరు కూతుళ్ళు చెప్పిన మాట వినరు. కొడుకు తన సంగతి చూడడు. మగడు సరేసరి. అతనింకా రెండు మూడేళ్ళకన్నా బ్రతకడు. రత్నమే ఆవిడకి గతి.

తమ్ముడూర్లో ఐదు నెలలాయె వచ్చి. వచ్చిన పని అయింది.

రత్నం తల్లి మంచానికి ఆనుకుని కళ్ళు మూసుకుని పడుకుంది.

రత్నం బిడ్డని మళ్ళీ చూసింది.

తప్పు చేస్తే కలిగిన ఫలితమా ఇది!

నవ్వొచ్చింది రత్నానికి. తప్పంటే ఏమిటో మరి. ఇది తప్పు ఫలం కాదు తపస్సు ఫలం. దీన్ని మళ్ళీ కడుపులో దాచేసుకుంటేనో. అవును. కడుపులో వుంటే తన చిన్ని చిన్ని కాళ్ళతో తంతూ, అటూ ఇటూ తిరుగుతూ, పులకరింతలు పెడుతూ అక్కడే హాయిగా, క్షేమంగా తల్లి దగ్గరుండేది. అసలు బయటికెందుకొచ్చినట్టు? ఏం బావుకోవాలని? తొమ్మిది నెలలే కాదు, తొమ్మిది తొమ్మిదులైనా మోయవచ్చు. భారమేం లేదు.

''బిడ్డకు పాలిచ్చేవా?'' అన్నది నర్సు అప్పుడే వచ్చి.

రత్నం తల వూపింది లేదన్నట్టు.

''ఇవ్వు'' అని మంచం మీద కూర్చుంది.

'ఈ అనుభవం ఎలా మర్చిపోను. దీన్ని విడిచి నేనెలా వుండను' అనుకుంది రత్నం.

అందరికీ నేను- అమ్మకి- చెల్లెళ్ళకి- వదినెకి- వదినె పిల్లలకి-

నా కెవరు? నా స్వంతం ఎవరు? నా వస్తువు నా ప్రాణాన్ని ఎవరికో అప్పగించి- పరాయివాళ్ళ పంచన బ్రతకాలా నేను? అనుకుంది రత్నం. చీకటి పడుతూన్న కొద్దీ రత్నం గుండె బరువైంది. చిన్ని చిన్ని కాళ్ళు- చిన్నారి కళ్ళు, బుల్లి పెదవులు, మెత్తని పట్టు జుత్తూ, తనది తనది అని గుండె ఘోషిస్తోంది.

రోజు గడిచింది. రత్నం పథ్యం తింది.

''వాళ్ళు పిల్లల్ని బాగానే చూస్తారంటలే. ఎవరికైనా

# గ్రాంఫోనీయం

**'కూచి' సాయిశంకర్**

ఎప్పుడూ కళకళ్ళాడుతూ తీర్థం రోజుల్లో గుడిలా సందడిగా వుంటే వెంకట్రావు మాష్టారి ఇల్లు ఈ మధ్య ఎంతో నిశ్శబ్దంగా ఉంటోంది. వెంకట్రావు మాష్టారూ, ఆయన భార్య (బి.కాం. నాలుగోసారి), ముద్దుల కూతురు విశాలాక్షి, (పదో క్లాసు మూడోసారి) కాక ఆ ఇంటికి కాకపోతే ఆ వీధికి పెద్ద దిక్కు 'బామ్మగారు' ఆ ఇంటి జనాభా.

మధ్య తరగతిలో వున్నా, సుఖ దుఃఖాలున్నా ఏ ఒడిదుడుకొచ్చినా గుట్టుగా ఇంటిని లాక్కొస్తున్నారు వెంకట్రావ్ మాష్టారు. ఎప్పుడూ ఆనందం వెల్లివిరుస్తూ సందడిగా వుందనుకునే ఆ ఇంట్లో ఈ మధ్య అలాంటి జాడలేవీ లేకపోవడమేవిటాని పక్కింటి పరంధామయ్యకీ, ఎదురింటి వైద్య విద్వాన్‌కీ, వీధిలోని సర్వులకూ ఆశ్చర్యాన్ని కలిగించింది.

దీనికి కారణం ఆ ఇంట్లోని జనాభా యావత్తూ కట్టకట్టుకుని ఏ కొత్తతెలుగు సిన్మా చూడ్డమో లేక వెనకింటి శర్మ డాక్టర్ గారింట్లో టీవీలో తెలుగు కార్యక్రమాలు చూడ్డమో కాదు. కాకపోతే ఆ ఇంట్లోని స్తబ్దతకి ఓ ముఖ్య కారణం వుంది. అదే మాష్టారింట్లో అనాదిగా వున్న "గ్రాంఫోన్"(రికార్డు కంపెనీ కుక్క ముందుండే పాతకాలపు పువ్వు మార్క గొట్టంతో వుండి చేత్తో ఆపరేట్ చేసేది) పోయింది. ఆ... ఆ మాత్రం దానికి అంత బాధెందుకూ అనుకోవచ్చు. కానీ అలా అనుకోకూడదు. కారణం ఆ గ్రాంఫోను ఆ ఇంటి పెద్ద దిక్కు బామ్మగారిది. ఆవిడకి చిన్నప్పుడు జరిగిన పెళ్ళిలో ఆవిడ పెదనాన్నగారి వియ్యంకుడి తమ్ముడు పెళ్ళికానుకగా చదివించింది. ఆ కాలంలో సంగీతమన్నా, నాట్యమన్నా చెవే కాక ముక్కు కూడా మొదలంటా కోసుకునేది బామ్మ. ఇక పోతే ఆ గ్రాంఫోన్ అతి కష్టం మీద బామ్మ చిన్నతనం మొదలు ఇప్పటివరకూ దినదిన గండంగా పాడుతూ కాలం నెట్టుకొస్తోంది. సంప్రదాయాన్ని కాదని సంగీతాలూ, నాట్యాలూ నేర్చుకోలేక వున్నంతలో గ్రాంఫోన్ సాహచర్యంలో మినుపసున్ని కలుపుతూనో లేక అమాన్ దస్తాలో వక్కలు దంచుతూనో కాలం గడిపేది బామ్మ. ముఖ్యంగా భర్త పోయినప్పట్నుంచి (ఈ గ్రాంఫోన్ బాధ పడ్లేకేమో పాపం!) "పాడు జీవితమూ... యవ్వనం - మూడు నాళ్ళా ముచ్చటేగా" అనే పాట వింటూ కాలాన్ని వెళ్ళబుచ్చుతోంది. ముఖ్యంగా ఆ పాట మొత్తంలో చరణాలు కంటే పల్లవినే పదే పదే వేసుకు విని ఆనందించేది.

అది పోయినప్పట్నుంచీ బామ్మలో ఉత్సాహశక్తి తగ్గింది. వయసు మీద పడ్డా ఝుణఝుణలాడుతూ కుంభకోణం కంచు గంటలా వుండే బామ్మ గొంతులో జోరు తగ్గింది. ఇంట్లోని ఇతర సభ్యులైతే ఏళ్నాటి శనిలా పట్టుకున్న గ్రాంఫోన్ ఎగిరి చక్కాపోయినందుకు లోలోపల సంతోషిస్తూ పైకి మాత్రం సారోసీన్ నటిస్తున్నారు. అసలా గ్రాంఫోన్ ఎలా పోయిందనే విషయానికొస్తే ఎప్పుడెక్కడికి వెళ్ళిన కూడా పట్టుకెళ్ళేది. ఎప్పటిలానే తీర్థయాత్రలకి వెళ్ళేటప్పుడు పట్టుకెళ్ళింది బామ్మ. క్షేత్ర దర్శనం. ప్రసాద సేవనం అయినతరువాత ఏ సత్రంలోనో, ఏ మూలో అందరూ పడుకున్న తరువాత తను పడుకో బోయే ముందు కాసేపు దాన్ని పెట్టుకుని తన కిష్టమైన "పాడూ జీవితం..." వినేది. తరువాత భర్త తాలూకు పొత్తు పంచె దానికి చుట్ట భద్రం చేసుకునేది.

క్షేత్ర దర్శనాలు పూర్తయ్యి రైల్లో తిరుగు ప్రయాణం చేస్తూ దొరికిన ఒక్క సీట్లో బామ్మనీ, ఆమె ఆరో ప్రాణం గ్రాంఫోన్నీ వుంచారు వెంకట్రావు మాష్టారు. చంటిపిల్లకంటే ప్రాణంగా చూసుకుంటూ మోస్తున్న గ్రాంఫోన్ని వయసు మీద పడ్డం మూలాన వచ్చిన నీరసంతో మొయ్యలేక తన సీటు కింద పెట్టి నిద్రలోకి జారింది బామ్మ. మధ్య మధ్య మెలుకువ వచ్చినప్పుడల్లా చేత్తో గ్రాంఫోన్ని తడివి జాగత్తగా చూసుకుంటూం డేది. మళ్ళీ నిద్రలోకి జారిపోయేది. ప్రయాణం ఇలా సాగుతుండగా సరిగ్గా రాత్రి రెండు గంటల వేళ బామ్మ దిగవలసిన స్టేషనొచ్చింది. ట్రైన్ కొద్ది సేపే ఆగుతుందన్న ఖంగార్లో బామ్మనో చేత నడిపిస్తూ, మరో చేత సామాను మోస్తూ మొత్తానికి ట్రైన్ దిగారు వెంకట్రావు మాష్టారు. వీరు దిగడమే లేటన్నట్టు ట్రైన్ కూతేసుకుంటూ పట్టాల్ని వదిలేసింది. నిద్ర మత్తు ఇంకా వదలలేదు బామ్మని. ఐనా అరమోడ్పు కనులతో చుట్టూ వున్న సామాన్ని చూసింది. గ్రాంఫోను జాడ కనపడలేదు. దెబ్బకి నిద్ర మత్తు దిగిపోయింది బామ్మకి. మళ్ళీ చుట్టూ వున్న సామాన్ని పరికించి చూసింది. గుండె ఝల్లుమంది. అంతే. రోజూ పాడే గోవింద నామాల స్వర స్థాయిల్ని అనుకరిస్తూ ఏడుపు లంకించుకుంది బామ్మ.

నిద్ర మత్తు వదిలించుకుందామని మొహం కడుక్కోడానికి వెళ్తున్న వెంకట్రావు మాష్టారు బామ్మ ఏడుపు వినగానే తన తాలూకు నిద్ర మత్తుని ధోవతీ దులిపినట్టు దులిపి ఒక్క ఉదుటన బామ్మని చేరి సంగతి విన్నారు. బామ్మని చూస్తే జాలేసింది. ఏం చేడాన్కి పాలు పోలేదు.

బామ్మైతే ఏడుపు కంటిన్యూ చేస్తూ మధ్య మధ్య తనతోటి ప్రయాణీకుల్నీ, రైలింజన్ డ్రైవర్నీ కాష్టం కాల్చడం నుంచి సంవత్సరీకం వరకూ అంఖణా లేసుకు తిడుతూ మొటికలు విరుస్తూ స్తిమిత పడుతూ మళ్ళీ రెట్టించిన కోపంతో తిడుతూ వుంది.

పోయిం**దేదో** పోయింది. ఈ మాట ఊళ్ళో వున్న ఉడిపీ హోటల్ అయ్యర్తో చెప్పి చెన్నపట్నం నుంచి అలాంటి గ్రాంఫోన్నే కనీసం సెకండ్ హాండ్‌దైనా తెప్పించి ఇస్తానని ఆమె నోదార్చి ఇంటికి తీసుకొచ్చారు మాష్టారు. అది లగాయతు గ్రాంఫోను తెప్పించంటూ హఠయోగాలూ అవీ అవలంబిస్తోంది బామ్మ. కాలం గడుస్తోంది. ఈ లోపుగా కాఫీ పొడికి వచ్చే నాంచారమ్మలూ, బామ్మతోడి పూర్వసువాసినులూ గ్రాంఫోన్ విషయమై బామ్మకి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేడం కొనసాగుతోంది. అది జ్ఞాపకం రాగానే బామ్మ మళ్ళీ మొదటి కొచ్చేది. బామ్మ గ్రాంఫోన్ విషయం ఊళ్ళో చర్చనీయాంశమైంది కొద్ది రోజులు.

ఇలా వుండగా ఓ రోజు ఎప్పట్లానే సాయంత్రం బడి నుంచి వచ్చారు వెంకట్రావు మాష్టారు. ఇంట్లో భార్యా పిల్లల అలికిడేమాత్రం వినబడలేదు ఆయనకి. మామూలుగానే కాళ్ళు కడుక్కుందామని ఆరేడు గదుల మండువా దాటి పెరట్లో కెళ్ళారు. అంతే...

"పాడు **జీవి**తమూ- యవ్వనం......"

మెల్లగా వినబడింది మాష్టారికి. అంతే. ఆయన కళ్ళు మెయిల్ చక్రాల స్పీడులో తిరిగాయి. 'ఇదెక్కడి ప్రారబ్ధంరా భగవంతుడో - మళ్ళీ ఎలా దాపురించిందీ తద్దినం' అని స్వగతంలో అనుకుంటూండగా...

"ఒరేవ్ వెంకటూ! నా గ్రాంఫోన్ పోయిందని తెలిసీ బాధపడీ అచ్చుమచ్చు అలాంటి దాన్నే చెన్నపట్నం నుంచి తెచ్చాడురా పొద్దున అయ్యరు..." అంటూ ఏదో చెప్పబోతోంది. వెంకట్రావు మాష్టారు అచేతనులయ్యారు. కాళ్ళు కడుక్కోడానికి నీళ్ళకోసం పట్టుకున్న కంచు చెంబు గోలెంలో **బ**దులు నూతిలో పడింది.

*

---

"కన్నతల్లీ, నిన్ను కడుపులో దాచుకోనా..."

— ముగింపు.

మంచివాళ్ళకి పెంపకం కూడా ఇస్తారంట. దిగులు పడమాక. మహా మహా గొప్పోళ్ళ బిడ్డలే ఇలాంటి పన్లు చేస్తారు. మనం ఓ లెక్కా ఏమిటి?" అంది తల్లి.

రెండు కాళ్ళు జాపి వాటి మీద పాపని బోర్లా పడుకోబెట్టి నులివెచ్చని నీళ్ళు పోసి, తెల్లని తువ్వాలుతో తుడిచి, సాంబ్రాణి పొగ వేసి, పౌడరు అద్ది, బొట్టూ-కాటుకా దిద్ది ఉయ్యాలలో వేసి వూపితే- వూపితే-

డాక్టర్ గారి పెద్ద పాపని రత్నమే పెంచింది. అన్న కూతుర్నీ, కొడుకునీ రత్నమే పెంచింది.

"రేపీపాటికి రైల్లో వుంటాం-" అంటోంది తల్లి. మళ్ళీ చీకటి పడింది.

"కంటి నిండా నిద్రపో రత్నం. తెల్లారి త్వరగా లేచి అమెరికన్ ఆస్పత్రికెళ్ళాలి. అక్కడ పని పూర్తి చేసుకొని ఎనిమిది గంటల పాసెంజర్‌లో ఎక్కితే మధ్యాహ్నానికి మన వూరెడతాం."

రత్నం తల్లికేం జవాబు చెప్పలేదు. ఆవిడ బట్టలన్నీ రెండు సంచుల్లో సర్దింది. మంచం ప్రక్కగా పాత చీరె వేసుకుని పడుకుని నిద్రపోయింది. రేపటితో మళ్ళీ కష్టాలు గట్టెక్కుతాయి. రత్నం పనిలోకెడుతుంది. ఇల్లు జరుగుతుంది. ముసలాడు పని చేసినా, చెయ్యకపోయినా, తాగినా తన్నినా రత్నం తనకి అండ.

కాకుల కలకలకి ఉలిక్కిపడి నిద్ర లేచింది రత్నం తల్లి. అప్పుడే తూర్పు తెల్లవారింది. రత్నాన్ని లేపి ముఖం కడిగించి తయారుచెయ్యాలి అనుకుంటూ కళ్ళు నలుముకుని లేచి, ప్రక్క చీరె మడత వేసింది. తల క్రింద సంచీ లేదు. దాని కోసం వెతుకుతూ మంచం కేసి చూసింది. మంచం మీద రత్నం లేదు. పాప కూడా లేదు.

రత్నం బాత్‌రూంలోనూ లేదు, ఆస్పత్రి బయటా లేదు.

మంచం ప్రక్కన రెండవ సంచి వుంది. ఆ సంచిలో తన బట్టలు మాత్రం వున్నాయి. ఆవిడ ఆత్రంగా డబ్బు సంచీ కోసం చూసింది. డబ్బు సంచి వుంది. కాని అందులో తన రైలు ఛార్జీకి సరిపడ పాతిక రూపాయిలు మాత్రం వున్నాయి. రత్నం సంపాదనలో తను జాగ్రత్తగా దాచిన నాలుగు వందలు లేవు. ఆవిడ గుండె బాదుకుంది. ఏడ్చింది.

"ఆస్పత్రిలో గొడవేమిటి?" అన్నారు ఆస్పత్రి నడిపే డాక్టరుగారు.

"రత్నం అనే పేషంటు పిల్లని తీసుకుని మాయం అయిందట" అన్నది గదులు చిమ్ముతూ పనిమనిషి.

"ఎవరి పిల్లని?" అన్నారు కంగారుగా డాక్టర్‌గారు.

"ఆమె పిల్లనే" అని సమాధానం

---

ఒక డిటెక్టివ్ రచయిత రాసి పంపిన నవలను తిప్పి పంపుతూ, ఎడిటర్ దానితో ఒక వుత్తరం కూడా జత చేశాడు. దాని సారాంశం యిది. "మీ నవలలో చాలినన్ని హత్యలు లేవు. హత్యలే కదా నవలకు జీవం పోసేది..."

---

రంగయ్య : ఏం గంగయ్యా ! పాపం. పళ్ళదుకాణంలో నష్టం వచ్చిందిట ?

గంగయ్య : నష్టం రాక ఏం చేస్తుంది! నేను పళ్ళ దుకాణం పెట్టగానే మా యింట్లో అంతా శనివారాలు చేయటం ప్రారంభించారు!

తెలుగు వారి కోసం ప్రత్యేకంగా

# TASNEEM, M.D.

PEDIATRICS

Infants, Children And Adolescents

OFFICE HOURS BY APPOINTMENT

136-30 SANFORD AVE., SUITE. B
FLUSHING, NY 11355

(718) 358-3100

CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS,NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

## BOJEDLA & COMPANY

PUBLIC ACCOUNTANT

Corporate Taxes — Partnership Taxes

Individual Taxes — Investment Analysis

AND

Tax Planning

CALL FOR AN APPOINTMENT

(914) 963-5280 (Between 9 AM - 3 PM)

(914) 968-9482 (Between 7 PM - 12 AM)

"SERVICE OFFERED AT OUR BEST"

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:

**DIGITAL SYSTEM**

PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")

ASK FOR BELANI

**R.K. VIDEO DUB, INC.**

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.



DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR LILU SAM AND RAJ (718) 803-1013

WE DO VIDEO COVERAGE OF WEDDINGS
$35 — ½ Hour (min. 3 Hrs.)

**SPECIAL OFFER**

**GET $5 OFF**

Regular Price of $39.95 per tape up to 3 hours
WITH THIS COUPON
(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

EXTRA COPY $15 ONLY

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi publishes every month 20 interesting questions and provides answers elsewhere in this issue.
This month the subject is MOUNTAINS. As you all know, mountain is an area of land that is relatively much higher than the land surrounding it. From times immemorial, to live on the top of mountain is certainly a prestiage issue; in almost all religions - from Hinduism to Judaism, the gods have lived on top of mountains ! And the top of the mountain is the closest point to Heaven !
Now for the questions :

1. How do you define a mountain/ hill/hillock?
2. What is orogenesis ?
3. How many kinds of mountains are there ?
4. How are the mountains formed?
5. Name the top 10 highest mountains.
6. Amongst the top 10 highest mountains, which one's top was NOT actually stepped upon on religious beliefs?
7. Which is the highest mountain in (1) North America,(2) USA, (3) Western Hemisphere, (4) USSR, (5) New Zealand, (6) Africa, (7) Western Europe?
8. Broadly speaking how many mountain ranges are there in the world?
9. Next to Himalayas, which is the second highest mountain range?
10. Which major moutain has been ascended by US women team/ Japanese women team?
11. Which mountain is considered taller than Mt Everest and where is it?
12. Before Mt Everest was conclusively prooved to be the tallest in 1932, which mountain was considered as the tallest till then, and where is it?
13. Which is the highest island mountain of the world?
14. Amongst the top 10 highest mountains, which was "conquered" last ?
15. Amongst the top 10 tallest mountains, which one was considered as the most difficult and why?
16. In the art of mountain climbing, which part is considered as most vital?
17. Who is the father of mountain climbing ?
18. Who started/poinered mountain climbing first and when?
19. Can mountains be formed even now ?
20. What is mountain ash ?

Answers on page no........ 34

---

**తెలుగు జ్యోతి నిధి**: తెలుగు జ్యోతిని సర్వాంగ సుందరంగా, ఎట్టి ఆటంకమూ లేకుండా, ప్రతి నెలా ప్రచురించి, వితరణ చేయడానికి ద్రవ్యము కావాలి. 1988లో ఈ విధి నిర్వర్తించుటకు ఒక నిధిని ఏర్పాటు చేయడం పాఠకులకు విదితమే. ఈ నిధికి 1989లో డా. కే. వి. రావు గారు $2,500 (ఇంతకుముందు ఇచ్చిన $2,500.00 కు చేరికగా), శ్రీ దామా వెంకయ్య గారు $1,116.00, నామికంగా ఒక ఉదారులు $2,000.00 (మొత్తం $10,000 కొన్ని సంవత్సరములలో ఇచ్చేటట్లు pledge చేశారు) విరాళాలు ఇచ్చారు. వీరందరికీ తెలుగు కళా సమితి కృతజ్ఞతలను తెలుపుతున్నది. ఇదే విధంగా ఇతరులు కూడా విరాళములు ఇవ్వగలరని కోరుతున్నాము. ఇప్పుడు తెలుగు జ్యోతికి నెలకు సుమారు $700 ఖర్చవుతున్నది. వ్యాపార ప్రకటనలు సమృద్ధిగా కావాలి. స్వయంశక్తి మీద తెలుగు జ్యోతి నిలబడేటట్లు చేయగలగాలి. మీ యందరి సహాయ సహకారాలు ఎల్లవేళలా కావాలి. వివరములకు కార్యదర్శిని గానీ, సంపాదకులను గానీ సంప్రదించండి.

[illegible]

**1990 ఉగాది మినీ కథల పోటీ**: మన తెలుగు కళా సమితి, ఆంధ్రజ్యోతి వారపత్రికలో సంయుక్తంగా నిర్వహించే ఉగాది మినీకథల పోటీని మొత్తం విరాళాలు కావాలి. ఈ పోటీ నిర్వహించుటకు $500 కావలసి వుంటుంది. ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇతర దేశాలలోనూ పేరెన్నికగన్న మన 'తెలుగుజ్యోతి' మినీకథలను ప్రోత్సహించవలసిన బాధ్యత మీపైనున్నది. Please contribute your mite.

మీ సభ్యత్వమును, రుసుము చెల్లించి మళ్ళీ స్వీకరించండి. యావజ్జీవ సభ్యులవుతే మరీ మంచిది. మీ మీ స్నేహితులకు కూడా చెప్పి, చేర్పించండి.

## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue, Edison, NJ 08820
201-396-4860
201-530-9312
25 Mechanic Street, Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

## CHAND PALACE

Enjoy Our Special Buffet Lunch
Wednesday & Friday
~~$7.95~~
BRING YOUR OWN WINE

FINE EXOTIC INDIAN CUISINE

Enjoy Authentic Indian Tandoori Entrees Brought Sizzling To Your Table From Our Charcoal Clay Ovens

• SEAFOOD • VEGETARIAN • MEAT DISHES

Prepared With Mild, Medium Or Hot Spices
Rated "VERY GOOD" By The N.Y. TIMES 1987

MasterCard VISA American Express

**539-7433**

79 Washington Street, Morristown
(Route 24 West)

**$6.00 OFF**
ANY DINNER CHECK For 2 Or More People
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

**$3.00 OFF**
ANY LUNCHEON CHECK ($10.00 And Up)
Excluding Buffet
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

**$3.00 OFF**
ANY TAKE-OUT ORDER ($10.00 And Up)
With Coupon - Limit 1 Per Table
Not To Be Combined With Any Other Offers
Expires 1988

సీరియల్:

# ఇందు ప్రియ.

(గతసంచిక తరువాయి) పొటబండ్ల విజయలక్ష్మి

"ప్రియా!"

"నువ్వెప్పుడొచ్చావు కృష్ణా!"

"ఒక రెండు గంటలైంది వచ్చి. నువ్వు ఇవాళ ఇంట్లోనే వున్నావని వసుధ చెప్పింది. నిన్ను చూడాలని వచ్చాను.

"అంటే ముందు వసుధ దగ్గరికి వెళ్ళావన్నమాట"

"నువ్వు ఖాళీగా వున్నావో లేదో నేను వచ్చి డిస్టర్బ్ చేయడమెందుకని"

"అంటే నువ్వు వస్తే డిస్టర్బెన్సు అనుకుంటానని నువ్వనుకున్నావంటే నన్ను బాగా అర్థం చేసుకున్నావన్నమాట!"

"అదికాదు ప్రియా!"

"పోనీలే ఆ తర్వాతైనా చూడాలని వచ్చావు. అంతే చాలు" చిరు కోపం, బాధ, ధ్వనించాయి ఇందు కంఠంలో. ఓరి బాబో నీతో ఇదే చిక్కు ప్రతిదానికీ. ఊరకే కోపం తెచ్చుకుంటావు. ఇప్పుడు నేనేం చేయను? సమయానికి దరిదాపుల్లో ఐస్క్రీం కూడా దొరికేలా లేదే" అంటున్న కృష్ణ మాటలకు

పగలబడి నవ్వింది ఇందుప్రియ కోపం మరచి

"థ్యాంక్ గాడ్! ప్రియాదేవి నవ్వారు"

"అదేమిటి. నాపేరు మార్చి ఆంటీపేరు పెడుతున్నావేమిటి? ఇంతకీ హైద్రాబాద్ ఎలావుంది? ఏం చేస్తున్నావు?"

హైద్రాబాద్ మామూలుగానే వుంది ఎక్కడికీ కదలలేదు. నేను మా నాన్నగారి బిజినెస్ వ్యవహారాలు చూసుకుంటున్నాను. ప్రస్తుతం ఆ పనిమీదే మద్రాసు వచ్చాను, వచ్చి పామ్‌గ్రూవ్‌లో దిగగానే నీకెఫోన్ చేశాను. నువ్వు షూటింగ్‌కు వెళ్ళావని ఇంట్లోలేవని చెప్పారెవరో మాట్లాడి, ఆంధ్రానుంచి చూడటానికి వచ్చిన ఫాన్‌ను అని చెప్పానులే అతనితో.

"మంచిపని చేశావు. అందుకే షూటింగ్‌కు వెళ్ళానని చెప్పి ఉంటారు నీపేరు చెపితే నీసొమ్మేంపోయింది?"

"నాసొమ్మేమీ పోదుకానీ, నా పేరు చెపితేనే తెలిసేంత పాపులర్ కాదుగానాది. అందుకే భయపడి అలా చెప్పాను."

"ఆ తర్వాత వసుధ వాళ్ళింటికి వెళితే తను చెప్పింది, నీకు షూటింగ్ మధ్యాహ్నానికే అయిపోయిందనీ ఇంట్లోనే వున్నావని తిన్నగా వచ్చేశాను. నా అదృష్టం బావుంది గేట్లో గూర్ఖా, కార్లో వచ్చాను కనుకేమో ఏ ప్రశ్నలూ వేయకుండా లోపలికి పంపించాడు. అయినా ఆంధ్రానుంచి ఎంతో ఆశగా చూడాలని వచ్చే అభిమానులకు ఒక్క రెండు నిముషాలు మీ దర్శన భాగ్యం కలిగిస్తే అరిగిపోతారా మీ తారలు?"

అది నీకు వివరంగా చెప్పాలంటే చాలా టైమ్ పడుతుంది అన్నట్లు వసూ రాలేదా నీతో?

"ఊహూ రాలేదు తను తర్వాత వస్తానంది."

"ఇందూ! నువ్వు కోరుకున్న నీ సినీ జీవితం ఎలావుంది?"

"కృష్ణా! ప్లీజ్ ఇప్పుడు ఆ విషయాలేమీ మాట్లాడకు. బీచ్‌కెళ్ళి మాట్లాడుకుందాం. అన్నట్లు మా అన్నయ్య నీకు పరిచయంలేదు కదూ. ఉండు పిలుస్తాను" అంటూ లేచిన ఇందును వారిస్తూ

"వద్దు ఇందూ! ఇప్పుడెవరినీ పిలవకు. కొంచెంసేపు ఇలా ఈ తోటలోనే కూర్చొని మాట్లాడుకుందాం. గేటుదాటి లోపలికి రాగానే వన కన్యలా పూలమొక్కల మధ్య కనిపించావు. ఇంక ఎటూ చూడకుండా తిన్నగా నీదగ్గిరికే వచ్చేశాను. అదృష్టవశాత్తు ఇక్కడ ఎవ్వరూ లేరు.

"పోనీ ఇక్కడే కూర్చుందాం కాఫీ పట్టించుకొస్తాను!"

అంటున్న ఇందు చేయి అప్రయత్నంగా చేతిలోకి తీసుకున్నాడు కృష్ణ.

ఒక్కసారిగా ఇందు శరీరంలోకి విద్యుత్ ప్రవహించినట్లని పించింది. ఎన్నో చిత్రాలలో ఎంతమంది హీరోలతోనో, ఎంతో సన్నిహితంగా నటించిన తనకు వాళ్ళ ఎవరి స్పర్శవల్లా కలగని ఓ దివ్యానుభూతి అపురూపమైన ఆనందానుభూతి, కృష్ణ వేలు తగిలితేనే కలుగుతుందంటే దానికి కారణమేమిటి? ప్రేమ అసలు స్వరూపం ఇదేనేమో! ఆ తొలి ప్రేమానుభవం కలిగిన వ్యక్తితో మాట్లాడుతున్నా అతనివైపు చూస్తున్నా. శరీరంలో సున్నితమైన కంపనహృదయంలో తీయనిస్పందన కలగటం అతి సహజమేమో!

అలాగే తనవైపు చూస్తూ నుంచున్న ఇందు చేయి తన చేతిలో వుంటే కృష్ణలో ఏదో భావం....అనురాగం అతని కళ్ళనుంచి హృదయంలోకి పాకి ఉక్కిరి బిక్కిరి చేసింది. మెల్లగా తనని తాను కంట్రోల్ చేసుకొని

"ఇప్పుడేమీ వద్దు ఇందూ నువ్వు కూర్చో" అనగానే మౌనంగా ప్రక్కనే వున్న కుర్చీలో కూర్చుంది ఇందు.

"ఇందూ! ఇక్కడ మనం మాట్లాడుకోవడం ఇబ్బంది అయితే పోనీ, బీచ్‌లోనే కలుసుకుందాం. కానీ, ఈసారి నీతో అన్నివిషయాలు మాట్లాడాలనే నిర్ణయంతో వచ్చాను. నన్ను నిరాశపరచకు ఆమధ్య ఒక సారి వచ్చాను. నువ్వు అవుట్‌డోర్ వెళ్ళావన్నారు నిన్ను చూడకుండానే వెళ్ళిపోవాల్సి వచ్చింది.

"పదోవారం తర్వాత వస్తే ఈసారి కూడా కనిపించివుండేదాన్ని కాదు కృష్ణా! సింగపూర్ అవుట్‌డోర్ వెళుతున్నాను"

"తెలుసు ఇందూ వసుధ చెప్పింది"

"చెప్పిందీ! అనుకుంటూనే వున్నాను. నీకు చెప్పందే నిద్ర పోదని."

"మంచి విషయాలు స్నేహితులకు చెబితే సంతోషిస్తారని చెప్పింది తప్పేముంది?"

"నీకు సంతోషంగా వుందా?"

"అదేం ప్రశ్న ఇందూ? నీకులేదా?"

"ఏమో....చెప్పలేను. మొదట ఉత్సాహంగానే అనిపించింది కానీ, ఇప్పుడెందుకో, ఎందుకు ఒప్పుకున్నానా అనిపిస్తోంది. నెలరోజులు సింగపూర్‌లో వుండాలట!

"చాలా డబ్బు వస్తుంది కదా!"

"అంటే నేను డబ్బు మనిషిననా నీ వుద్దేశ్యం?"

"అదికాదు ఇందూ. డబ్బుతో ఏసుఖాన్నయినా కొనుక్కోవచ్చనే సాధారణంగా ఇక్కడవుండే చిత్రపరిశ్రమలోని మనుషుల అభిప్రాయం"

"అంటే సుఖమంతా డబ్బువల్లే వస్తుందంటావా"

"ఇందూ! ఈ ప్రశ్న అడగాల్సింది నేను. చిత్రపరిశ్రమ అందించే అందమైన ఆడంబరమైన జీవితం డబ్బువల్లే సంప్రాప్తిస్తుంది. కానీ, ఆడబ్బు తృప్తి నివ్వలేదు. సుఖాన్ని ఇవ్వలేదు, కనీసం ఒంటరితనాన్ని దూరం చేయలేదు పైగా మనశ్శాంతి లేకుండా చేస్తుంది. అయినా ఈ రంగుల చిత్ర విచిత్ర ప్రపంచంపై మోజును పెంచుకుంటూ జీవితాన్ని ఈ పరిశ్రమకు అంకితం చేయాలనుకునే నీకు నేను.... నేనెలా చెప్పను? ఏమని చెప్పను?"

"సరే! ఇందూ! మళ్ళీ రేపు సాయంత్రం కలుద్దాం. నీకేమైనా ప్రోగ్రాం వుందా?"

"లేదు"

"రేపు సాయంత్రం సరిగ్గా ఆరు గంటలకు మెరినా బీచ్‌లోని గాంధీ విగ్రహం వెనుక నీకోసం ఎదురు చూస్తుంటాను. నీతో చాలా మాట్లాడాలి ఇందూ తప్పకుండా వస్తావుకదూ!"

"తప్పకుండా వస్తాను"

ఓ.కే ఆరుగంటలకు నాకో అపాయింట్‌మెంట్ వుందిరోజామరి వెళ్ళిరానా! అంటుండగానే కుర్రాడు టీ తీసుకొని వచ్చాడు.

"టీ తీసుకొని వెళ్ళు కృష్ణా"

"ఓ. కే. త్వరగా యివ్వు ఇప్పటికే ఆలశ్యమైంది" అంటున్న కృష్ణకు టీ కలిపి యిచ్చి, తను మరో కప్పులో టీ కలుపుకుంది.

ఒకరి వైపు ఒకరు చూస్తూ మౌనంగా టీ త్రాగుతున్న యిద్దరి మనసుల్లో ఎన్నో ఆలోచనలు చెలరేగాయి.

కృష్ణ వెళ్ళిపోయాడు.

అయినా కుర్చీలో వెనక్కువాలి ఆకాశం వైపు చూస్తూ అలాగే

కూర్చుంది ఇందు. గార్డెన్‌లో లైట్స్ వెలిగాయి తన కృష్ణ వచ్చాడు. మళ్ళీ యిప్పుడు కూడా ఈ ఇండస్ట్రీ గురించి తనకున్న అసహ్యాన్ని అతను విడమరచి చెప్పాడు. ఇప్పటికే తనకు ఎన్నో చేదు అనుభవాలు అయ్యాయి. ఒక వైపు మనసు కృష్ణ మాటలు అక్షరసత్యాలని నొక్కి వక్కాణిస్తున్నా తనలో పెరిగిన కళాతృష్ణ అన్ని ఆపదలు తప్పించుకుని నంబర్‌వన్ హీరోయిన్‌గా నిలబడలేదా? అందరూ అలాగే పాడైపోతారని ఎందుకనుకోవాలి? అని ప్రశ్నిస్తోంది. దానికి తనదగ్గర సమాధానం సిద్ధంగా లేదు. పైగా ఎందుకో ఇటీవల నటనమీద కూడా అంత కాన్సన్‌ట్రేషన్ నిలవడంలేదు.

కృష్ణ జ్ఞాపకాలు వద్దన్నా తనను వెంటాడుతున్నాయి. తనతో చాలా మాట్లాడాలంటున్నాడు కృష్ణ. తను హైదరాబాద్ వదిలి మద్రాసు వచ్చిన తర్వాత ఎప్పుడూ ఉత్తరాల్లో గానీ పరోక్షంగా గానీ, మళ్ళీ తమ పెళ్ళి మాట ఎత్తలేదు ఒకవేళ మళ్ళీ యిప్పుడా ప్రసక్తి తీసుకొస్తే తనేం చేయాలి? ఒప్పుకున్న పిక్చర్స్ కమిట్‌మెంట్స్ వదులుకోగలదా?

తన పిచ్చిగానీ సినిమా పరిశ్రమ పట్ల ఎంతో దారుణమైన అభిప్రాయాలు ఏర్పరచుకున్న కృష్ణ తనని పెళ్ళి చేసుకోడానికి యిప్పుడు సిద్ధమౌతాడా?

ఆలోచనలతో తల బ్రద్దలై పోతున్నట్టుగా వుంది. తను నటన మానివేసి సెటిలైపోతే సంతోషించే వాళ్ళల్లో మొదటి వాళ్ళు వసుధా ప్రియాదేవి అంటీ.

"అమ్మడూ ఇందూ? ఎక్కడున్నావు?" అంటూ వచ్చిన నారాయణరావును చూసి సరిగ్గా కూర్చుంటూ "రండి అంకుల్" అంది ఇందు ఆలోచనలకు స్వస్తి చెప్పి.

"ఇలా మంచులో కూర్చున్నావేంటిరా? ఆర్టిస్టులు ప్రతిక్షణం, ప్రతి పనీ ఆలోచించి చేయాలి. ఎందుకంటే వాళ్ళ ఆరోగ్యపరిస్థితిపై ఎంత మంది జీవితాలో ఆధారపడి ఉంటాయి. నీకు జలుబు చేసిందనుకో ఆ నష్టం నీ ఒక్కదానికే గాదు నీతో లింక్ అయివున్న వారందరికీ. అది బాధిస్తుంది పద లోపలికెళదాం."

"ఫర్వాలేదు అంకుల్ ఇక్కడ పెద్దగా మంచేంకురవడం లేదుతే ఇక్కడే కూర్చుందాం."

"ఓ. కే. ఇక్కడే కూర్చుందాం. చూడమ్మా మొన్న పాపారావు

"థ్యాంక్యూ ప్రియా?"

(15వ పేజీ చూడండి)

"అదిగో మళ్ళీ? నేనంటే ఎగతాళిగావుంది కదూ! అందుకే యిలా ఫార్మాలిటీస్ పాటిస్తూ నన్ను టీజ్ చేస్తున్నావు."

"లేదు ప్రియా! నువ్వంటే నాకున్న భావం ఎలాంటిదో నేను నీకు ఎన్నిసార్లు విడమరచి చెప్పినా నీవర్థం చేసుకోకపోవడం నా దురదృష్టం అంతకంటే మరేమీకాదు. సరే ఆవిషయంపోనీ. నువ్వు ఆర్టిస్టుగా అనుకున్న స్థానాన్ని అందుకోగలిగావు. ఎందరికో అసాధ్యమైన విషయాన్ని సాధించగలిగావు మరి నీ భవిష్యత్ కార్యాక్రమాలు ఏవిటి?"

పగలబడి నవ్వుతున్న ఇందుప్రియవైపు ఆశ్చర్యంగా చూస్తూ "నేనడిగినదాంట్లో అంత పెద్ద జోక్ ఏం వుంది ప్రియా!"

"ఛ! ఛ! నువ్వడిగినదాంట్లో జోకే వుందనికాదు కృష్ణా. సాధారణంగా ఈ ప్రశ్న ఇంటర్వ్యూచేసే ప్రతి జర్నలిస్టు అడుగుతుంటాడు? వాళ్ళుమాత్రం ఎన్ని ప్రశ్నలని ప్రిపేర్ చేయగలరు? ఒక పరిధిదాటి అడిగితే సమాధానం చెప్పగల కెపాసిటీ అందరికీ వుండదుగా! అందుకే అడిగిన ప్రశ్నలే అడుగుతుంటారు. మేమెలా చెప్పినా మార్చి అందమైన సమాధానాలు వాళ్ళే తయారు చేసుకుంటారు పాపం! ఒక్కోసారి వాళ్ళ అవస్థ చూస్తే జాలేస్తుంది" అని మళ్ళీ నవ్వుతున్న ఇందుప్రియవైపు తన్మయంగా చూస్తూ

"ప్రియా! నన్నుచూస్తే నీకు జాలివేయడం లేదూ?"

.... .... .... ....

"నీమౌనానికి అర్థం ఎలా చెప్పుకోను?"

.... .... .... ....

"ఏదో ఒకటి మాట్లాడు ప్రియా!"

నెమ్మదిగా కళ్ళెత్తి కృష్ణవైపు చూసిన ప్రియకళ్ళనిండా నీళ్ళుండటం చూసిన కృష్ణ కంగారు పడ్డాడు.

"ప్రియా! నా ప్రశ్న నిన్నంతగా బాధపెడుతుందనుకుంటే అయామ్ సారీ....ఇంకెప్పుడూ ఇలాంటి ప్రశ్నలువేసి నిన్ను బాధపెట్టను. ఏదైనా భరించగలను కానీ అనురాగం కురిపించే నీకళ్ళలో కన్నీరు కురిస్తే అదిచూడటం నాకు సాధ్యం కాదు."

ఇంక తనని తాను కంట్రోల్ చేసుకోవడం ఇందుప్రియవల్ల కాలేదు. అన్నాళ్ళుగా మనసు అట్టడుగు పొరల్లో భద్రంగా దాచుకున్న అనురాగం వెల్లువై పొంగి కృష్ణను ముంచెత్తింది.

ఆఏడుపుకింక అంతం లేదన్నట్టుగా కృష్ణను లతలా అల్లుకుపోయి తనమనసులో వున్న బాధను కన్నీటిరూపంలో కరగించుకుంది ఇందు. ఏడుస్తూ తన హృదయంలో తలదాచుకున్న ఇందు వీపున ఒకచేత్తో తడుతూ మౌనంగా వుండిపోయాడు కృష్ణ

అవిరిష్యం,గంలో అంతులేని ఆత్మీయత,అపారమైన అనురాగం అద్భుతమైన ఉపశమనం లభించాయి ఇందుప్రియకు. పదినిమిషాలు అలా మౌనంగా గడిచిపోయిన తర్వాత ఇందుప్రియ చుబుకం పైకెత్తిన కృష్ణకు తళ తళ మెరుస్తున్న ఆ కళ్ళలో తనంటే ఆమెకుగల భావమేదో స్పష్టంగా కనిపించింది.

"ప్రియా! ఇంక ఇంటికి వెళదామా?"

"ఊ హూ!"

"ఏం? ఇటునించిటే మావూరు వెళ్ళిపోదామా? అని కొంటెగా నవ్వుతున్న కృష్ణవైపు ఆరాధనగా చూస్తూ

"నాకయితే యిలాగే నీతో ఇక్కడే వుండిపోవాలని వుంది?"

"బాబోయ్! అంతపని చేయకు మరో గంటాగితే పోలీసువాడు వచ్చిపడి న్యూసెన్స్‌కేసుపెడ్తే ప్రమాదముంది పద." అంటూ లేచి చేయి అందించిన కృష్ణచేయి పట్టిలాగి మళ్ళీ ఇసుకలో కూలేసింది ఇందుప్రియ.

"ఏవిటివాళదేవి ఇంతగా ప్రసన్నమయ్యావు?"

"ప్రశ్నలడిగి సమాధానం చెప్పకముందే ఇంత వెళదామనడంలో నీ వుద్దేశ్యమేమిటి?"

"ఓ అదా! నాకు జవాబు దొరికింది ప్రియా" అని నవ్వుతున్న కృష్ణవైపు ఆశ్చర్యంగా చూస్తూ

"నే నెప్పుడు చెప్పాను? నేనసలు మాట్లాడందే!"

"చూడమ్మాయి కొన్ని సమయాల్లో మాటలు ఎన్ని కూర్చినా సరిపడని సమాధానం అపూర్వమైన మౌనంతో లభిస్తుంది మౌనంగా నీకళ్ళు చెప్పేశాయి నాకు సమాధానం. ఇంక నాకు భయం లేదు." ఈ ఇందును నానుంచి ఎవ్వరూ వేరు చెయ్యలేరు, అన్ననగ్న సత్యం తెల్సిపోయింది. నేనింటికెళ్ళి మనపెళ్ళికి ముహూర్తాలు పెట్టించుకొస్తాను " ఓ. కే."

"కృష్ణా! అన్నింటికీ అంత తొందరైతే ఎలా? నేను పూర్తి చేయాల్సిన చిత్రాలు వున్నాయి ఇంకా. ఇప్పుడే కొత్తగా సైన్‌చేసిన సింగపూర్ పిక్చరుంది. అవన్నీ పూర్తయిన తర్వాత నీయిష్టం నువ్వేం చెబితే అది చేయడానికి నేను సిద్ధం."

"ఇప్పుడు చేస్తున్న చిత్రాలు పూర్తిచెయ్యి! సింగపూర్ వాళ్ళకు అడ్వాన్స్ తిరిగి ఇచ్చేయ్ ప్రియా, ఇంకా మూడు నాలుగు నెలలు నిరీక్షించడం నాకు సాధ్యంకాదు. అదీ నీమనసు పూర్తిగా నాదైందని తెలిసిన తర్వాత యింకా వెయిట్ చేయడం నావల్లకాదు." ఎలాగైనా నాలుగు నెలలైనా కాందే కమిట్ అయిన పిక్చర్స్ పూర్తికావు. నారాయణరావు అంకుల్ ఎంతో శ్రమపడి సింగపూర్ పిక్చర్ నాకు వచ్చేలా చేశారు. ఇప్పుడు అడ్వాన్స్ తిప్పి ఇచ్చేద్దామంటే ముందు ఆయన బాధపడతారు. ఈ పరిశ్రమలో ఇన్నాళ్ళు నాకోసం ఎంతగానో శ్రమపడ్డ వ్యక్తి అంకుల్. ఈ పిక్చర్ పూర్తిచేసి అందులో సగం ఎమౌంట్ ఆయనకిచ్చేస్తే ఆయన సంతోషపడతారు. నాకూ తృప్తిగా వుంటుంది. పైగా ఈ పిక్చర్‌లో నా క్యారెక్టర్ మంచి ఛాలెంజింగ్ రోల్. ఈ ఒక్కమాట కాదనకు కృష్ణా! ఇంక జీవితమంతా నువ్వు చెప్పినట్లే చేస్తాను." అని కృష్ణవైపు అర్థింపుగా చూస్తున్న ఇందుప్రియను హృదయం మీదకు చేర్చుకుంటూ.

"అలాగే ప్రియా! నీకోరిక నెందుకు కాదనాలి? ఇన్నాళ్ళు వెయిట్ చేసాను. మరి నాలుగు మాసాలు అలాగే ఆగుతాను. కానీ సింగపూర్ పిక్చర్ అయిన తర్వాత మరేకారణాలు చెప్పినా నేనూరుకోను ఓ. కే."

"ఓ. కే. నీమాట కాదనగలనా. నాకు సింగపూర్ చూసే అవకాశంకూడా కలిగించావు థ్యాంక్యూ వెరీమచ్ కృష్ణా! "ఏయ్ కేవలం

(✱ వచ్చేనెలలోని ఇందుప్రియ సీరియల్‌లో ఈ గుర్తుదగ్గరనుండి, ఈ క్రింది పేరాలను వదిలి మళ్ళీ అడ్డగీత తరువాత సీరియల్ చదువుకోండి. ⓧ మీ ఇబ్బందికి క్షమించండి . . . . . సి.ర.)

గారు ఇచ్చిన డబ్బు నీకిద్దామనుకుంటుండగానే ఏవేవో అవసరాలు వచ్చాయి. పాతిక వేలుదాకా అయిపోయింది. మిగతది జాగ్రత్తగా నీపేర బ్యాంక్‌లో వేశాను. నీకేమైనా కావాలంటే నువ్వు వసుదా వెళ్ళి రేపు షాపింగ్ చేసుకోండి సింగపూర్ వెళ్ళడానికి అవసరమైన వస్తువులు వగైరా. రేపురాత్రికి పాపారావుకు డిన్నర్ ఏర్పాటు చేశాను హోటల్ చోళాలో నువ్వుకూడా రావాలి వుంటుంది."

"మేం రాకూడదా అంకుల్" అంటూ వచ్చిన మురళిని చూసి లేచి నుంచొని అతని వీపున చరుస్తూ

"ఎందుకు రాకూడదోయ్! రావచ్చు కానీ చిన్న యిబ్బంది వుంది. అన్నయ్యలు నాన్నలూ చిత్రపరిశ్రమలో అంత ఇంపార్టెంట్ పాత్రలు కాదు కావాలంటే మీ అమ్మగారు రావచ్చు" హి హి....అని నవ్వుతున్న నారాయణరావు వైపు అసహ్యంగా చూస్తూ

"అమ్మ ఎలాగూ రాదులెండి. మా అందరిబదులూ మీరున్నారుగా చాలు" అంటూ విసురుగా వెళ్ళిపోతున్న మురళి వైపు చూసి పెద్దగా నవ్వుతూ

"మీ అన్నయ్యకు ముక్కుమీదే ఉంటుందమ్మా కోపం" అంటూ వెళ్ళిపోయాడు నారాయణరావు.

o o o

అస్తమిస్తున్న సూర్యకిరణాలు సముద్రపు అలలపైపడి వింతగా మెరుస్తుంటే ఆ సోయగాల్ని చూస్తూ సముద్రానికి దగ్గిరగా జనానికి దూరంగా కూర్చున్నారు ఇందుప్రియ, కృష్ణ. ఏమేమో మాట్లాడాలని మనసు తొందర చేస్తోంది కృష్ణను. ఇందు మనసులో ఏవో మధురమైన భావాలు చోటు చేసుకొంటున్నాయి. కృష్ణకు తనెంత దూరం కావాలనుకుంటే తన మనసంత దగ్గరకావడం తలచుకుంటుంటే ఇందుప్రియకే విచిత్రంగా వుంటుంది. ప్రేమ అసలు స్వరూపం ఇదేనేమో! మనిషెంత దూరమో మనసంత దగ్గిర నీకు. మదిలో మెదిలో నీ రూపాన్ని మమత నిండిన మనస్సునుదాటి మనలేనన్న నగ్నసత్యం ఆలశ్యంగా తెలుసుకున్నాను అయినా యింకా ఏదో ఆశ నీ సన్నిధిలో పెన్నిధి దొరుకు భావన! ఎలా చెప్పను నా మనసు విప్పి నీకు?

"ఇందూ! ఎదురుగా నన్నుంచుకొని ఎక్కడో దిగంతాలలోకి చూస్తూ ఏవిటా ఆలోచనలు? మాట్లాడవేం?". ఓహ్! అయామ్ సారీ కృష్ణా ఏదో ఆలోచనలో పడిపోయాను, అయినా మాట్లాడాలి రమ్మని పిలిచింది నువ్వు, నన్ను మాట్లాడమంటావేం?"

"అవును ఇందూ! నేనే మాట్లాడాలని పిలిచాను. కానీ తీరా మాట్లాడదామంటే మాటలు దొరకటం లేదు. నేను మాట్లాడాల్సింది ఏమీ లేదనిపిస్తోంది."

"ఏం ఎందుకలా అనిపిస్తోంది?"

"ఏం మాట్లాడను ప్రియా? మనిద్దరం కలిసినప్పుడల్లా నేనే మాట్లాడుతున్నాను. నాకు సరైన జవాబు నువ్వెప్పుడూ యివ్వలేదు. ఎంత వద్దనుకున్నా పదేపదేఒకేమాటనిన్నడిగి విసిగిస్తున్నానేమో. అనేభావం మనసులో తీవ్రంగా కలిగినా, నిన్ను చూపిన ప్రతిక్షణం నన్ను నేను మరచిపోతాను. ఇన్నాళ్ళ మన స్నేహాన్ని పురస్కరించుకొని మరో మారు అడిగే సాహసం చేస్తున్నాను మరోలా అనుకోవు కదూ!"

"కృష్ణా! ఎందుకలా నిన్ను నువ్వు చిన్నబుచ్చుకుంటావు? ఈ ప్రపంచంలో నన్నేదైనా అడిగేహక్కు, అధికారం అర్హత, ఎవరికైనా ఉన్నాయంటే అవి ప్రప్రధమంగా నీకే వున్నాయని మరచిపోకు."

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
77 Hillcrest Avenue, Morristown, NJ 07960
తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

MEMBERSHIP APPLICATION FORM
19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ______________ LAST ______________ FIRST

SPOUSE: MR/MRS DR/MS ______________ LAST ______________ FIRST

CHILDREN/ DATE OF BIRTH ______________ ______________

ADDRESS: ______________ NO./STREET/APT.NO.
______________ CITY/STATE/ZIP CODE

PHONE: ______________

OCCUPATION: ______________ MEMBER'S ______________ SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE______________ SIGNATURE______________

MEMBERSHIP: ( ) LIFE $125/YR ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR. ( ) STUDENT $10/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS
C/O RAMAKRISHNA CHALIKONDA, 1650 OHIO AVE
NORTH BRUNSWICK, NJ 08902. (201) 937-6991

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society. The Mailing is done through THIRD CLASS MAIL and it normally takes between one and three weeks to reach the members. First Class Mail is expensive costing about $0.85 per issue. The Post Office will not redirect the third class mail unless specific instructions are given to the mail-person. When the issue is returned to us, TFAS will be charged about $0.60 for every such returned issue. **Therefore it imperative on the partof the members to send in their CHANGES IN THE ADDRESS AS SOON AS IT IS AVAILABLE. The printing and publication of the magazine has also become expensive and as such we request you to send in the membership fees right away. TELUGU JYOTHI IS THE ONLY TELUGU MAGAZINE PUBLISHED IN THE UNITED STATES AND DISTRIBUTED NATIONALLY TO ALL MEMBERS.**

Change in Address:
Name:______________
Address:______________
City, State, Zip:______________

సింగపూర్ చూడటానికైతే నువ్వు పిక్చర్‌లో నటించాల్సిన పనిలేదు. మన హనీమూన్ ట్రిప్ వరల్డంతా తిరిగి వద్దాం."

"అయ్య బాబోయ్! నువ్వంతటి సమర్థుడవని తెలుసు కానీ ఈనారికి వదిలేయ్ స్వామీ!"

"సరే వదిలేశాను శకుంతలా! ఈ ఉంగరం మట్టుకు జాగ్రత్తగా నీవేలిన ఉంచుకో ఎట్టిపరిస్థితుల్లోను దీన్ని నీ వేలినుంచి తీయకు." అంటూ ముత్యపుంగరం వేలికి తొడుగుతున్న కృష్ణవైపు తన్మయంగా చూస్తూ

"మహారాజా! మీరెన్ని ఉంగరాలైనా యివ్వగలరు కానీ నాకున్నవి మొత్తం వదివేళ్ళే అన్నివేళ్ళకూ ఉంగరాలు తగిలించుకుంటే ఆ పిక్చర్‌లో నా క్యారెక్టర్ పర్మిట్ చేయరు. అలాగని షూటింగ్ టైమ్‌లో తీసిఎక్కడో పెట్టేసి పోగొట్టుకుంటే... మళ్ళీ మీరు నన్ను మరిచిపోయే ప్రమాదం వుంది ఇంక దారి ఏది!" అని కొంటెగా చూస్తూ అంటున్న ఇందు కళ్ళలోకి చూస్తూ "తాజ్‌కోరమండల్ దారివుంది పద..." అంటూ రెక్క పుచ్చుకుని పైకిలేపిన కృష్ణ ధుకానికి ఆనుకొని నెమ్మదిగా కారువైపు అడుగులేస్తున్న ఇందుప్రియకు కాలేజి డ్రామాలో కృష్ణ తనకు ఉంగరం తొడగటం జ్ఞాపకం వచ్చింది. ఆ ఉంగరం అలాగే యిప్పటికీ తను భద్రంగా దాచింది. వేలునుంచే మేకప్ వేసుకునేటప్పుడు తీసి. ఎక్కడైనా పెట్టి మరిచిపోతానేమోనన్న భయంతో అతి భద్రంగా సేఫ్‌లో పెట్టింది. కృష్ణ జ్ఞాపకం వచ్చినప్పుడల్లా ఆ ఉంగరం తీసుకొని వేలుకి పెట్టుకుంటే అతని ఆలోచనలతో గంటలు క్షణాలుగా గడిచి పోయేవి. ఆవిషయం తను పెళ్ళయిన తర్వాత చెప్పాలి కృష్ణకు

"ఏయ్! ప్రియా! కొంచెం దూరంగా నడుపు వాళ్ళంతా నీ ఫ్యాన్స్‌లా వుంది. నిన్ను చూసి ఇటే వస్తున్నారు, అంటున్న కృష్ణ మాటలతో ఉలిక్కిపడి అటుచూసిన ఇందుకు ఎదురుగావస్తున్న గ్రూప్ రెండ్ మీద కనిపించింది.

"యూ! నాటీ!" అంటూ కృష్ణవెంట పడటంతో పకపకా నవ్వుతూ అతను ముందుకు పరుగెత్తాడు.

*  *  *

కృష్ణతో కలిసి మొట్ట మొదటిసారిగా ఒంటరిగా గడిపిన నాలుగు గంటలకాలం ఇందుప్రియకు అపూర్వమైన ఆనందానుభూతిని కలిగించింది. ఇంతకాలంగా తను ఎంతటి అదృష్టాన్ని. ఎన్ని అందమైన అనుభూతుల్ని దూరం చేసుకుందో అర్థమైంది. తొలిసారిగా కృష్ణతో ఒంటరిగా గడిపిన ఆక్షణాల మాధుర్యం తలచుకుంటుంటేనే శరీరమంతా విద్యుత్ ప్రవహిస్తున్నట్లు ఏదో తెలీని తీయని భావన. విశాలమైన డబుల్‌కాట్ బెడ్‌పై పడుకున్న ఇందుకు ఆ రాత్రంతా కృష్ణను గురించిన ఆలోచనలే! అతనితో కలిసి తాజ్‌లో భోజనం చేయడం ఆ తర్వాత మ్యూజిక్ అకాడమిలో ఒక నృత్య ప్రదర్శన చూడటం కృష్ణ సృజించిన ప్రతిక్షణం తనలో వింతగా రేకెత్తిన కోరికలు తలుచుకుంటుంటే ఇందుకు వెంటనే కృత్రిమమైన ఈ వాతావరణానికి దూరంగా పారిపోయి కృష్ణ కౌగిలిలో కరిగిపోవాలనిపిస్తోంది. కృష్ణ ఆలోచనలతో సర్వప్రపంచం శూన్యంగా అక్కడ తనూ కృష్ణా అందమైన ప్రకృతి తోడుగా వుండిపోయి ఒకరి కళ్ళలోకి ఒకరు చూస్తూ దివ్యానుభూతిని పొందుతున్నట్లు అనిపిస్తోంది ఇందుప్రియకు.

"ప్రియా!"

"ఊ!"

ఇంతటి ప్రేమను ఇన్నాళ్ళు ఎందుకు నానుంచి దాచావు

"ఏమో! నాకే ఈక్షణం వరకూ అంతా అయోమయంగా వుంది కృష్ణా! నువ్వింతక్రితం ఎన్నోసార్లు వచ్చావు! పెళ్ళి ప్రస్తావన తెచ్చావు. కానీ అప్పుడు నా దృష్టంతా తారాపథాన్ని చేరుకోవడం మీదే కేంద్రీకృతమై వుండటంతో నాకేంకావాలో నేను నిర్ణయించుకోలేక పోయాను"

"పోనీ ఇప్పుడు తెలిసిందా ఏంకావాలో!"

"ఊ" అని సిగ్గుగా తలవాల్చేసిన ఇందు తలను గుండెలమీదకు చేర్చుకుంటూ

"చాలా ఆలస్యం చేశావు ఇందూ! నీ స్మరణతో నీ జ్ఞాపకాలతో ఈ అయిదు సంవత్సరాలుగా ఎంతటి నరకంఅనుభవించానో నీకు తెలీదు. ఇంట్లో అమ్మా నాన్నలగొడవ పెళ్ళిచేసుకొమ్మని. ప్రతిసారీ వాళ్ళకు నచ్చజెప్పేటప్పటికి తాతలు దిగివచ్చేవారు. కానీ ఈదేవి ఎన్నాళ్ళయినా దిగిరాలేదు ఇన్నాళ్ళకి దీనుడిపై దయ కలిగిందనుకుంటే. ఇంకా నాలుగు నెలలు గడువుపెట్టావు నిన్నేం చేయాలి? అని చిరుకోపంతో అడుగుతున్న కృష్ణ చెంపకు తన చెంపనానిస్తూ

"నాలుగు నెలల తర్వాత నువ్వేం చెయాలనుకుంటే అది చేసేయ్. నీకు అడ్డుచెబితే అప్పుడను" అంటూ చటుక్కున కృష్ణ చెంపపై ముద్దు పెట్టుకుంది ఇందు.

అంతే....ఇంక కృష్ణను ఆపడం ఇందుకు సాధ్యంకాలేదు. ఇందును రెండు చేతులతో పైకిలేపి అందినచోటల్లా ముద్దులవర్షం కురిపించాడు కృష్ణ.

"కృష్ణా! సింగపూర్ నువ్వూరాకూడదూ"

"ఎందుకు రాకూడదు, రావచ్చు కానీ పెళ్ళికి ముందే హనీమూన్ అయిపోతుంది అందుకు నువ్విష్టపడితే తప్పకుండా వస్తాను."

"వద్దులే బాబూ! నువ్వంత పనీ చేయగల సమర్థుడవే!"

"ఇప్పటికి తెలిసిందన్న మాట నా సమర్థత!"

"అహ! తెలిసిపోయింది స్వామీ!"

"ప్రియా! నువ్వు సింగపూర్ వెళ్ళేది ఇంకో వారానికే కదూ!"

"అవును ఏం?"

"బహుశా అప్పుడు నీకు సెండాఫ్ ఇవ్వడానికి నేను రాలేను. అర్జంటుగా వ్యాపార సంబంధమైన పనిమీద ఎల్లుండే బొంబాయ్ వెళ్ళాలి. అక్కడే పది, పదిహేను రోజులు పట్టవచ్చు. ఇటునుంచిటే బొంబాయ్ వెళతాను

.... .... .... ....

మాట్లాడవేం ప్రియా? ఏవిటాలోచిస్తున్నావు?

"ఏమీ లేదు నేను సింగపూర్ వెళ్ళేటప్పుడు నువ్వు నా ప్రక్కనే వుంటావనుకున్నాను. నాలుగు నెలలవరకూ మళ్ళీ నిన్ను చూడనను కుంటే బాధగా వుంది.

"పిచ్చిపిల్ల! బాధ నీకొక్కదానికే అనుకున్నావా? నాకు మాత్రం బాధగా లేదూ! కానీ వియోగం తర్వాత కలయికలో అంతులేని మాధుర్యం వుంటుంది. ఆ మాధుర్యాన్ని తలుచుకుంటే నాలుగు నెలలూ నాలుగు క్షణాలుగా గడిచిపోతాయి.

"ఆజిట్! అయితే అయిదేళ్ళూ నీకు అయిదు క్షణాలుగా గడిచి పోయాయన్న మాట! కొంటెగా నవ్వుతున్న ఇందు ముఖాన్ని తన రెండు చేతుల మధ్యకు తీసుకొని ఇందు కళ్ళలో కళ్ళుంచి చూస్తున్న కృష్ణ కళ్ళలో అనురాగం తొణికిసలాడుతుండగా

"లేదు ప్రియా! అయిదు యుగాలుగా గడిచాయి ఈ అయిదు సంవత్సరాలూ. ఎందుకంటే ఇప్పటిలా అప్పుడు మనం తిరిగి కలుసుకుంటామన్న నమ్మకం పూర్తిగా కలగలేదు. ఏదో మూల ఆశ మిణుకు మిణుకుమంటుండేది. దేవి అనుగ్రహం కలిగింది కనుక యిప్పుడు నిశ్చింత"

చిన్నగా తలుపు చప్పుడు కావడంతో వెంటనే కృష్ణ ఒడిలోనుంచి లేచి దూరంగా జరిగి కూర్చుంది ఇందుప్రియ.

నవ్వుతూ కాఫీ, ఫలహారాలు ఒక ట్రేలో పెట్టుకొని గదిలోకి వచ్చిన వసుధ

"ఏవిటే ఇందూ! కృష్ణతో మాట్లాడుతూ టైంకూడా మర్చిపోయావా? నీకు ఆరుగంటలకు ఏదో డబ్బింగ్ వుందట కదా! నాన్న ఫోన్ చేశారు. సురేష్‌మహల్‌కు డైరక్టుగా ఇక్కడినుంచే వస్తున్నారని చెప్పాను కాఫీ తీసుకోండి కృష్ణా" అంటూ ట్రే టీపాయ్‌మీద పెట్టి తనూ కూర్చుంది వసుధ.

కాఫీ మూడు కప్పుల్లోనూ కలుపుతూ

"వసూ! ఎనిమిది గంటలకు డబ్బింగ్ అయిపోతుంది. కృష్ణ ఎల్లుండి బొంబాయ్ వెళ్ళిపోతాడట. నేను సింగపూర్ వెళ్ళేటప్పుడు నను బహుశా మళ్ళీ నన్ను కలవకపోవచ్చు. అందుకే ఇవాళ నైట్‌షో ఏదైనా పిక్చర్‌కు వెళదామా?"

"ఓయస్! నేను రెడీ మావారు ఎలాగూ ఇంకో నాలుగురోజుల వరకూ అవుట్‌డోర్‌నుంచి రారు. ఏ పిక్చర్‌కు వెళదాం?

"ఏదో ఒక పిక్చర్ నువ్వే సెలెక్ట్ చేయవే".

అవునులే....ఏ పిక్చరైతే ఏంటి? మీరెలాగూ చూడబోయేది లేదుగా!" అని ఇందు చెవిలో గుసగుసగా అంటున్న వసుధ చేతిపై గట్టిగా గిచ్చింది ఇందు.

"బాబోయ్!" అని కేకవేసిన వసుధను చూసి నవ్వుతూ

"ఏమిటి వసుధా ఏమైంది? గండుచీమ కుట్టిందా?"

కృష్ణ మాట పూర్తికాకుండానే కృష్ణ భుజంపై గిల్లింది ఇందు.

"మీ ఇంట్లో గండుచీమ చాలా పవర్‌ఫుల్ వసుధా!" అంటూ నవ్వుతున్న కృష్ణ నవ్వుతో వసుధా, ఇందూ శృతి కలిపారు.

o o o

ఇందుతోపాటు కారు దిగుతున్న వసుధను, కృష్ణను చూసి రాని నవ్వు ముఖాన పులుముకుంటూ

"రండమ్మా! రండి మీకోసమే ఎదురు చూస్తున్నారు. శ్రీహర్ష కూడా వచ్చేశారు. అన్నట్లు ఈ అబ్బాయినెక్కడో చూశానే అంటున్న నారాయణరావువైపు నవ్వుతూ చూస్తూ "ఈయన కృష్ణ! మనూరే అంకుల్. వసుధకూ, నాకూ క్లాస్‌మేట్"

"అంతే కాదు నాన్నా! మన ఇందుకు కాబోయే లైఫ్ పార్టనర్. అని నవ్వుతూ అంటున్న వసుధవైపు చూసిన నారాయణరావు కనుబొమ్మలు ఒక్కసారిగా ముడిపడ్డాయి.

"నమస్కారమండీ!" వినయంగా నమస్కరించిన కృష్ణ భుజం చుట్టూ చేయి వేస్తూ

"ఆహా! అలాగా! చాలా సంతోషమమ్మా! ఎన్నాళ్ళకి మంచి శుభవార్త చెప్పారు? పదండి" అంటూ సురేష్‌మహల్‌లోని డబ్బింగ్ థియేటర్‌వైపు అడుగులు వేశాడు నారాయణరావు.

ఈ వార్త నారాయణరావుకు సంతోషం కలిగించలేదన్న విషయం చూడగానే గ్రహించిన కృష్ణ మౌనంగా అతన్ననుసరించాడు. థియేటర్‌లో ప్రవేశించగానే ఎదురుగా కూర్చొని ఎవరితోనో మాట్లాడుతున్న శ్రీహర్ష నవ్వుతూ వాళ్ళకు విష్ చేశాడు.

కృష్ణను తమ క్లాస్‌మేట్‌గా శ్రీహర్షకు పరిచయం చేసింది ఇందు. అతను కృష్ణకు షేక్‌హ్యాండ్ యిచ్చి ప్రక్కన ఛెయిర్‌లో కూర్చోబెట్టుకొని చాలా కుతూహలంగా కృష్ణ వివరాలు సేకరించాడు.

ఇంతలో స్క్రీన్‌పై లూప్ స్టార్ట్ అయింది.

అందులో శ్రీహర్షా, ఇందూ కలిసివున్న ఒక చక్కటి సన్నివేశం. ఆ సన్నివేశానికి తగ్గట్టుగా ఎన్నుకున్న ఆ అవుట్‌డోర్‌లో, ఒంటరిగా కూర్చొని వున్న ఇందు ప్రక్కనే కూర్చొని, ఆమె ఒడిలో తల పెట్టుకొని తన మనసులోని భావాలను ఆమెకు విప్పి చెబుతున్నాడు శ్రీహర్ష.

అతని క్రాపు సవరిస్తూ మృదువుగా నవ్వుతూ అతని మాటలకు సమాధానం చెబుతోంది ఇందు.

సీన్‌చివర ఇందు అన్న ఒక మాటకు కోపం ఆపుకోలేని శ్రీహర్ష ఇందు చెంపపై ఛెళ్ళున చరుస్తాడు.

మౌనంగా స్తబ్ధంగా నిలబడిపోయిన ఇందు కళ్ళలో గిర్రున నీళ్ళు తిరుగుతుండగా

"థ్యాంక్యూ ఆనంద్! థ్యాంక్యూ వెరీమచ్" అంటూ అక్కడి నుంచి కదలిపోతుంది.

"రాధా! రాధా! అని పిలుస్తూ ఆమె వెంటే పరుగెడతాడు శ్రీహర్ష"

"వన్ మోర్‌టేక్ అండ్ దెన్ ఓకే" అన్నాడు శ్రీహర్ష డైలాగ్స్ తీసుకొని చూస్తోంది ఇందు.

కృష్ణ ముఖంలో భావాలెలా వున్నాయా అని చూస్తోంది వసుధ. కృష్ణ ఆలోచనలు ఎక్కడో వున్నాయి.

ఆ సీన్ చూస్తుంటే నటిగా ఇందులోని పర్‌ఫెక్షన్ చూస్తుంటే ఇంత చక్కటి నటిని పరిశ్రమకు దూరం చేసి నేను పాపం చేస్తున్నానేమో! అన్న సంశయం కలిగింది ఒక్క క్షణం. ఆ వెంటనే ఆ ఆలోచనలకు స్వస్తి చెప్పాడు కృష్ణ.

డబ్బింగ్ పూర్తి చేసుకొని మళ్ళీ వసుధా, కృష్ణా ఇందుప్రియ బయలుదేరుతుంటే

"ఉండండమ్మా నేనూ వస్తాను" అంటూ తనూ బయలుదేరాడు నారాయణరావు.

"మిమ్మల్ని ఇళ్ళదగ్గర దింపేసి నేను వెళ్ళిపోతానమ్మా" అంటూ ఫ్రంట్‌సీట్‌లో కూర్చుంటున్న నారాయణరావు ప్రక్కన కృష్ణ వచ్చి డ్రైవింగ్ సీట్‌లో కూర్చోడంతో ఖంగు తిన్నాడు.

"అదేమిటమ్మా! డ్రైవరేడీ?" అన్నాడు.

"అతనేదో పని వుందంటే నేనే వెళ్ళిపొమ్మన్నా అంకుల్.ముందు మిమ్మల్ని డ్రాప్ చేసి, ఆ తర్వాత మమ్మల్ని డ్రాప్‌చేసి తను కారు తీసుకెళతాడులే కృష్ణ" అంది ఇందు సమయస్ఫూర్తిగా.

ఇంక నారాయణరావు మరో మాట మాట్లాడలేదు, మౌనంగా కోపాన్ని దిగమింగుకుంటూ కూర్చున్నాడు. తమ ఇంటికి రూట్ చెప్పాడు కృష్ణకు.

ఎంతో పర్‌ఫెక్ట్‌గా డ్రైవింగ్ చేస్తున్న కృష్ణ వైపు అందంగా నొక్కులు తిరిగి ముఖంమీద పడి అల్లరి చేస్తున్న అతని క్రాపువైపు చూస్తోంది ఇందు.

మధ్య మధ్య వ్యూమిర్రర్‌లో ఇందు వైపు చూసి ముసి ముసిగా నవ్వుతూ కారు డ్రైవ్ చేస్తున్నాడు కృష్ణ.

కారు, నారాయణరావు చెప్పిన ఇంటివద్దగర ఆగగానే దిగి డోర్ గట్టిగా మూస్తూ.

"వస్తానోయ్ కృష్ణా! అన్నట్లు అమ్మాయ్ ఇందూ, ఈ అబ్బాయి మీనాన్నగారికి తెలుసా? పరిచయం చేసి విషయం చెప్పావా?"

"లేదంకుల్ కృష్ణ తెలుసు కానీ, నేనింకా వివరాలేమీ చెప్పలేదు. ఏదైనా సింగపూర్ వెళ్ళి వచ్చేంతవరకూ, ఈ విషయం రహస్యంగానే ఉంచదల్చుకున్నాను"

"యూఆర్ కరెక్ట్! అదీ తెలివిగలవాళ్ళ లక్షణం.మా వసుధా వుంది ఎందుకూ బడబడా వాగేయడమే. అన్నట్లు రేపు ఉదయం ఏడుగంటలకు విజయావారి షూటింగ్ వుంది మర్చిపోయేవ్. గుడ్‌నైట్ జాగ్రత్తగా వెళ్ళండి" అంటూ తమ ఇంటి వైపు అడుగులువేసి గేటు తెరుస్తుండగానే సర్రున కారు.రివర్స్ చేసి కృష్ణ ముందుకు వెళ్ళడం చూసి గేటు మూసి దీర్ఘంగా నిట్టూరుస్తూ "ఈ కుర్రోడు మంచి స్పీడుమీదే వున్నాడు. వీడి బ్రెయిన్ వాష్ చేసినా ప్రయోజనం ఉండేలా కనిపించడం లేదు. వీడి బాబుకే ఓ ఆకాశరామన్న ఉత్తరం వ్రాసి పడేస్తే సరి" అని తనలో తానే గొణుక్కుంటూ ఇంట్లోకి దారి తీశాడు నారాయణరావు. అతనికి కృష్ణ గురించి విన్న దగ్గరనుంచీ గొంతుకేదో పచ్చి వెలక్కాయ అడ్డుపడ్డట్టుగా వుంది. సడెన్‌గా ఈ కృష్ణగాడెక్కడ నుంచి వూడిపడ్డాడు! వీడి బాబో ఫైనాన్సియర్. వీడు పెళ్ళి చేసుకుంటే ఇక ఇందు తన మాట ఎందుకు వింటుంది? సింగపూర్ పిక్చర్ పూర్తిచేసి ఏకంగా రెమ్యూనరేషన్ డబుల్ చేసి లక్షలు సంపాదించాలని తను ప్లాను వేసుకుంటే. "అమర్చిన దాంట్లో అత్తగారి చెయ్యి" అన్నట్లు మధ్యలో వీడొచ్చి అంతా తన సొంతం చేసుకునేట్లున్నాడే....ఎలా? ఆలోచనలతో సిగరెట్ మీద సిగరెట్ కాలుస్తూ రంగడు తీసుకొచ్చిన విస్కీని ఒక్కో గ్లాసే నీళ్ళయినా పోసుకోకుండా ఖాళీ చేస్తూ కూర్చున్నాడు.

"సార్! సోడా ఐస్ వెయ్య మంటారా?" అంటూ తపోభంగం కలిగించాడు రంగడు.

"ఏమీ వద్దు అక్కడుంచి తలుపులు దగ్గరకు వేసి నువ్వెళ్ళు" అని వాడిని పంపించి వేశాడు. ఆ రాత్రంతా అలా సిగరెట్లు తగలేస్తూ తాగుతూనే వున్నాడు. అలాంటప్పుడు అతన్ని ఎవరూ కదిలించరు. ఎవరు వెళ్ళి పలకరించినా చేతిలో ఏది వుంటే అది తీసుకొని విసిరేస్తాడని తెలుసు. అందుకే అతని భార్య, అతను త్రాగేటప్పుడు ఆ దరిదాపుల్లో వుండదు. ఇష్టమొచ్చినంత త్రాగి, బెడ్‌మీద అడ్డంగా పడిపోయిన నారాయణరావుని కుర్రోడి సాయంతో సరిగ్గా పడుకోబెట్టి కళ్ళని తుడుచుకుంటూ తనగదిలోకి వెళ్ళిపోయింది నారాయణరావు ధర్మపత్ని. నారాయణరావు బయట ఎవరితోనైనా గొడవ పడ్డప్పుడో మరేదైనా తన కిష్టంలేని పని చేయాల్సి వచ్చినప్పుడో, ఎవరిమీదోవున్న కోపాన్ని తీర్చుకోడానికి అలా త్రాగి పడిపోవడం అప్పుడప్పుడూ జరిగే పనే, అయినా ఆ రోజు ఎప్పటి కంటే ఎక్కువ త్రాగాడు. అందుకే ఆమెకు బాధగా వుంది. దాని ఫలితం తెల్లవారి ప్రొద్దుట తనే అనుభవించాలి మళ్ళీ. అదీ ఆమె బాధ.

... ఇంకావుంది ...

Authentic
South Indian Cuisine

35-66 73rd Street
Jackson Heights, N.Y. 11372
(718) 478-8822

UDUPI

UTHAPPAM DOSAI UPPUMA POORI IDLI

---

Authentic
North Indian Cuisine
72-23 37th Avenue
Jackson Heights, New York
(718) 424- 2299

UDUPI

EXPRESS




**"There is no equal to these in all the worlds to captivate people — charity, friendship, compassion towards beings and sweet words."**

**—Subhashita**

MADRAS
WOODLANDS

Management
Welcomes

# ALL OF YOU.

AUTHENTIC SOUTH INDIAN CUISINE
WITH DELICIOUS VEGETABLE SPECIALITIES
OPEN 7 DAYS - CREDIT CARDS ACCEPTED

FOR RESERVATIONS CALL: (212) 759-2440/1

208 E 49th Street (Between 1st & 2nd Ave.)
New York, NY. (Near U.N.)

# Mukkavilli & Company, P.C.

## Certified Public Accountants

- Audits, Reviews & Compilations
- Financial Planning
- Tax Planning
- Minimizing Personal and Business Taxes
- Tax Return Preparation for Individuals, Partnerships and Corporations
- Computerized Accounting Services
- Small and Emerging Business Services

143-02 Laburnum Avenue
Flushing, New York 11355
(718) 358-4361

# CONVIENIENT ONE STOP SHOPPING

VISIT Sugar Tree Plaza-Oak Tree Rd. Edison, N. J.
& FIND EVERYTHING YOU NEED FOR YOUR TRAVEL TO INDIA.

**VIRANI JEWELER'S**

WEDDING SETS • NECKLACES
BRACELETS • BANGLES •
CHAINS • RINGS • TOPS

24kt GOLD BARS, COINS,
BANGLES, KARAS & CHAINS

*All our products are fully guaranteed!*

548-4111

**Jesal Sari**

LATEST IN FASHION
SARIS
PUNJABIS
MENS SUITING
30%-50% off
ON SELECTED ITEMS

548-4110

**EDISON APPLIANCES**

House of 110/220 Volt Appliances
Digital Tape Conversion Lab.
PAL-NTSC-SECAM & Vice Versa
Special:$18.99 per Tape.

494-8040

DIRECTIONS: FROM N.J. TURNPIKE, RT 1&9 & RT 287 Go to Parkway, then get off on Exit 131 Right turn (Rt 27 South) > Traffic light, right turn > 1st light left>Pass Shop Rite traffic light, drive about ¼ mile on right side, SUGAR TREE PLAZA

1692 Oak Tree Road Edison, NJ

Telugu Association of North America, Inc.
A NON PROFIT ORGANIZATION OF TELUGU ASSOCIATIONS ESTABLISHED: 1978
P.O. BOX 1827, Troy, Michigan, 48098 USA

*THE FIRST MISS TELUGU AMERICA & MISTER TELUGU AMERICA PAGEANT*

Applications are invited from the eligible candidates for the First Miss Telugu America and Mister Telugu America Contest to be held during the Third TANA Youth Conference, Summer 1990, St. Louis, MO. The purpose of the Pageant-Contest is to recognize the all-around merit and talents of Telugu Youth of North America and to establish them as Model Telugu Youth for others to emulate and follow and also to inculcate Telugu Culture and Awareness among them.

**Rules & Regulations:**

**Eligibility:**

a. Contest is open to all never-married (and winners should remain so till the next contest) youth between 17 and 21 years on May 31, 1990.

b. Should have stayed for 10 years in USA & CANADA and continuously for one year (except for absences totalling 120 days) prior to May 31, 1990.

c. At least one of the ancestors should be of Telugu origin.

d. Should have at least a "B-" average for two years prior to May 31, 1990.

**Judging:** **By Nine Judges in the following categories:**

1. Academic, Extra Curricular (School), Community & Social Activities, Telugu reading, writing and speaking and translating skills.
2. Indian and Western Dresses
3. Talent - Indian Fine Arts-Dance, Music, Instruments, Speaking, Acting etc.
4. Talent - American or Middle Eastern Fine Arts (No belly dancing).
5. IQ and Poise: Extemporary answers to questions. Poise & Social Behaviour.

**How to Apply:** By sending $5.00 (will be deducted from the registration fee of $25.00 for the contest) and a request for application.

**Dates:** Request for application: April 15, 1990.
Final Entry: May 31, 1990.
Contest: Summer 1990.

**Where to Apply:** Dr. Kidambi Raghunath, Chairperson, MTA Pageant, 1 Woodlake Drive, Piscataway, NJ 08854.

**For Information:** Dr. Raghunath (201) 463-0876, Dr. P.S. Rao Co-Chair, (914) 624-8393, Ms. Rupa Chary (419) 382-0566, Mr. Raja Karanam (215) 887-5363, Ms. Aruna Patibandla (619) 324-6350, Mr. Srinivas Polavarapu (201) 808-3323, Ms. Sai Rani (617) 862-4587, Ms. Srilata Rao (201) 755-7512, Mr. Krishna Vemuri (201) 249-8468, Dr. S.N. Nallamothu (313) 851-7037.

# నాకీ మొగుడు వద్దు ... కె. సరోజ ... TORONTO, CANADA



ఆదిత్యుడు అస్తమించడానికి సిద్ధమవుతున్నాడు. కర్పూరహారతిలా వున్న తనను చూసి తానే గర్వపడుతున్నట్లు పశ్చిమదిక్కు నుండి చురుగ్గా వచ్చి.. తెల్ల గులాబీ రంగు కర్టెన్ల మీద నుండి లోనికి చూస్తున్నాడు. మధ్యాహ్నం నుండీ నిద్రపోయి అప్పుడే లేచిన శారద హాల్లోకొచ్చి పెద్దన్నయ్య పరశురాముడికెదురుగా కూర్చుంది. ఏడ్చి ఏడ్చి నిద్రపోయినందువల్ల ఆమె కనురెప్పలు వాచిగా వున్నాయి. ఆమె రాగానే ఆమె చిన్నన్నయ్య గోవిందరావు కూడా వచ్చి కూర్చున్నాడు.

"పెద్దన్నయ్యా! నాన్న లేడు కదా అని నాకిలాంటి పెళ్ళి చేశారు మీరు. మీ బాధ్యత వదిలించుకున్నారు. ఇప్పుడు నా గోడు వినే దిక్కు లేదు. నేనేం చేయను?" బాధగా అంది శారద.

"చూడు తల్లీ శారూ, నాన్న లేని లోటు నీకు తెలియకూడదని నేనూ, గోవిందూ ఎన్ని తంటాలు పడ్డామో నీకు తెలియదు. మేము చిరుద్యోగులం. రోజురోజుకీ మా సంసార బాధ్యతలు అధికమవుతున్నా, మీ వదినెలు మంచివాళ్ళు కాబట్టి ఆ మాత్రమైనా చేయగలిగాం. అయినా అతనికేం తక్కువమ్మా? బుద్ధిమంతుడూ, నీ పట్ల ప్రేమ గలవాడూనూ. చదువు కోసం? గ్రాడ్యుయేషన్ కూడా లేదని పెళ్ళికి ముందు నువ్వు చాలా సార్లు అన్నా.. ఇంతకంటే భారం మొయ్యలేకనే నీ మొగుణ్ణి వెతికాం. అందుకు నేనూ బాధ పడ్డాను. కానీ నీకూ చదువు లేకపోయె. ఈ రోజుల్లో కనీసం బి.ఏ. కూడా లేకపోతే పెళ్ళి కావటం ఎంతో కష్టంగా వుంది కదా! అటువంటిది అయిదో క్లాసులో ఆపేసిన నీకు పెళ్ళి కావడం ఎంత కష్టం అయిందో నీకు తెలియదు"!.

"నేను మెట్రిక్ పరీక్షకెళ్ళా కదా!"

"పిచ్చి శారూ, పరీక్ష ప్యాసయ్యే చదువు చదువలేదు కదమ్మా. ఏదో పెళ్ళిచూపుల పరీక్ష. పెళ్ళిచూపుల్లోనే ఆ సంగతి వాళ్ళకు తెల్సిపోయేది. ఇప్పుడు నీ భర్త కల్యాణసుందరం ఇంటర్ మాత్రమే చదువుకోవడం వల్ల నిన్ను పెళ్ళాడ్డం జరిగింది. అర్థం చేసుకోవడానికి ప్రయత్నించు చెల్లాయ్..." అని చెప్పాడు గోవిందరావు. ఇంతలో పిల్లల్ని ఆడుకోవడానికి పంపించి వదినెలిద్దరూ వీళ్ళ దగ్గరకు వచ్చి కూర్చున్నారు.

"నలుగురక్కయ్యలకూ ఇంజనీర్లనే, లాయర్లనే తెచ్చారు. నా దగ్గరకు వచ్చేసరికి ఇలా చేశారు. వాళ్ళేం నాకంటే బాగా ఉన్నారనా! లేక చదువుకున్నారనా!!"

"రెండూ కాదు. వాళ్ళు నీకంటే ముందు పుట్టడం ఒక అదృష్టం. రెండవది పెళ్ళి విషయాల్లో అదృష్టం వాళ్ళను వరించింది. నీ కోసం మేమెంత తిరిగామో నీకు ఏమాత్రం అర్థమయినా నువ్విలా మాట్లాడవు." చెప్పాడు పరశురాముడు.

"లేమ్మా. లేచి ముఖం కడుక్కో. కాఫీ తెస్తాను" అంటూ పెద్దవదినె విజయ వంటయింట్లోకి నడిచింది.

"శారదా! ఇదేం బాగా లేదమ్మా. రెండు నెలలకోసారి నువ్విలా రావడం, ఏడవడం మంచిది కాదమ్మా. ఎవరి అదృష్టానికి ఎవరు కర్తలు? అతను మంచివాడు. అంతకు మించి ఆడపిల్ల కోరుకునేదేముంది?" అడపదడపా తల నిమిరింది చిన్నవదినె లీల, ఆప్యాయంగా. పెద్దవదినె కాఫీ తెచ్చింది.

"ఇంకా అలాగే కూర్చున్నావా? శారదా!" నవ్వుతూనే మందలించింది.

"నా ముఖం ఎలాగుందో ఎవరికి కావాల్లే. కాఫీ వద్దు. టీ వద్దు" కాఫీ కప్పు చేతిలో పెట్టేసింది శారద.

"వదినా! శారదను స్థిమితపడనీ." అన్నాడు గోవిందరావు.

శారదకు దుఃఖం ఉబికి వస్తోంది. తనకు అత్తవారింటికి వెళ్ళాలని లేదు. తానే వెళ్ళనన్నా ఊరుకోరు. రెండ్రోజుల్లోనే తిరుగుప్రయాణం.

"శారూ. ఏడవకు. అసురసంధ్య వేళ కంటతడిపెడితే అరిష్టం." ఓదార్చబోయింది లీల.

"హూ! అరిష్టం! ఎవరికి!! నాకు బాధైనా వచ్చింది కాదు."

"తప్పు! అలా మాట్లాడకు. తథాస్తు దేవతలు ఎప్పుడూ అక్షింతలు పట్టుకొని వుంటారుట. అందుకే ఏమైనా ఎప్పుడూ మంచి మాట్లాడుతూ వుంటే తథాస్తు అవుతుంది" ధైర్యమిచ్చింది.

"మీ ఆయనకు ఇరవై వేలు కట్నం ఇచ్చాము కదా! నీ తెలివి కోసం కాకపోతే ఎందుకిచ్చే వాళ్ళం. కాదూ జోడూ లేదే కదా! ఇక అతని జీతం తక్కువంటావా! అందుకు మేము చేయగలిగిందేమీ లేదమ్మా. కొంతకాలమయితే అతని జీతం పెరుగక పోదు." పరశురాముడు చెల్లికి నచ్చచెప్పే ప్రయత్నం చేశాడు.

"సరే. ఇదెలాగో నా ఖర్మ అని సరిపెట్టుకుందామంటే గయ్యాళి అత్తగారు. నన్ను తీసుకెళ్ళి ఆ అరవమూకలో పడేశారు మీరు. నేనీసారి వచ్చినా పోనక్కడికి." శోకభారమైన గొంతుతో అంది శారద.

"ఊరుకోమ్మా. వాళ్ళూ తెలుగువాళ్ళే. ఎప్పుడో వాళ్ళ తాతల నాడు తంజావూర్లో స్థిరపడ్డారు. వాళ్ళకు తెలుగు రాకపోతే నిదానంగా నువ్వే తమిళం నేర్చుకుందువు గాని. ఇంకా చిన్నతనం నీకు. జీవితంలో అందరికీ అన్నీ లభించవమ్మా. సర్దుకుపోవాలి."

"అవును పాపం, అన్నింటికీ నేనే సర్దుకుపోవాలి. ఏది ఎట్లా నిప్పుబట్టా. తెలుగు మాట్లాడ్డం రాని భర్తతో నేనేం మాట్లాడేదెట్లా? నాకు వచ్చి చచ్చేది ఇంగ్లీషే గా. పైగా వాళ్ళ అరవం వేరుగా వుంటుంది. ఏమిటో మాట్లాడుతారు. నాకు పిచ్చెక్కుతుంది." అంది శారద.

"ఏం మాట్లాడుతారో చెప్పు" నలుగురూ నవ్వాపుకుంటూ అడిగారు.

"మీకు నవ్వుగానే వుంటుంది. మిమ్మల్ని కూడా అలాంటి సంతలో పడేస్తే తిమ్మిరెక్కుతుంది." కచ్చగా అంది శారద.

"నేను మొదలుపెడుతున్నా అంటే, ఆయన మట్టి కొడుతున్నావా? అంటాడు. మొన్న నేనేమో స్వర్ణ అంటే తద్దినం అన్నారు. ముసిని బట్ట వుంటుందని ఏదో సందర్భంలో నేనంటే... ఏమిటో బట్ట, బట్ట అని తిట్టిపోస్తుంది నా భర్త అని కాదు కొన్ని నీళ్ళు చెప్పి నన్ను కాల్చుకుంది మా అత్తగారు. చదువుకోవాలి అంటే ఏంటో సర్దుకునేది అంటాడు. ఇంటికి తెలిసినవాళ్ళొస్తే వాళ్ళు మతం తీసుకున్నారట అన్నాను. మందు పట్టిన్నారా? అన్నాను. ఆవచ్చిన వాళ్ళు కాఫీ కూడా తాగకుండా రుసరుసలాడుతూ వెళ్ళిపోయారు. ప్రతిరోజూ ఇలాగే వాళ్ళు విపరీతార్థాలు తీస్తారు. అత్తగారేమో వినిపించేదా? సాంబారు కమ్మగా వండేదా అంటుంటుంది. ఇంకా ఎదుర్ల నేను మాట్లాడితే మనమూ తెలుగువాళ్ళం దా, అంటూ దెప్పులు తీసి నన్ను చంపుకు తింటుంది. కొత్త మనసారా తెలుగు మాట్లాడుదామని ఇద్దరు తెలుగువాళ్ళని పిలిస్తే.. కొంగ ముఖాలు వచ్చినారూ అంది. నువ్వు అరవం నేర్చుకో.. మేము తెలుగు బాగా చెప్తున్నాం కదా. అంటుంది. ఇంకా చాలా వుంది రాయాలిగాం. నన్ను మాత్రం అక్కడికి వెళ్ళమనకండి."

వెతలు వెళ్ళబోసింది శారద.

నాకే వెలుగు దువమ్మ — ... ముగింపు:

అత్తవారింటికి వెళ్ళడం తప్పనిసరైన శారద ఎలాగో కష్టపడి... ఇంగ్లీషు, తమిళం మాట్లాడడం నేర్చుకుంది. దాంతో ఆమెకు మరింత కష్టమొచ్చిపడింది. ఆ విషయం తెలిసుంటే తాను జోలికి వెళ్ళేది కాదు.

"శారదా. ఇంగ వారా కమ్. అరిసె కుక్ పండు. ఈ మూడు భాషలు కలిపి మాట్లాడే వాళ్ళు శారద భర్త, అత్తగారూనూ. అదేకాకపోతే" మాకెప్పుడు అరవం సరిగ్గా రావటంలేదు. తెలుగుదా వస్తుంది అంటూ సంస్కృత్తా, కొడుకుల ఇళ్ళలో బాటు, బూతులు కూడా మాట్లాడుతున్నారు ఏకంగా. అటు వాళ్ళు అరవ్వాళ్ళూ కాదూ... ఇటు తెలుగు వాళ్ళూ కాదు. ఒకసారి గోవిందరాజు, అతని భార్య తిరుపతి వెళ్ళినప్పుడు తంజావూరు వెళ్ళే... దరిద్రప్పేముగలం బాగ్రరంది. ఇక శారదు లక్కా, ముగ్గురాలా తో సహస్ర నామార్చన చేస్తోంది.

పాతికేళ్ళ యువతి శారదకు బుర్ర బద్దలు కొట్టుకోవాలి పిస్తోంది. "వద్దు, నాకే మొగుడు" అని ఎంపలు వాయించుకుందిగట్టిగా. ఏం చేయాలో తోచని స్థితిలో తప్పని సరి ఇక చేసేదిలేక అత్తయ్యాల దగ్గరకే బయలుదేరింది. వెళ్ళేముందు ఆమె ఒక సల్వార్ కూడా గ్రహించింది.

* * *

ఇక్కడ, శిల్పాంలా వున్న శారదను చూసి ఆశ్చర్యా, వదినె బాకంటు తడిపెట్టారు. ఈ భాష యింత సమస్యని సృష్టిస్తుందని మేము ఎప్పుడు అనుకో లేదు.' అంటూ వాపోయారు. అన్నింటికీ ఫలవంగా నిద్దనవ్వు నవ్వింది శారద.

కాలం పరుగెత్తుతూనే వుంది. శారద మెట్రిక్ పాసై... బాలవాడి ట్రైనింగ్ పూర్తి చేసి... బాలవాడి స్కూల్లో టీచరుగా పని చేస్తోంది. పిల్లలకి కళ్యాణసుందరానికీ ఆమె ద్వారా తెలుగు బాగా వచ్చు. వాళ్ళు తప్పనిసరి ఆనవడే, అసలు కబుర్లు యిట పడకుండా, కొట్టుకుండా, తిట్టుకుండా శారదను వదలింబాకు న్నవ్వు... గొప్పనటువైన ఆ తల్లి కొడుకులు. అదేగాక "కళ్యాణసుందరం పెద్దైనప్పుడు కుడి".




## కళావేదిక: 2. వీణ శ్రీనివాస్ పరిచయం:

సాయంత్రం 6 గంటలకి ఒకప్రక్క చలిగాలి బాధ. - వేరొప్రక్క వాన, వరదలుగా వుంటున్నా - శ్రీ శ్రీనివాస్ ఆహ్వానం అందుకొని నేనూ, నా స్నేహితుడూ అరగంట ప్రయాణం చేసి ఇల్లు చేరాము. ... అతని యిల్లు కళానిలయం - వీణాపాణి ఆలయం అనిపించింది. వారి అమ్మగారి చేత రూపాలు దిద్దుకున్న స్వరూపాలతో సర్వాంగ సుందరంగా వుంది. వారి అమ్మగారు చిత్ర కళాసిద్ధహస్తురాలని తెలిసి ఆశ్చర్యానందాలను పొందాను. చిన్నచిత్రాలు దైవరూపాలే. అమ్మ కళా చాతుర్యం అబ్బాయికి మరోరూపంలో సంతరించి వీణావాదనలో దిట్ట అనిపించుకుంటున్నారనడంలో సందేహం లేదు.

వారి సంగీత రంగ ప్రవేశం విచిత్రంగా జరిగింది. - ఇలా - చిన్నతనంలో ఈయన బాగా అల్లరి చేసేవారుట. వారి నాన్నగారు విసుగు చెంది, కనీసం సంగీతంలో నైనా చేర్పిస్తే కొంత సేపు ప్రశాంతత ఏర్పడుతుందని సంగీతంలో చేర్పించారుట. మరో దూరంలో లేకుండా వున్న సంగీతం మాస్టరు శ్రీ వెంకట్రావుగారి వద్ద శిక్షణ ఆరంభించారు. సహజంగా కళయందు గల ఆసక్తి, యింటి వద్ద అమ్మగారి ప్రోత్సాహం వల్ల, సరస్వతీదేవి ఆశీస్సులతో సంగీతం రాణించి - - అలనాటి అల్లరికి ఇంత తీయని ఫలితం లభించింది.

సాధారణంగా కళాకారుడికి ప్రాపంచిక విద్యలంటే కష్టం ... కారణాలేవైనా కావచ్చును. కాని శ్రీ శ్రీనివాస్ రెండు విద్యలలోనూ దురంధరుడయ్యాడు. వీణలోనే గాక, గాత్రంలోకూడా కోర్సులు తీసుకుని కృతకృత్యులయ్యారు. బ్రతుకు తెరువుకై ఉద్యోగం చేస్తున్నా, వీణావాదన మరుగున పెట్టకుండా నిత్య సాధన చేస్తున్నారు... ఇందులో వున్న ఆనందం - తృప్తి - శాంతి మరెందులోనూ వుండదని ఆయన అనుభవపూర్వకంగా వున్నారు. వారి అభిమాన మూర్తులలో ముఖ్యులు వీణ చిట్టిబాబు శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణగారు.

వారి వీణా వాదనం లయ రాగ తాళ సమ్మేళనములతో అద్భుతమైనది. స్వర సమ్మేళనంలో - స్వరకల్పనలో సవతంత్రత ప్రతిబింబిస్తుంది. ప్రతి కీర్తన ప్రస్ఫుటంగా వినిపిస్తూ శ్రోతల మనోవీధులలో అమృతఝరి కురుస్తుంది. రాగం - తానం - పల్లవి వాయిస్తున్నప్పుడు వారి విద్యాపటిమ, భక్తిభావం సదా గోచరిస్తాయి. ఒక విధంగా వీరు యిండియాలో వుండివుంటే బాగా పేరు ప్రఖ్యాతులు, వచ్చే అవకాశాలు బాగా వుండేవని అనిపిస్తుంది. మరోవిధంగా - ఇలాంటి సంగీత విద్వాంసుని మన వారందరూ ఆదరించి - మన చిన్నారులకు సంగీతశిక్షణ నిప్పిస్తే బాగుంటుందనిపిస్తుంది. "కృషిలో నాస్తి దుర్భిక్షం" - వారికి వీణాపాణి సకలసంపత్తులు కలుగజేయాలని ఆశిస్తూ ప్రార్థిస్తున్నాను.

వారిని సంప్రదించాలంటే శ్రీ, శ్రీనివాస్ (201), 781-7353 కు పిలవండి.

మరో సారి మరో కళాకారునితో పరిచయం —

అంతవరకు... — ఈశ్వర వేణుగోపాల్

నార్త్ బ్రన్స్‌విక్, న్యూజెర్సీ 545-3457.

ANSWER TO LAST MONTH'S QUESTION OF THE MONTH DEC, 89 KVR

Q : Which is the only city in the world which is on two continents ?

A : Istanbul, capital of Turkey.

TELUGU JYOTHI'S QUESTION OF THE MONTH, Jan 90

Q : Amongst all US states, which state has the longest milage of highways ?

Answer in next month's issue




**• 22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**• CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया
(भारत सरकार का उपक्रम)

**Bank of India**
(Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies
FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

MATRIMONIALS:

M401: For a Vysya Gentleman, 26 yrs.,5'4",MBBS, living in India; from US PR/CT Girls. Please Call Mr. Murthy (216) 779-4963

M402: For a Brahmin Gentleman, 27 yrs. 5'4" MD, living in India; from US PR/CT girls. Please call Mrs. Lalitha (508) 681-0757

M903: For a 27 yrs. Telugu Vydeeki Brahmin, 5'6" tall, well employed in US; from Nn- Koundinyasa girls. Write to address below

M1001: Uncle invites for a 29 yr engineer working in India; from US PR/CT girls. Recently completed special training in Canada. Please call Rao Kattoju (201) 529-1237

M1201: Parents seek alliance from Non-Bharadwaj Niyogi Girls 25-28 yrs. Tall, Home-loving for their son, 32 yrs. 6' tall, fair & Handsome, presently working in reputed US Firm. Early Marriage expected: Contact: (412) 279-3136.

F401. For Andhra Vysya girl, 27 yrs, fair looking, M.Tech(EE), working in India; from US imigrnt/ctzn gentlemen. Please call Mrs.Murthy (216)779-4963.

FD04. Parents invite- for attractive, well educated daughter, 29 from US PR/CT Andhra Brahmin prof'nls. Please call (201)248-1436.

F904) For a bright attractive lady, 34 yrs, PR of US, innocently divorced within days; From Brahmin Profnls. Call (201)539-6504.

F905) For a bright attractive girl, MD,lvng in India, 5'2" tall, 27 yrs; From US PR/CT Engg/Doctors. Call Mrs.Rao (504)392-3326.

*********************************************

Matrimonial enquiries & information may be sent to: TFAS - MS, One Woodlake Dr, Piscataway, NJ 08854.

PLEASE NOTE THAT NEITHER TFAS, TELUGU JYOTHI NOR ANY OF IT'S MEMBERS ARE RESPONSIBLE FOR ANY CONSEQUENCES RESULTING OUT OF THIS COLUMN.




"రేపటికి మన పెళ్ళయి పాతికేళ్ళవుతుంది. కోడి కూర వండమంటారా?" - అడిగింది భార్య.

"ఎప్పుడో మనం చేసిన పొరపాటుకి ఇప్పుడు ఓ నోరులేని జీవాన్ని బలివ్వాలా?" - భర్త ఉవాచ.

-వై. విజయ, విజయవాడ

## సుభాషితాలు

కోపం చాలా ఖరీదైన విలాస వస్తువు. డబ్బు ఉన్నవాళ్ళే దాని కోసం ఖర్చు పెట్టగలరు.

- జార్జి విలియమ్స్ క్యూరిటిస్

రాజకీయ నాయకుడు గాలికోడి లాంటివాడు. గాలి ఎటు వీస్తోందో బాగా తెలుసుకోగలడు.

* * *

నీ సమస్య పరిష్కారానికి బుర్ర ఉపయోగించు. ఇతరుల సమస్యల పరిష్కారానికి నీ హృదయం ఉపయోగించు.

- ఐజాక్ బాస్ హెవిస్ సింగర్

నిన్ను గురించి ప్రజలకి తెలియదని బాధపడకు. నిన్ను గురించి తెలుసుకోవడానికి ఏమీ లేదేమో ఆలోచించు.

- కన్‌ఫ్యూషియస్

ఓపికలేని మనిషి నూనెలేని దీపంతో సమానం.

- మేరీ బేకర్ ఎడ్డి

— సేకరణ: కె. రామారావు,
హైదరాబాద్- 27



*WE ARE PLEASED TO ANNOUNCE THAT.....*

# MRS. AMBA RAO

An accomplished Veena Artist started giving Classes in New Jersey on Saturday and Sunday.

*For Information Please Call:*

**718-463-5472 (NY)**

**201-464-4159 (NJ)**



Mrs. Amba Rao has been teaching Veena for the last 10 years in New York City. She has given numerous performances in the tri-state area. She is an active social worker in our community.

## *The Fastest Way For Your Savings To Grow...*

### Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

### Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

### It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

### You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

పోలమ్మ దుఃఖానికంతులేదు. **కొయితి అప్పారావు**

పాలిచ్చి ఆదుకుంటున్న పెద్ద గేదె హఠాత్తుగా చనిపోయింది.

తీరని అప్పులు. ముక్కులోకి మెడలోకి లేకుండా చేసి తాగి తందనాలాడుతున్న భర్త ఎల్లయ్య.

"ఇది పచ్చిపోలేదే పోలమ్మా! పాలియ్యబడతాదని గమ్మత్తు. సేపాటి కఱ్ఱతో దబదబా బాదినావో లెగిసి నిలబడిపోతాది. బయ్ మనరుస్తూ ఒక్క సుక్క పాదుంలో వొదులుకోకుండా సెంబులో కొదిలేస్తాదే" అని




తాగుడు మైకంలో ఎల్లయ్య గేదెను నాలుగైదు బాదులు బాదాడు.

గభీమని వెళ్ళి ఆపబోయిన పోలమ్మ చేతికి కఱ్ఱ దెబ్బ తగిలింది. బాధతో మూలుగుతున్న పోలమ్మ వోదారుస్తూ చేరిన ఇరుగుపొరుగు ఎల్లయ్యను నానా చీవాట్లు పెట్టారు.

"ఓ జిమ్మడ — బతికినంత కాలం ఇదే బతుకురా! బాగా పాలిస్తాదని దాన్ని తెగ బాదేసేవోడివిరా! పచ్చిం తర్వాత కూడా దాన్ని కొట్నావు. పాపం ఎల్లయ్య బావా! గీదలు పసిపిల్లల్లాటియిరా! టక్కరేపి పాలెగ్గొడతన్నాయని తెగ బాదీసీవోడివి కదూ! ఆ వుసురు వూరికే పోతాదేటి! వొచ్చీ జనంలో మవ్వెద్దులాగ పుట్టి బరువు ల్లాగుతావు. మెడకాడ పుండు మీద తొందరగా నడుస్తావని టక్కరేస్తన్నావని కొరడాతో పొడిపించుకుంటావు. తొరగా ఎల్లు. ఈగలు ముసిరేస్తన్నాయి. తెలిసివోడ్ని పిలుసుకురా! బండొట్టుకొచ్చి తీసికెల్లిపోతారు. కర్సులు పోగా ఎంతో కొంతిస్తారు. తాక్కండ డబ్బులాగే వొట్టుకురా! దాని పేరు మీద దేవుడి గుడ్లో దీపాలెలిగించాల" అనడమే తడవు ఎల్లయ్య చేపాటి కఱ్ఱతో బయులుదేరాడు.

పోలమ్మ చేతిని కదపలేకపోతోంది. చేరిన వారు అమృతాంజనం రాసి తడిగుడ్డ కట్టారు.

"దుమ్ము మీద చిన్న దెబ్బకే కటకట్లాడి పోతున్నాను. దాన్ని రోజూ పది పన్నెండు దెబ్బలు పూరా బలంతో కొట్టేవోడు. తప్పని సెపితే ఆ దెబ్బ నా మీదెక్కడ పడి పోతాదో అని కళ్ళు మూసేసుకునే దాన్నే అమ్మన్నమ్మా! సేసుకున్నోడు సరిగ సూడ్డు. వోర్లేని గొడ్డు సూస్తందనే సరికి మాయరోగం దాన్ని లాక్కుపోనాది అంటుండగా అమ్మన్నమ్మ కొడుకు గడ్డి కుక్కి నిలబెట్టిన చేట పెయ్యను పచ్చి పడున్న పెద్ద గేదె వద్దకు

# బ్రతికేందుకు సాకు



సాయంత్రం అయిదున్నరకి కాగితాలన్నీ డ్రాయర్‌లోతోసి లేచి నిలబడ్డాడు శ్యాము. ఆఫీసంతా అప్పటికే కాళీ అయిపోయింది. పగలంతా యుద్ధభూమిలో నానా హాహాకారాలతో నిండివుండే హాలు బోసిగా నిశ్శబ్దంగా వుంది. గోడకి వేలాడుతున్న గడియారం టిక్కుటిక్కు మంటూ నిశ్శబ్దం భంగ పరుస్తోంది. అంతే! మరే చప్పుడూలేదు.

పగలంతా చూసిన కాగితాల తాలూకు విశేషాలు యింకా శ్యాము మనసును విడవలేదు.

మా యింట్లో కరెంటు మూడురోజులుగా రోజుకి రెండుగంటలపాటు రావటంలేదు. ఎందువలన?

మా షాపుకి ముందున్న వీధిదీపం వెలగడం లేదు. కారణం?

మేం వల్లబజారులో కట్టుకున్న యింటికి కరెంటు సప్లై ఇంతకాలంగా ఎందుకు చెయ్యటం లేదు?

ఈ నెల కరెంటు బిల్లు లేటుగా కట్టేందుకు అనుమతి యిస్తారా? అనే అర్జీలు మొదలుకొని, నాకు ఫలానా విధమైన కష్టాలున్నాయ్. ఇన్ని బాధ్యతలున్నాయ్. అందుచేత ఉద్యోగం యిప్పించరా అనే అసందర్భమైన దరఖాస్తుల వరకూ అనేకం చూశాడు ప్రొద్దుట్నుంచీ.

యూనిట్లూ రూపాయలూ లెక్కవేసి బిల్లులు రాశాడు. బాకీలు పడ్డవాళ్ళకి నోటీసులు వ్రాశాడు. విసుగెత్తి సాయంత్రం అయిదున్నరకి మిగిలిన కాగితాలన్నీ డ్రాయర్లో తోశాడు.

డ్రాయర్లో కాగితాలెంత చిందరవందరగా వున్నాయో అంతకు రెట్టింపు చిందరవందరగా వుంది మనసు. ఎన్నడూ లేనంత అశాంతిగా వుంది. పగలంతా పనిచేశాను – విధి నిర్వర్తించాను అనే సంతృప్తి కలగటంలేదు. నిన్న చేసినట్టే నేడు. నేడు చేసినట్టే రేపు అనే భావం విసుగు. నిరాశ కల్గిస్తున్నాయ్.

ఒక్కసారిగా తన జీవితం అంతా బూడిదలాగా అనిపించింది శ్యాముకి

"కోటయ్యా! తలుపు వేసుకో" అని చిరాగ్గా అరిచి విసురుగా బయటికి నడిచాడు.

కోటయ్య ఏదో అన్నాడు. మెయిన్ రెండుగంటలు లేదనో. మినర్వాలో ఏదో హిందీబొమ్మ వేస్తున్నారనో–వినిపించుకోలేదు. 'అర్థం లేని విజ్ఞానం, అవసరంలేని పనికిరాని మాటలు' అనుకున్నాడు మనసులో కసిగా.

పుట్టి ముప్ఫయ్ రెండేళ్ళు దాటాయ్. కాని తను ఎదగడం మానేసి అప్పుడే దజను సంవత్సరాలయిపోయింది. దజను సంవత్సరాల క్రితం కాదూ తను ఈ ఆఫీసులో చేరింది; అప్పట్నుంచీ అలాగే వుండి పోయాడు. చీకటి నిండిన మనసుతో రోడ్డుమీద నడుస్తున్నాడు శ్యాము.

జేబు తడుముకుంటే ముప్ఫైతొమ్మిది పైసలు దొరికాయి. ఒకటవ తారీకు రావడానికి యింకా పదిరోజులుండగానే జేబులు కాళీ. ఆ ముప్ఫైతొమ్మిది పైసలు కూడా రెండు రోజుల క్రితం చేసిన అప్పు తాలూకు.

సీ యస్స్ వమురళి

CLAREMONT, CA.

" వర్షంలో మనిషి' కథాసంకల నుండి -

కడుపులో చాలా ఆకలిగా వుంది. హోటలుకెళ్తే ఈ ముప్ఫైతొమ్మిది పైసలతో ఏమీరాదు. వచ్చినా దానితో కడుపునిండదు.

వళ్లుమండింది శ్యాముకి.

ఒకటోతారీకు తలుచుకోవద్దనుకున్నా జ్ఞాపకం వస్తోంది. జ్ఞాపకంతో పాటు భయం, నిరాశ పొడుచుకొస్తున్నాయ్.

వచ్చేది రెండువందల ఇరవైతొమ్మిది రూపాయల ఆరణాలు. అందులో ముప్ఫై రూపాయలు అద్దెకుపోతే పాతిక రూపాయలు పాలకుపోతే, తిండికి ఓ వందరూపాయలు చెల్లిపోగా మిగిలినదాంట్లో చాకలికి, మంగలికి, పనిమనిషికి ....యిలా రెండవ తారీకు వచ్చేసరికి సున్నకి సున్నా, హళ్ళికిహళ్ళి. ఒకటో తారీకున క్రితంనెలలో తీసుకున్న పదో పరకో అప్పు తీరుస్తాడు. పదోతారీకున మళ్ళీ ఎవర్నో అప్పు అడగాలి.

రెండుపూట్లా ఫరవాలేదన్నట్లుగానే తిండి తింటున్నారు. అయితే ఏం కలిసొచ్చిందని మనసుకి సంతృప్తి! రెండుపూట్లా తిండితోనేనా కలిగేది! పండుగుడూ కలిసి ఓ సినిమా కెళ్దామంటే కుదరదు. నాణ్యమైన ఓ బట్ట కొనుక్కుందామంటే నాణేలుండవ్!

అంత చిరాకులోనూ శ్యాముకు నవ్వొచ్చింది–తన ఆలోచనలో ప్రాసలు కలుస్తున్నాయేమిటా అని.

బజార్లో జనం ఈగల్లా రొదపెడుతున్నారు. గొర్రెలమందల్లాగా తీరూ తెన్నూ లేకుండా ఏమిటో ఎటో పడి పోతున్నారు. కొందరు షోగ్గాళ్ళు ఈ మూలా ఆమూలా నిలబడి సిగరెట్లు పీలుస్తూ హస్కు దంచుతున్నారు. దారేపోయే ఆడపిల్లలవంక వెకిలిగాచూసి ఇకిలిస్తున్నారు. ఒక్కొక్కడ్ని నేలమీద వేసి నల్లిని రాసినట్లు రాయాలనిపించింది శ్యాముకి.

'ఆరదాని జీవితంకంటే అధ్వాన్నం లేదుకదా ఈ దరిద్రపు ప్రపంచంలో. అసలే బ్రతుకొక గడ్డుసమస్య. కష్టాలపుట్ట. దాన్ని యింకా కష్టతరం చేస్తున్నారెందుకో యీ వెధవజనం' అని విసుక్కున్నాడు శ్యాము.

'వీళ్ళందరూ యిలా తగలడకపోతే యిక్కడ ఈ పిల్లలు యింత బెరుగ్గా బెదురుగా తిరగాల్సిన అవసరం వుంటుందా' అని జాలిపడ్డాడు ఆడపిల్లలమీద.

పదిగజాల కొక్కోచోట ఓ చిన్న గుంపు నిలబడి ఏమిటేమిటో చర్చిస్తున్నారు

అమెరికావాళ్లు చంద్రమండలం చేరారట. అక్కడ నడిచారట. కింద పడ్డారట. మీదపడ్డారట. వాళ్ళకి డబ్బుంది అలా తగలపెడ్తున్నారు. వీళ్లెందుకింత కిందా మీదా పడిపోవడం?

అమెరికావాడు చంద్రుడి మీద కెళ్తాడు. రేపు సూర్యుడి మధ్యకే వెళ్ళి వస్తాడు. మనం మాత్రం యిలా యీ రోడ్డుమీద కుళ్ళిపోతున్న అరటిపండు తొక్కల్లాగే వుండిపోతాం.

వాడు వెళ్ళాడని, ఇప్పుడిక్కడున్నాడని ఇలా చేశాడని వీళ్ళెందుకింత వేడితో ఉద్రేకంతో ఊగిపోవడం? ఈ టైము మరెందుకైనా వాడుక ఏడవకూడదూ?

శ్యాముకి అలా రోడ్డుమీద నిలబడి చంద్రుడ్ని, అమెరికావాడ్ని గురించి మాట్లాడుతున్న జనాన్ని చూస్తే వళ్లుమండింది.

"ఇంక మనకు మీసాలెందుకు. రేపు క్యూలో నిలబడి తీయించుకుంటే సరి" అంటున్నాడో పెద్దమనిషి.

ఆ చుట్టూ వున్నవాళ్ళందరూ గొల్లున నవ్వడం.

'ఏం? ఎందుకని?' అని అడుగుదామనుకున్నాడు శ్యాము.

"ఆడదైనా ఎంత యిదో చూడండి. ఒంట్లో బాగులేదని వంకపెట్టి ఓ కాగితం చదివించింది బెంగుళూరులో. ఆ కాగితంలో విషయాలన్నిటికీ గొర్రెల్లా తలవూపారు పెద్ద మగాళ్ళందరూ. అటు ఢిల్లీ వెళ్ళింది, ఆ తీర్మానం ప్రతిపాదించిన మొరార్జీకే ఎసరుపెట్టింది అక్కడ. ఇంతాచేసి ఏమిటో కబుర్లు, 'నువ్వు సమర్థుడివి, నువ్వు చాలా నమ్మకస్తుడివి. నీసేవానిరతి, నీ చరిత్ర నేనెరుగుదును. అయినా నువ్వు బెంగుళూరులో ఏవేవో సందేహాలు వెల్లడి చేశావు' ఈ తీర్మానాన్ని అమలుపరిచే బాధ్యత నాకే వుంది. అందుకని నిన్ను ఆ పదవినుంచి పంపిస్తున్నాను' అని, వీళ్ళెవరికైనా దేశం ఏమై తగలడుతోందనే తలంపు వుందా అని – వుంటే యిలాగే చేస్తారా."

ఏమాట విన్నా. ఏ దృశ్యం చూసినా చిరాకు, కోపం. చిరచిర.

శ్యాము బజార్లో రెండు గంటలసేపు తిరిగాడు. తిరిగి తిరిగి రైలు పట్టాలమీద కూర్చున్నాడు.

'హైదరాబాదు తగలడే బండి యింకా రెండు గంటలకిగాని రాదు' అని మనసులోనే విసుక్కొని జేబులో మిగిలిన ఒకే ఒక సిగరెట్టు తీసి అంటించుకున్నాడు.

"ఎందుకోసం నే బ్రతకడం!" అని ప్రశ్న వేసుకున్నాడు.

తరతరాలుగా భూమి దున్నుకు బ్రతికిన తండ్రి బిడ్డ శ్యాము.

చిన్నప్పుడు పల్లెటూళ్ళో ఉండబుద్ధి కాలేదు. పసెన్నెందో ఏటనే

తీసుకొచ్చాడు.

"ఎల్లయ్య ఎల్లిపోండే! పొదు దగ్గిర పాలు బాగా తాగే అంటున్నాడు.

"యెదవ పచ్చినోడు, ఒక్క ముక్క దానికొదిలీ నోడు కాదు. పవ్వకేటి సేస్తాదేటి? అది లేకపోతే పాలియ్యదని గడ్డి కూరి సెర్మంతో నిలబెట్టి ఈపు మీద అవుడేసి నాకించి పాల్తీసేవోడు" అని కళ్లొత్తుకుంటోంది పోలమ్మ.

"ఏదైనా తిన్నావో వేదో! ఈ అట్టుముక్క తిని టీ నీళ్లు తాగే పోలమ్మా" అని అమ్మన్నమ్మ బలవంతం చేసింది ...

ఎల్లయ్య టూ టౌన్ పోలీసు స్టేషన్ దరికి చేరాడో లేదో గేదెల్ని తోలే గంగయ్య రొజుకుంటొస్తూ "ఎల్లయ్య మావా! మన రెండు సిన్న గీదల్ని మున్సాం బాబు బండిక్కట్టి తోలుకెల్లి పోతన్నాడ్రా! ఇడిపించక పోతే బందెల దొడ్లెట్టి మాడిసేస్తాదు. కోర్టుకెళ్ళి జరిమానా పెల్లించాలి. తొరగెల్లిడిపించు ఎల్లయ్యా!"

"సచ్చిన పెద్ద గేద కుల్లిపోకముందే దాన్ని తీసుకెల్లి పొమ్మని సెప్పడానికెల్తన్నామరా! ఇంతలో యీ తిప్పలొచ్చాయి. నా సేతిలో ఏటున్నాదిరా ఇడిపించడానికి? పోలమ్మప్పతో సెప్పు. అదే డబ్బేర్పాటు సేస్తాది. దొంగ సచ్చినోడ్ని. దాన్ని సేతిమీద కొట్నాను. బతికిందాన్ని కొట్నాను. సచ్చిందాన్ని కొట్నాను. తాగుడెంత పన్సేసిందో సూశావా!" అంటూ గంగయ్యను ఇంటికి పంపి పోలీసు స్టేషన్లోకి నెమ్మదిగా వెళ్లి నిల్చున్నాడు.

రెండు చేతుల దండం పెట్టాడు.

"బాబూ! వోర్లేని గీదల్ని రోజా తోలుకు పోతు న్నారు. ఎవకని యీకురోమని బతిమాలుకొని ఎల్తాం. కొంత దూరం ఎల్నాక బాబు మనసు కరిగిపోతాది.

పిప్టీకి నయాపైస దగ్గరు బాబూ! వార్నింగిచ్చి వొది లేస్తారు. మరి మీ స్టేషన్ కెదురుగా అరడజను గాడిదలు రోడ్డు మీద పోలీసులున్నారన్న బయం బీతి లేకుండా దర్జాగా పడుకున్నాయి బాబూ! మొన్న ఊర కుక్కను ముట్టితో పట్టి మరిడిపి పెట్టింది కాదు. దావరుపులుకి అందరూ సేర్నారుగాని, ఏటి సేసారు? ఇరిగిపోయిన్నదుముతో పురుగులు పట్టి గెడ్లో మూలుగుతాంది. మీరాటిని ఏటీ అవరు. మునిసిపాలిటీ వోళ్లు గీదల్ని పట్టుకుపోయినట్టు గాడిదల్ని బండికి కట్టి తీసుకుపోరేంబాబూ! ఆ బలిసిన ఎద్దు సకిలించుకుంటూ మీ టేసన్ ముందు సచార్లు సేస్తున్నాది బాబూ! మునిసిపాలిటీవోళ్లు ఆ ఆంబోతు నెందుకు బాబూ పట్టుకోరు. ఇయ్యి తాగినోడి మాటలు కావు బాబూ! నిసా ఇరిగింతర్వాత మాట్లు. అసలు సిసలైన మాట్లు. ఇంటికాడ సచ్చిన గీద పడున్నాది. దాని శవం దగ్గర నా ఇంటేది పోలమ్మ తలొట్టుకుని కూకున్నాది. దాన్ని తీసుకుపొమ్మని బతిమాలి మనుసుల్ని తీసికిరావడానికెల్తన్నాను బాబూ! ఇదండీ నా సెరిత్ర. రోజా యీ సెరిత్ర ఇలాగ నడవ్వాలిసిందే! ఆగిపోయిందో పెద్దోళ్ళ జేబులు ఖాళీ" అనుకుంటూ ముందుకుసాగాడు ఎల్లయ్య.

గంగయ్య తెచ్చిన దుర్వార్తకు పోలమ్మ నోట మాట రాక తడబడిపోయింది.

"ఇదిటు, అయ్యటు ఎల్లి పోతన్నాయి. ఏటిసేసేది బగమంతుడా" అనుకుంటూ ముక్కు కాడ వంద రూపాయిలకు తవఖా పెట్టి గంగయ్యతో పరుగు వడకల మీద పోయి గేదెలు కట్టేన బండిని చేరుకుంది.

దగ్గర్లో వున్న పట్నం కదాని బెజవాడ బయల్దేరాడు. బెజవాడలో చదువు కుంటానన్నది ఉద్దేశం.

పల్లెటూరి బడిలో ఎనిమిది క్లాసులు చదివావ్ కదా చాల్లే! అని తండ్రి.

'చాలదు. పై చదువులు చదువుతాను. మీకు పల్లెనే యిలా నేలకి అతుక్కు నేనుండలేను' అని కొడుకు.

కొడుకు పక్షమే తల్లి....తల్లి అన్నగారు మేనమామ. యింకా చిల్లర జనం చేరారు.

ఇందర్నీ కాదనలేక పంపించాడు తండ్రి.

ఆ విధంగా పట్నం చేరాడు శ్యామలరావు మొదటిసారి. హైస్కూల్లో చేరాడు.

పట్నం బాగుంది.

సినిమాలు అని చాలా జోరుగా వస్తాయ్. బోలెడన్ని హోటళ్లు. మంచి స్నేహితులు చుట్టూరా వుండేవారు. సరదాగా కాలక్షేపం అయిపోయేని రోజులు.

నెలకొకసారి పల్లెనుండి లెఖ్ఖ తీసుకుని తెచ్చి యిచ్చేవాడు తండ్రి - మూరూ, నూటయాభై కి తక్కువ కాకుండా ఖర్చు చూపించేవాడు.

కొడుకుమీద కొండంత ఆశలు పెట్టుకుంది తల్లి. అల్లుడిమీద ఆకాశం మేర ఆశ పెట్టుకున్నాడు మేనమామ.

నాటకాలు అలవాటు చేసుకున్నాడు శ్యామలరావు. సినిమా హీరో కావాలని ఆశ పెట్టుకున్నాడు. రాత్రిపూట నిద్రమాని కళాసరస్వతి కాళ్లు కడిగాడు. రెండు మూడుసార్లు మద్రాసు వెళ్లాడు.

'తాగలేనని అనుకోకండి. సిగరెట్టు పీల్చలేననీ అనుకోకండి. ఈ కళకోసం నేనేమన్నా చేస్తాను. కన్నవారినీ, కనిపించిన వారినీ-అందర్నీ ఎదిరిస్తాను' అన్నాడు శ్యామలరావు. వీలైనప్పుడల్లా చేసి చూపించాడు కూడా.

సినిమా స్వర్గంలోకి సిగరెట్టు మేఘాలమీద సారాగుర్రం ఎక్కితే గాని వెళ్ళలేవన్న స్నేహితుల దృఢమైన విశ్వాసాల కనుగుణంగా అల వాట్లు చేసుకున్నాడు. స్వర్గం దారి కనిపించలేదు కాని గుర్రంమీద మనసు పోతూనే వుండేది.

ఇన్ని అయ్యేసరికి యింకా పందొమ్మిదేళ్లు నిండలేదు శ్యామల రావుకి. ఎస్సెల్సీ రెండోసారి ఫేలయ్యేడు. చదువులంటే సామాన్యం కాదన్నది తల్లి. 'పెద్ద చదువులంటే మరోటా' అని వెనకేసుకొచ్చాడు మేనమామ. 'కర్మ' అనుకున్నాడు తండ్రి.

శ్యామలరావు అందంగా వుండేవాడు.

'ఆరాధన అనే నాటకంలో ఒకసారి ఓ అమ్మాయి కావాల్సొచ్చింది. ఎవరు వేస్తారా అని తెగ ఆలోచించారు. స్కూల్లో వున్న అమ్మాయి లెవ్వరూ ధైర్యంచేసి ముందుకొచ్చే రోజులు కావవి. ఎవరైనా బయటి వాళ్ళని తీసుకురాక తప్పదని నిర్ణయం చేసుకున్నారు.

"ఈవిడే రాధ! మంచినటి." అని ఓ రోజున ఓ అందమైన అమ్మాయిని పరిచయం చేశాడు లక్ష్మణరావు-అంటే శ్యామలరావుకి కుడిభుజం వంటివాడు.

రాధ అద్భుతంగా వుంది.

చామనచాయ అయినా ఆల్చిప్పల్లాంటి అందమైన చెదిరే కళ్ళు, చెక్కినట్టున్న ముక్కు, నవరత్నాలు రాల్చే నవ్వులు.

'ఆరాధన' నాటకంతోపాటే శ్యామలరావు ఆ రాధను ఆరాధించటం కూడా ప్రారంభించాడు.

"క్రిష్ణా! నన్ను పెళ్ళి చేసుకుంటావా, లేకపోతే ఏ రైలు కిందైనా తల పెట్టమంటావా ?" అని రాధ అడిగినప్పుడల్లా—నాటకంలో –

"నీ యిష్టం వచ్చినచోట పెట్టు" అనే నాటకం డైలాగుకు బదులు, "అంతకన్నా నాకు కావల్సిందేమిటి రాధా!" అని కౌగలించుకుందా మనుకునేవాడు.

'ఆరాధన' తర్వాత శ్యామలరావు నాటకాలు ఎక్కువ వెయ్యలేదు. 'స్కూలు ఫైనలు పాసయింతర్వాత డాక్టరీ చదువుదామనుకుంటున్నాను. అందుకని పియ్యూసీలో చేర్తాను' అని యింట్లో అననూలేదు.

పట్నంలో ప్రింటింగ్ వ్యాపారం చేస్తానని రెండు మూడెకరాల పొలం అమ్మించాడు. వచ్చిన ముప్ఫయివేలు పెట్టి ఓ ప్రెస్సు కొన్నాడు. పుస్తకాలు అచ్చు వెయ్యడం మొదలు పెట్టాడు. మొదట్లో లాభం వచ్చినట్లే కనపడ్డా శ్యామలరావుకు వ్యాపార దక్షతా, ఆసక్తీ కూడా లోపించడంవలన ప్రెస్సు చెయ్యిజారిపోయింది.

రాధతో పరిచయం పెరిగిందికూడా ఆ సమయంలోనే .... ఇంచు మించు సమయం అంతా రాధతోనే గడిపేవాడు. ప్రెస్సు బాధ్యతలన్నీ లక్ష్మణరావుకి అప్పచెప్పి.

లక్ష్మణరావు దక్షుడు. సమర్థుడు. వ్యాపారం బాగానే జరిపించాడు.

కాని లక్ష్మణరావు బ్రతుకుతెరువు తెల్సినవాడు. దీపం వున్నప్పుడే యిల్లు చక్కబెట్టుకోవాలనే రకం మనిషి.

అందుకనే బాగా జరిగిన వ్యాపారంలో కూడా నష్టమే కనపడింది.

శ్యామలరావు మరి పెట్టుబడి తేలేక ప్రెస్సు అమ్ముకున్నాడు.

స్నేహితుడికి మంచిబేరం రావాలనే ఉద్దేశంతో లక్ష్మణరావే ప్రెస్సు కొనుక్కున్నాడు.

"నువ్వు చితికిపోకూడదు శ్యామూ! అందుకే అప్పోసొప్పో చేసి ఆస్తి తెగనమ్మి ఈ కొండచిలవని నేనే కొనక తప్పదు. ఈ సాహసం లోంచి లేస్తానో, మునిగిపోతానో – ఏమైనా ఓ స్నేహితుణ్ని ఆదుకొన్నా ననే తృప్తి వుండకపోదు" అన్నాడు లక్ష్మణరావు

శ్యామలరావు చేతికి పదిహేను వేలు వచ్చాయి.

అప్పులు అయిదువేలు పోయాయని లక్ష్మణరావు చెప్పాడు. అంటే ఇరవై వేలకు అమ్ముకున్నాడన్నమాట ప్రెస్సు.

పాపం! లక్ష్మణరావు చితికిపోలేదు. నిలదొక్కుకో లిగానని అతనే చెప్పాడు. ప్రతియేడూ తిరపతి కొండమీదికి వెళ్ళి వస్తుంటాననీ అన్నాడు. అలా చెప్పినప్పుడు 'తిరపతి దేవుడిమీదే భారంవెయ్ నువ్వు! నీ కష్టాలు గట్టెక్కుతాయ్.' అనే భావం వ్యక్తపరుస్తూ.

ఒకే బేరానికి వెళ్ళిన ఇద్దరు పెద్దమనుషులు ఒకే దేవుడికి ప్రార్థన చేస్తే ఇద్దర్నీ ఎలా ఆదుకుంటాడు దేవుడు మాత్రం! శ్యామల రావు వేలిమీదే తొడుక్కున్నాడు తిరపతి దేవుడ్ని అనాటికీ ఈనాటికీ కూడా.

చేతికొచ్చిన పదిహేను వేలతో రాధని తీసుకుని మద్రాసు రైలు ఎక్కాడు శ్యామలరావు.

మద్రాసులో రాధా ఎంటర్‌ప్రైజర్స్. సినీ డిస్ట్రిబ్యూషన్, ఎక్సిబిషన్, ఫైనాన్సింగ్ ఎటసెటరా అని బోర్డు కట్టాడు.

రాధని ఖరీదైన బజార్లలో, కార్లలో షికార్లు తిప్పాడు.

మోతుబరి ప్రొడ్యూసర్లకు పరిచయం చేశాడు. ఊపిరితిరగని డైరెక్టర్లకు చూపించాడు. చిన్న చిన్న వేషాలతో ప్రారంభించింది రాధ.

కళామతల్లి సేవలో డైరెక్టర్లు ఏం అడిగితే అది చెయ్యడానికి సిద్ధం అయ్యింది రాధ. గొప్ప నర్తకిగా స్థిరపడింది. రాధ నృత్యం చెయ్యని సినిమా లేకుండా పోయింది.

రాధ తెరమీద కనిపించిన ఆరు నిమిషాలు ప్రేక్షకులు కుప్ప గంతులు వేశారు

రాధ కామబాధ, మన్మథసుధ, నృత్యరాణి అని పత్రికలలో పాఠకులు – ప్రేక్షకులు బిరుదులు అందించారు. చిరునవ్వుతో స్వీకరించింది రాధ.

ఒక బంగళాలో వుండేవారు రాధా, శ్యాము.

రాధ నర్తకి, నటి అయింతర్వాత పెదయిల్లు కొంది. విమానం వంటి కారు కొంది. శ్యామును పర్సనల్ సెక్రటరీ చేసింది. కొంతకాలం తర్వాత ఆ ఉద్యోగానికి శ్యామూనే నీళ్లు వదులుకున్నాడు.

రాధకీ,రాజేష్‌కి పెళ్ళని పేపర్లో చూసిన మర్నాడే ఆ పని చేశాడు.

"నిన్ను చూస్తుంటే నాకు చాలా జాలిగా వుంది శ్యామూ! నా మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నావ్ నువ్వు. అలాగే నామీద ఎన్నో ఆశలు కంటున్నాడు రాజేష్. నువ్వేచెప్పు, రాజేష్ పెద్ద దర్శకుడు. ఫిలిం ఛేంబర్సుకు అధిపతిలాంటివాడు. అతణ్ని చేసుకుంటే నాకింకా పెద్ద అవ కాశాలు రావచ్చు. ఈ పరిస్థితిలో నువ్వుంటే ఏం చేసేవాడివి?"

శ్యామూ మూగగా చూశాడు. జీవితంలో మొదటిసారిగా బాగా హృదయం గాయపడిందప్పుడే!

"సినిమా బ్రతుకయిపోయింది నాది" అన్నాడు శ్యాము.

"బాధపడకు శ్యామూ! నీకు డబ్బు కావాలంటే తీసుకెళ్ళు. మీ మామయ్య కూతుర్ని చేసుకుని సుఖపడు. నాలాగా క్షణం ఊపిరిసలపని దాంతో నీకేం సుఖం ?" అంది రాధ.

"నీలో యింకా ఓ పిసరు ప్రేమ మిగిలి వున్నట్టుంది రాధా! ఈ సమయంలోనే మనం విడిపోవడం మంచిది కదూ" అన్నాడు శ్యాము.

"నువ్వు గొడవ చెయ్యవని నాకు తెలుసు శ్యామూ! నీ హృదయం వెన్నలాంటిది. ఈ రోజంతా నీతోనే గడపాలని నిశ్చయించు కున్నాను" అంది రాధ.

"రాధా! నువ్వు మరబొమ్మవై పోకు. ఎవరితోనో ఒకరితో స్థిరపడ్డానికే ప్రయత్నించు. ఆకాశం అందుకుందామని ఎప్పుడూ ప్రయాణంలోనే వుంటే ఎక్కడున్నావో ఏమయ్యావో తెలియకముందే మరింక వుండకుండా పోతావు" అని చెప్పి రాధతో సంబంధం తెంచుకు వచ్చేశాడు శ్యాము.

చేతిలో చిల్లిగవ్వకూడా లేదు. రాధ యిచ్చిన డబ్బు ఆమెకే ఇచ్చేశాడు — ఎక్కడో యింకా ఆత్మగౌరవం మిగిలి వుండడంవల్ల.

సంవత్సరంపాటు బికారిగా తిరిగాడు. నానారకాల ఉద్యోగాలు చేశాడు.

హోటల్లో, రైల్వే ప్లాటుఫారంమిదా, బస్‌స్టాండ్లదగ్గిరా....

ఓరోజు రైల్వే ప్లాటుఫారంమీద వుండగానే మావయ్య కనబడ్డాడు.

"ఏరా! చచ్చిపోయా మనుకున్నావ్‌రా నువ్వు? అని బాధపడ్డాడు. ఆశ్చర్యపడ్డాడు శ్యాము



"ముప్పాం బాబు! ఖరీదైన పెద్ద గేద చచ్చిపోయి నేనేడుస్తున్నాను. ఈటిని పాతిక మార్తైనా పట్టేసివారు. అత్తోరింటికి గేదల్ని తోలుకు పోతన్నారు పోలమ్మప్పా అని గంగయ్య చెప్పంగానే చిన్న పిసరు వగుంటే తవకా పెట్టి తెచ్చినాను బాబూ! ఇదుంచి వొదిలియ్యండి. రోజూ కోవెల్లో కొచ్చి దీపాల్లో సమురుపోసి పెద్ద దీపం ఎలిగిస్తారు కదు బాబూ నేమా చిన్న దీపం అప్పుడప్పు డెలిగిస్తుంటాను. యాన్నే మరికొన్నాళ్లపాటు పట్టుకో కండి బాబు" అని గేదెల్ని విడిపించుకుని గంగయ్యతో తిరుగుముఖం పట్టింది పోలమ్మ.

"అటు సూపిస్తన్నాయి. కాలవలో నీలు తాగుతా యేటో! తాగనియ్యిరా గంగయ్యా" అనగానే గంగయ్య గేదెల్ని ఆపి కాలువలో నీళ్లు తాగేలా చేశాడు.

"తొరగా పద! ఎల్లయ్య మావ రాడానికి టైం పడతాది. దిక్కుమాలిం పొద. అన్నిబ్బందులూ ఒకే తూరొచ్చిపడిపోతాయి" అని ముందుకు నడిచారు.

"ఏటెల్లయ్యా! పది కాకుండానే వొచ్చినావు?" గౌరీశు అడిగాడు.

"మా లచ్చింతల్లి పెద్ద గేద చచ్చిపోయిందిరా! ఏ జబ్బూ జాడ్యమూ లేదు. హటాత్తుగా చచ్చిపోయింది. బండి తీసుకొచ్చి తీసుకుపోరా!"

"ఈ అరవై వుంచు. ముందుకెల్లబోకు. చచ్చిం దానికి అరవై ఎందుకని నన్ను తిడతారు."

"వొంతులేసుకుంటే కిట్టుబాటవదా" ఏట్రా? తొరగా బండి పట్రా" అనగానే గౌరీశు ఎడ్ల బండి కట్టించాడు. సహాయానికి రమ్మని ఇద్దరిని బేరమాడి ఎక్కించాడు.

"కర్చులో కర్చు — మా పోలమ్మ సూడకండ నా సేతిలో పదెట్టెయ్యిరా! మా లచ్చిం తల్లి దరమ్మా అని రెండేసుకుంటాను అని గౌరీశుని బతిమాలి పది రూపాయిలు పుచ్చుకున్నాడు ఎల్లయ్య.

గేదెను తీసుకుపోవడానికొచ్చిన బండినీ మనుషు లనూ చూసిన పోలమ్మ మనసు దుఃఖంతో నిండి పోయింది. భర్త చేతికందించిన అరవై రూపాయిలను జాలిగా చిక్కంలో పెట్టుకుంది. చుట్టుపక్కల వారి సహాయంతో బండిపై కెక్కించిన గేదెను కడసారి చూసింది. ఎల్లయ్యతో పాటు పోలమ్మ కూడా బావురు మంది. బయలుదేరబోతున్న బండి రెండెడ్లకూ తవుడు కలిపిన కడుగు పెద్ద తపేళాలతో తాగించింది.

"ఎంతసేపిసారిస్తే ఏటి లాభం పోలమ్మొదినా! సావు పుట్టుకలు రోజూ సూస్తానే వున్నాం" అనగానే పోలమ్మ గోడకు చేరబడి పోయింది ......

మధ్యాహ్నం మూడు గంటల సమయంలో లేచి డబ్బిచ్చి ముక్కు కమ్మల్ని విడిపించుకుందామని వెళ్ళింది.

"గంటయినా, రోజైనా, నెలైనా మాటికి పదేనే పోలమ్మా, ఏడై పోయింది. ఉంచుకో! ఉన్నప్పుడే ఇడి పించుకో."

ఆ మాటల్ని తలుచుకుంటూ ఇంటికి వచ్చిన పోలమ్మను కొందరు వీథిలో కుర్రాళ్లు కోవెలకు చెందిన వారు కరపత్రాలతో వచ్చి పలకరించారు.

"ఎవరో హరిదాసు - పాపం పేదవాడట! మును స్వామిని పట్టి ప్రాధేయపడితే రెండు రోజుల హరికథకు అవకాశమిచ్చారు. తోచింది తొందరగా ఇచ్చిపంపు పోలమ్మా! సాయంత్రం లోపున అన్ని ఇళ్లూ చుట్ట బెట్టాలి."

గేదెలు ... బండెల దొడ్డి ... మునస్వామిని తలచు కుంటూ పోలమ్మ తనవంతుగా పది రూపాయిలిచ్చింది.

"తక్కువిచ్చినావని ఏటనుకోవొద్దని సెప్ప బాబూ

తను జీవితంతో ఆటలాడాడు.

జీవితాన్ని బేరంపెట్టాడు.

పూర్తిగా ఓడిపోయాడు.

కుటుంబాన్ని మట్టిపాలు చేశాడు. కన్నతల్లికీ, తండ్రికీ కడుపులో మంటలు పెట్టాడు. కుటుంబ గౌరవాన్ని మంటల్లో కలిపాడు. అయినా తన గురించి బాధపడుతున్నాడు తన మేనమామ.

"శ్యామూ! మీ అమ్మా నాన్నా సంవత్సరం క్రితమే ఒకరి తరవాత ఒకళ్లు పోయార్రా! నీ ఆస్తి తెగనమ్మితేకాని నీ చెల్లెలి పెళ్లి కాలేదు. నువ్విలా గాలికి ధూళికి పట్టిపోయావనే బెంగతోనే కదురా మీ అమ్మానాన్నా అర్థాంతరపు చావుకు బలైపోయింది." అని వాపోయాడు ఆయన.

శ్యాము మనసు కదిలిపోయింది.

"ఎందుకిలా తగలడ్డావ్! వంశ ప్రతిష్ఠ ఎందుకు మట్టిలో కలిపావ్? నీలాంటివాడు బ్రతికివుండడం కంటే చావడం మంచిది" అని మేనమామ మందలించి వుంటే హాయిగా వుండేది కాని. ఆ ఆత్మీయత, ఆప్యాయత శ్యామును సిగ్గులోనూ, బాధలోనూ. ముంచివేశాయి.

"సరోజ బాగావుందా మావయ్యా": అని అడిగాడు శ్యాము మరేం అడగాలో తెలీక.

"బాగుంది. బాలవితంతువులా వుందిరా" అన్నాడు మేనమామ కళ్లనీళ్లు పెట్టుకుని.

"ఏం మావయ్యా. అంత ఘోరం ఎలా జరిగింది? ఏదైనా ప్రమాదమా?"

మామయ్య శ్యాము భుజంమీద చెయ్ వేసి రహస్యం చెప్తున్నట్లు చెప్పాడు.

"నా మాట విను శ్యాము! నీ కోసం తపించి పోతోందిరా సరోజ. నిన్ను తప్ప మరెవ్వర్నీ పెళ్లి చేసుకోనని మొండి పట్టు పట్టిందిరా.... శ్యామూ! కన్నవాళ్ల కడుపుతీపి నీకు తెలీదురా. దాని జీవితం అలా అయిందని మీ అత్తయ్యా, నేనూ ఎంత కుళ్లిపోతున్నామో తెలుసా...."

"సరోజను పెళ్లిచేసుకోమంటున్నావా మావయ్యా? అన్నీ తెలిసి! నేను బికారివాడిన్ని, డబ్బులేదు. చదువులేదు...."

"అన్నీవస్తాయ్ శ్యామూ, ప్రాణం పోసిన భగవంతుడు బ్రతికేదారీ చూపిస్తాడు." అని ధైర్యం చెప్పి యింటికి తీస్కెళ్లాడు శ్యామును.

సరోజను పెళ్లి చేస్కుని స్థిరపడదామని ఉద్దేశపడ్డాడు శ్యాము.

వ్యవసాయం చేస్కోమని మేనమామ పోరం అప్పజెప్పాడు. కాని శ్యాము పల్లెటూళ్లో వ్యవసాయం చేస్తూ ఉండలేకపోయాడు. ఊహకైనా సరిగా అందని ఎత్తులేవో సాధించాలనే తపన ఇంకా పీకుతూనే వుంది.

మేనమామ రాజధాని వెళ్లాడు. డబ్బు ధారపోశాడు. అల్లుడికి ఎలక్ట్రిసిటీ ఆఫీసులో ఉద్యోగం వేయించాడు.

పల్లెటూళ్లో పేడవాసనా, గడ్డివాసనా తప్పించుకుపోడానికి ఏ ఉద్యోగంఐనా ఒకటేలే అని సంబరపడ్డాడు శ్యామరావు.

అతన్నే సర్వస్వంగా చూసుకొనే సరోజ; అడపా తడపా డబ్బు సాయంచేసే మామయ్య.

శ్యాము జీవితం అయిదు సంవత్సరాలపాటు సాఫీగా సాగింది.

ఆ అయిదు సంవత్సరాలల్లోగా పుట్టిన రాముడు (తండ్రి పేరే గాడు కొడుక్కి) ఇప్పుడు ఎన్మిదేళ్ల వాడయ్యాడు. వాడి తర్వాత న సుధ ఆరేళ్ల పిల్లఅయ్యింది. రాముడు మూడో క్లాసులోనూ, ఒకట్లోనూ ఉన్నారు.

అయిదు సంవత్సరాల తర్వాత మావయ్య హఠాత్తుగా జెజబ్బుతో పోయాడు.

ఆయన పోయిన తర్వాత సంవత్సరము కంటె ఎక్కువ బ్రతక అత్తయ్య.

ఆ యిద్దరూ పోవడంతో పల్లెటూళ్లో వున్న ఆధారం తెగిపోయింది ము జీవితంలో.

నిన్నటి ఉదయంలాగానే నేటి ఉదయం. నిన్నటి సాయంత్రం నే నేటి సాయంత్రం, జీవితం చప్పగా తయారయింది.

చుట్టుప్రక్కలంతా చీకటి ముసురుకుంది. తల ఎత్తి పైకి చూశాడు డు. ఆకాశంలో నక్షత్రాలు మినుకుమినుకు మంటున్నాయ్.

"ఎన్మిది గంటలయ్యుంటుందేమో!" అనుకున్నాడు.

ఏడున్నరకే రావలసిన ఎక్స్‌ప్రెస్ ఇంకా రాలేదు.

ఎందుకోసం బ్రతకడం తను.

ఇప్పుడు ఇటొచ్చే బండిక్రింద తలపెడ్తే ఏంపోయింది. తనంతలో ఎవరికి నష్టం?

తను ఎందుకు చచ్చిపోవాలి? అనేందుకు వరసగా కారణాలు లెక్కన్నాడు శ్యాము.

చదువులో పైకి రాలేదు తను.

నాటకాంలలోనూ అడుగులో వుండిపోయాడు.

ప్రేమించి భంగపడ్డాడు.

స్నేహితులనుకున్న వాళ్ళచేతనే మోసగింపబడ్డాడు.

తన మూలాన అంతులేని శోభకి గురై కాని వయసులో కన్నుమూశారు తల్లి, తండ్రి.

ముందు జీవితంలోనన్నా తను సుఖపడతాడనే నమ్మకం లేదు.

చిన్ననాడు తను ఊహించుకున్న బంగళా కట్టించలేదు. దాంట్లో పెద్దతోటవేసి ఆ తోటలో పూలమధ్య విశ్రాంతి తీసుకోలేదు.

కార్లమీద హాయిగా తిరగలేదు.

మనసుకు నచ్చింది తినలేదు.

మనసుపోయిన బట్ట కట్టలేదు.

తనకున్న దేమిటి?

ఓ గుమస్తా ఉద్యోగం:

తనుపోతే ఎన్నాళ్ళుగానో ప్రమోషన్ లేకుండాపడుతున్న గౌరీపతి కన్నా వొస్తుంది ఆ ఉద్యోగం.

నాలుగు సాధారణమైన నూలుచొక్కాలు. పంట్లాములు-వీటికోసం బ్రతకాల్సినంత పనిలేదు. ఎప్పుడూ ఖాళీగా వుండే ట్రంకుపెట్టె. దాన్ని పాత యిత్తడి సామాన్లు కొనేవాడి కమ్మిపారేస్తుంది సరోజ. అలా పారేస్తే ఓ అయిదు రూపాయలన్నా వస్తాయ్

తన పాతబడిపోయిన అశోకాపెన్ను. రాముడికి చిన్నప్పట్నుంచి దానిమీద మనసే. వాడన్నా తీసుకుంటాడు దాన్ని.

తనకో పెళ్ళాం వుంది. పెళ్ళాం చచ్చిపోతున్న వాళ్ళలో చాలా మందికి వుంది. పెళ్ళాం ఎవరికి పడితే వాళ్లకే వుంటుంది. బ్రతకమ వేందుకు పెళ్లాం వుండడం ఓ పెద్ద కారణంకాదు. తన భార్యకి అందం కూడా వుంది.

కాని, ఆ అందం తన మూలాన వృధా అయిపోయింది.

చచ్చిపోయేందుకు, చచ్చిపోకుండా వుండడానికిగల కారణాలు తేల్చగా తేల్చగా చచ్చిపోయేందుకు గల కారణాలే ఎక్కువగా ఉన్నాయ్.

తను బ్రతకడానికి—

తను ఆఫీసులో సూపరెంటు కావాలి. అప్పుడు తనకి పదొందలు జీతం వస్తుంది. ఉండడానికి బంగళా ఉంటుంది. దాని ముందు చిన్న తోట తప్పకుండా వుంటుంది. గవర్నమెంటు యిచ్చే జీపు స్వంతానికూడా హాయిగా వాడుకోవచ్చు. కాదనరు ఎవ్వరూ!

టెర్లిన్, ట్వీడు, వులెన్ సూటూ కుట్టించుకోవచ్చు.

దర్జాగా సైపు కాల్చొచ్చు.

కాని ఇవేమీ తనకి లేవు.

అందువలన తను పోవాలి, చచ్చిపోవాలి.

ఈ రకంగా అస్తవ్యస్తంగా పరిగెట్టాయ్ శ్యాము ఆలోచనలు.

పైన వ్రాసిందంతా ఏదో హాస్యంగా వున్నట్లు అనిపించినా, ఈ ఆలోచనలన్నీ చేసిన శ్యాము మనసులో మాత్రం గిరుడు కట్టిన నిరాశ. నిస్పృహ నిండుకున్నాయ్.

నిజంగానే చచ్చిపోవాలని నిర్ణయించుకున్నాడు శ్యాము.

రైలు పట్టాలమీదే కూర్చుని ఉన్నాడు. ఏ క్షణంలోనైనా రైలు రావచ్చు. అది వెళ్ళడంతో తనూ వెళ్లిపోతాడు

నిత్యం ఈ అర్థంలేని దరిద్రపు బ్రతుకు యిక బ్రతకక్కర్లేదు.

అలా ఎంతసేపున్నాడో శ్యాముకి తెలీదు. మినుకుమంటున్న నక్షత్రాలు, సన్నగా వస్తున్న గాలి, చుట్టూ చీకటి, నిశ్శబ్దం-అన్నీ కలిసి శ్యాము మెదడును జోకొడ్తున్నాయ్. పల్చని నిద్రపొర తెలివిని కమ్ముతోంది.

పట్టాలు దడదడ లాడుతున్నాయ్. మెయిల్ రెండుగంటలు లేటన్న కోటయ్య మాటలు గుర్తుకొచ్చాయ్—మత్తులోంచి బయటపడ్డ శ్యాముకు.

తేలుకుట్టినట్టు చురుక్‌మని లేచి నిలబడ్డాడు. మెయిలు యింజను ఏభై గజాలదూరంలో వుంది బొయ్‌మంటూ అరుస్తూ.

బొమ్మలా నిలబడ్డాడు శ్యాము.

ఆగకుండా వెళ్లిపోయింది మెయిలు.

శాశ్వతమైన నిద్రనుంచి రెండు సెకన్ల దూరంలో తప్పిపోయాడు శ్యాము.

ఆ చక్రాలక్రింద పడి గుర్తు తెలీకుండా తల యాభై గజాల దూరాని కెగిరి, మొండెం వికృతంగా, ఎర్రగా కారిన రక్తంలో తడిసిపోయి

మున్సాంబాబుకి. పెద్ద గీద సచ్చిపోయింది. పట్టుకున్న గీదల్ని ఇడిపించుకున్నాను. బాబు కంతా తెలుసును" అని పోలమ్మ దీనంగా వాళ్లకు చెప్పి పంపించింది.

ఆ సాయంత్రం మనసంతగా బాగాలేక పోయినా కోవెలకు వెళ్లక తప్పలేదు పోలమ్మకు. చందాలిచ్చిన వారి పేర్లు చదివాడు మునుస్వామి. పోలమ్మ పేరు చదవగానే నిల్చుని రెండు చేతుల దండం పెట్టి కూర్చుంది.

"భక్తులందరూ శ్రద్ధగా హరికథ వినండి. ఆఖరున హారతి పళ్లెంలో మీకు తోచింది ... మామూలు రివాజేగా!" అని ప్రకటించి మునుస్వామి ముందు వరుసలో కూర్చున్నాడు. సిల్కు పంచతో, ఎర్రటి శాలువతో నుదుటి విభూతి రేఖలతో మునుస్వామి కళ్ళు మూసి హరికథ శ్రద్ధగా వింటున్నాడు.

పోలమ్మ మాత్రం మనసులోనే ప్రార్థించుకుంటోంది మునుస్వామి తన గేదెల్ని పట్టుకోకుండా చూడమని ...

హరికథ ఆఖరు ఘట్టం. హారతి పళ్లెం పట్టుకున్న కుర్రవాళ్ల వెనుక మునుస్వామి కూడా తిరుగుతున్నాడు.

పోలమ్మ రెండు రూపాయల నోటు వేసింది. "నమ్మల్నో కంట చూడు మున్సాం బాబు" అన్నట్టు పట్టె పట్టె దండం పెట్టింది.

ఎవరిండ్లకు వారు తిరిగి పోతున్నారు.

మునుస్వామి మైకులో చెప్పాడు మర్నాటి హరికథ గురించి ...

ఇంటికెళ్లిన పోలమ్మ పగటి మెతుకులే తిని, అప్పుడే తూగుతూ ఇంటికి వచ్చిన భర్తను చూసింది.

"ఎక్కడికెళ్లావేటి?"

"మన గీదను కొన్నాడే గౌరీశు పుల్లకల్లు ఫుల్‌గా పట్టేసినాడే! తింటే పోలమ్మ తిడతాదన్నా ఇనకుండ తినిపించాడే!"

"అది సచ్చి నేనేడుస్తావుంటే నువ్వు దాన్ని తినొచ్చి నావా! నమ్మల్నో కంట సూడు మున్సాం బాబూ! అని రెండు సేతులెత్తి దండమెట్నాను. పది హరికథకు సందా కట్నాను. పళ్లెంలో రెండు రూపాయిలేసినాను. రేపు కూడెల్లాని. అంటాముట్టకుండుంటే గీదల్ని పట్టేస్తాడు. గొడవెట్టకుండ, తిని తొంగో. తెల్లారే లెగిసి గీదలికి పాలు పితకాలి. కుడితెట్టాలి. కడగడానికి కాలవకి పంపాలి. గొప్ప సెమయిపోతన్నాది" అని గొడవ పెట్టింది. ఎక్కడి వారక్కడ నిద్రపోయారు ...

మర్నాడు గంగయ్య గేదెల్ని కడగడానికి ఎల్లయ్య పచ్చగడ్డి తవ్వి తీసుకురావడానికి బయలుదేరారు.

"ఏటీ సాయం పెయ్యలేక పోతున్నాను. ఇయ్యాలిటె మంచి గడ్డి తెస్తాన్లేయే! అంటూ టూ టౌన్ పోలీసు ముందుగా గేదెల్ని తోలుకు పోతున్నారు. రోడ్డు కడ్డుగా పడున్న ఆంబోతు చిన్న గేదెను అమాంతంగా పక్కకు నెట్టింది. మెక్కుతూ భయంతో పారిపోతున్న గేదెను చూసిన ఎల్లయ్య మనసు క్రోధంతో నిండిపోయింది. చేపాటి కర్రతో ఎద్దును దబదబ బాదాడు. ఆ కోపం అంతటితో ఆగిపోలేదు. రోడ్డు కడ్డుగా పడున్న గాడిదలను చిందర వందరగా తరిమాడు. ఇటునటు పోతున్న రిక్షాలు, కార్లు, సైకిళ్లు కాసేపు ఆగిపోవడం సైమంచి చూస్తున్న పోలీసు ఎల్లయ్యపై విరుచుకుపడ్డాడు.

"మీరు తోలరు. నేను కొట్టి తోలితే తప్పంటారేటి బాబూ! ఆ సిన్న గీదను ఎద్దు కొట్టింది. అవుదుదై పోతే దాని బాబిస్తాడా డబ్బు? నిన్ననే పెద్ద గీద సచ్చిపోయింది బాబూ!"

"ఆట్టే వాగితే న్యూసెన్సు కేసు కింద లోపల తోయించేస్తాను" అని భయపెట్టి ముందుకు పోయేలా చేశాడు పోలీసు.

పదకొండు గంటల సమయం. ఎల్లయ్య, గంగయ్య

మాంసం ముద్దలు భయంకరంగా వున్నాయి. ఆ దృశ్యం మనసులో మెదిలి శ్యాముగుండె ఘనీభవించి పోయింది చల్లని భయంతో.

పరుగులాంటి నడకతో యింటిదారి పట్టాడు.

సరోజ యింటి దగ్గర ముందు గుమ్మంలో నిలబడి ఎదురుచూస్తోంది.

రాముడు, సుధ చాపమీద పడుకుని నిద్రపోతున్నారు. రాముడి కాళ్ళు సుధ మెడమీద వేసి వున్నాయి. సుధ జుట్టు చెదిరిపోయి అందంగా చావంతా పరుచుకు వుంది. ఇద్దరి మొహాలూ ప్రశాంతంగా, చల్లగా వున్నాయ్. వాళ్ళిద్దరి మధ్యా ఒక చిన్న సంసారపు తాటాకు బుట్టవుంది. ఆ బుట్టలో లక్కపిడతలూ అవీ ఏం లేవు.

"ఇంత లేటెందు కయిందండీ?" అని వంటింట్లోకి వెళ్ళింది సరోజ.

పిల్లలిద్దరి ప్రక్కన చాపమీద కూర్చున్నాడు శ్యాము.

సంసారపు బుట్టమీదవున్న సుధ చెయ్యి మెల్లగా తొలగించి మూత తీసి చాపమీద వుంచాడు.

అందులో పిల్లలిద్దరి ఆస్తి వుంది. వాళ్ళ సంతోషానికి, గర్వానికి కారణం ఆ ఆస్తి: వాళ్ళని సంతృప్తిగా బ్రతికిస్తున్న ఆస్తి.

అందులో వున్నవి ఒక్కొక్కటీ బయటకు తీశాడు శ్యాము.

పదిపైసల బిళ్ళ ఒకటి. నయాపైస బిళ్ళ ఒకటి. ఒక ప్లాస్టిక్ బాతు బొమ్మ, చిన్నది-ఎక్కడో బినాకా టూత్‌పేస్టు పెట్టెలోది. పార్క్‌డేవిస్ మందులకంపెనీ వాళ్ళ ప్లాస్టిక్ చెంచా ఒకటి. అంగుళంన్నర పొడుగు, రెండువేపులా చెక్కిన ఎర్రపెన్సిలు, నీలిరంగుది పెన్సిలు ఒకటి, అదే రంగు కొంచెం చిన్నది మరో పెన్సిలు. చిన్నచిన్న నల్లపలక పుల్లలు అయిదు. పంచరంగుల పలక పుల్లలు నాలుగు. ఒక చిన్న తెల్లసుద్ద ముక్క. సుధ రాముడు అనిరాసి వున్న కాగితం ఒకటి.

విలువలేనివయినా ఆ వస్తువులు తన పిల్లలిద్దర్నీ ఎంతో సుఖంగా బ్రతకనిస్తున్నాయ్. హాయిగా, నిర్మలంగా, నిద్రపోనిస్తున్నాయ్.

నాలుగు డజన్ల బంగారు ఉంగరాలు యిచ్చినా వీళ్ళకి యింత సంతోషం కలుగుతుందా అని?

తనవో గొంతెమ్మ కోరికలు. అవన్నీ తీరితేమాత్రం తను సుఖంగా వుంటాడా? చిన్నప్పటినుంచీ బయట సంతృప్తికోసం వెతికాడే కాని అది మనసులోనే పుట్టాలని తెలుసుకోలేక పోయాడు.

తన ఎదుట నిద్రిస్తున్న పిల్లలిద్దరూ రెండు బంగారు బొమ్మల్లా కనిపించారు శ్యాముకు.

"సరోజా .... సరోజా...." అంటూ అరిచాడు శ్యాము.

"వస్తున్నానండీ .... " అంటూ వచ్చింది సరోజ.

"వీళ్ళిద్దరూ నా ఆస్తి సరోజా: నాకు దరిద్రంలేదు. నిరాశలేదు. నాకిప్పుడు చావాలనిలేదు సరోజా ...."

"బాగుంది వరస." అంటూ లోపలికెళ్ళిపోయింది సరోజ.

శ్యాము కళ్ళు చెమర్చిన సంగతి ఆమె చూడలేదు.

"ఆకలేస్తోందా ?.... ఆనందంతో కడుపు నిండిపోయిందా ?...." అని అరిచింది లోపల్నుంచి.

ఆశకీ, నిరాశకీ, సుఖానికీ దుఃఖానికీ మధ్యవున్న పల్చని పొరని శ్యాము చీల్చి బయటపడ్డ సంగతి సరోజకి తెలీదు.

చచ్చిపోవాలనుకొనే ప్రతిమనిషీ బ్రతికేందుకు కారణాలకోసం నీట్లోంచి బయటపడ్డ చేప-- కొట్టుకుంటాడనే సంగతి శ్యాముకు తెలీదు.

కొందరికి దొరికేవి గడ్డిపరకల్లాంటి కారణాలు. మరికొందరికి దొరికేవి నిజమైన కారణాలు.

వీటిలో ఏదొచ్చిందో శ్యాముకు దొరికిన కారణం ?




ఒక బస్తా గడ్డి, గేదెర్ని తీసుకొచ్చారు. కుంటుతూ నడుస్తున్న చిన్న గేదెను చూసి విచారించింది పోలమ్మ.

"కష్టాల మీద కష్టాలు. ఉన్న రెండు గేదలనైనా జాగర్తగా చూసుకోకపోతే ఇల్లెలాగ గడుస్తాది. గడ్డి మోసుకొచ్చినావు. అలాగ మారిపోయి మంచోడువై పోయావా" అని ఇద్దరికీ చద్దన్నం పెట్టింది.

ఆ సాయంత్రం కూడా హరికథ ముగిసింది. భక్తులు దయతో ఇచ్చిన డబ్బు హరిదాసుకు అందరి సమక్షంలో సమర్పించుకున్నాడు మునుస్వామి. ఆనాటితో అయిపోయిందనుకున్న పోలమ్మకు మైకులో మాటలు వినిపిస్తున్నాయి.

"మునుస్వామిగారు నూతన గృహ నిర్మాణ సందర్భంగా కోవెలలో మర్నాడు అఖండ జ్యోతి వెలిగిస్తారు. భక్తులందరూ నిచ్చేసి జ్యోతిని దేదీప్యమానంగా వెలిగేలా చేయాలి. ... మర్నాడు మునుస్వామి అఖండ జ్యోతి ఉత్సవానికి పోలమ్మ నేతి ముంతతో వచ్చి కూర్చుంది. పెద్ద ప్రమిదలో భక్తులు నూనె పోస్తున్నారు. పోలమ్మ నేతిని పోస్తూ "బాబూ! ఆవు నెయ్యి. మీ దీపం ఇంకా బాగా ఎలగాలి" అంటూ మునుస్వామి చూస్తుండగా వత్తిని పెద్దది చేసింది.

"మున్సాం బాబూ! పేదోళ్ళం - ఒ కంట సూడండి. నాకు కూడెట్టే పెద్ద గేద సచ్చిపోయింది. సెలవు తీసు కుంటామ బాబూ" అని భక్తిగా చెప్పి పోలమ్మ ఇంటికి తిరిగివచ్చింది.

"మున్సాం బాబు నా మొరిన్నాడు. దీవించినట్టు సెయ్యి పైకెత్తి ఆశీర్వదించినాడు. రేపట్నుంచీ మనకేం బయ్యంలేదు" అని ముగ్గురూ భోంచేసి ఎక్కడి వారక్కడ నిద్రపోయారు.

తెల్లవారింది. గేదెల కార్యక్రమం. తొమ్మిది గంటల సమయంలో గంగయ్య రోజాకుంటొచ్చాడు.

పోలమ్మప్పోయ్! కుంటి గేద వొదిలి మంచి గేదను మున్సాం బాబు మళ్ళీ పట్టేసినాడే అంటూ ముంతడు మంచి నీళ్ళు తాగడు.

పోలమ్మ బోడు చెవులు, ముక్కు తడుముకుంది. చిక్కంలో మిగిలిన చిల్లర డబ్బులు చూసుకుంది. అఖండ జ్యోతి ముందు అపర శివునిలా కూర్చున్న మునుస్వామి. దేవుని గుడిలో దీపాలు. ఉప్పొంగి ప్రవహించడానికి పెద్ద కాలువకు సహాయం చేస్తున్న పిల్ల కాలువలు...

ఆ అఖండ జ్యోతిలో తవలానే కాలిపోతున్న ఎందరో పోలమ్మలు ... పోలమ్మకు కనిపిస్తున్నారు.

# పిచ్చి పిలుపు



గురిలేని కాల్వల క్రూరవాదపు నెత్తు
ధారలేమో, 'ఉమ్మనీరు' కాగ
కరవు రక్కసి కోరకెరయైన ప్రజ, 'చావు
కేక'యే నీ పుట్టుకేక కాగ
ప్రత్తి రైతన్నల భార్యల సూత్రముల్
పెరిగి, నీ 'మెడబడ్డ ప్రేగు' కాగ
క్రొత్త 'బడ్జెట్'లోన కురిసిన వడ్డింపు,
నీకు చల్లిన 'కలినీళ్లు' కాగ

కాల రాక్షసి కడుపు చీకటి గృహాన
అరువదేడులు పడియుండి, ఆ 'తమస్సు'
చీల్చుకొని బైట పడినట్టి చిన్ని శిశువ!
విభవ వత్సర! నీకిదే పిచ్చి పిలుపు!

పచ్చడి అన్నమైన కడు భారమెయై విలపించు గేస్తుకున్
పిచ్చి వసంతమే మొరుగబెట్టును? కప్పకొనంగ పయ్యెదన్
తెచ్చుటకేనశక్తుడగు దీనుని బిడ్డకు, ప్రాయపున్ సిరుల్
వచ్చుట ముచ్చటేమగును? వద్దనపోవు గదా వయః ప్రభల్

రావయ్య! విభవాబ్ద నాథ! కవితా రమ్యాక్షర శ్రేణికా
శ్రీ వాల్లభ్య మెలర్ప నీ ఘనత వర్ణింతున్ ధరిత్రీ జన
స్వావష్టంభ నితాంత అకౌర్య ధిషణా సంహార ధీరుండవై
తావుల్ చిమ్మెడు శాంతి పూవుల ధరోద్యానమ్మునన్ నింపగా!

— డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్

## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

SPECIALIZING IN DIABETES

*** New Patients always Welcomed

*** Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

(201) 821-0873

Located at:

1950 Highway 27
North Brunswick, NJ

CALL FOR HOURS AND APPOINTMENT

WEEKEND AND EVENING HOURS AVAILABLE

## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

*******************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
*******************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901

(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816

(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

## INDO PAK GROCERIES

(An Indian Grocery Store in Parsippany Area)

FULL LINE OF INDIAN GROCERY
FRESH VEGETABLES EVERY WEEK

AND

VIDEO MOVIES: Telugu, Tamil, Hindi & Malayalam

*******************************************
OPEN SEVEN DAYS A WEEK
*******************************************

Store Hrs: Mon to Sat: 9.30 AM to 7.00 PM
Sun : 9.30 AM to 2.30 PM

+++++++++++++++++++++++++++++++++++++++++++

GREEN HILL SHOPPING CENTER
C/O CARD & GIFT BOX
160 PARSIPPANY ROAD
PARSIPPANY, NJ 07054

(201) 887-4777

## Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.

# దేవుని భూమి

ఆరేడువందల వరకు గడపలు వున్న ఆ వూళ్ళో ఎక్కువ మంది కూలి నాలి మీద ఆధారపడి బ్రతుకుతున్నవారే. నిజాము పాలన ఎన్నో ఏండ్ల క్రితం అంతమైనా వాళ్ళ ప్రతినిధులు, రామిరెడ్డి పటేలు, రంగారావు దొర ఇంకా బ్రతికే వున్నారు.

ఎంతో పెద్ద గుడిని కట్టించగలిగిన ఆ పెద్దమనుషులు బడిని గురించి పట్టించుకోకపోవడం వల్ల ఆ వూరికి హైస్కూలు కూడ రాలేకపోయింది. అందుకనే ఆ వూరి బాలురు ఏడవ తరగతి కంటే ఎక్కువ చదవలేక పోతున్నారు. రావుగారి పిల్లలు, పటేలు పిల్లలు మాత్రమే పట్టణంలో చదువుతున్నారు.

రహదారి నుంచి వూళ్ళోకి రోడ్డులేదు. బస్సు రాదు. వున్న బండ్లబాట కూడ సరిగ లేని కారణాన ప్రభుత్వ అధికారు లెవ్వరు ఆ వూరికి రానేరారు.

ప్రభుత్వం మిగులు భూములను హరిజనులకు పంచాలంటుంది. ఆ వూళ్ళో ముప్పది ఎకరాల బంచరాయి రోడ్డు ప్రక్కమ్మటే ఉంది. దాని మరో ప్రక్కన పాడుపడ్డ దేవాలయము, చుట్టూర తాడి చెట్లు. "ఆ భూమి దున్నుకుంటాము" అంటున్నారు ఆ గ్రామ హరిజనులు. "అబ్బె—వీలులేదు అంటున్నారు" దొర, పటేలు, ఇతర భూస్వాములు.

"ఏదో ఓట్లకోసం కాని లేకపోతే వాళ్ళకెందు కివ్వాలంట" పటేలు.

"భూమి నిస్తే ఓట్లు వేస్తారా! ఎవరు ఆరోజు కల్లు,సారకిస్తే వానికే" దొర.

"అయినా బంగారంలాంటి ఈ భూమిని వాళ్లకు ఇవ్వడం ఏమిటి, ఏ సౌవుళ్ళో చూపిస్తే పోలే" పటేలు

"సొల్లు లేవు, వల్లకాడు లేదు. అసలు వాళకు భూమెందుకంటా. గొడ్డుగోదా లేని సన్నాసులూ, వాళ్ళేమి పండించి చస్తారూ! ఒక వేళ ప్రభుత్వం ఇచ్చినా, ఎన్నాళ్లూ! మళ్ళీ ఏ నొప్పికో, ఏ రోగానికో లేదా పెళ్ళికో-కాకుంటే తాగుడుకో కుదువ పెట్టరూ. ఆ తర్వాత తీసుకున్న డబ్బు కట్టలేక మళ్ళీ మనకు అనటగట్ట మానరు"

బంచరాయి చెలకలో హరిజనులు చెట్లు కొడుతున్నారని తెలిసి ఆవశానికి వెళుతున్నారీ మహానుభావులు. వారి వెనక వూళ్ళో జనాన్ని కులాలవారిగా లేపుకొస్తున్నాడు మస్కూరి మాదన్న

"భూమిలేని పేదవాళ్ళకు మిగులుభూమిని పంచాలి అనే కదా ప్రభుత్వము ప్రకటించింది. పేదవాళ్ళు అన్ని కులాలలోనూ ఉన్నారు. మరి వాళ్ళ మాటేమటి, వీళ్ళకూ భూమి కావాలి". రామిరెడ్డి చెపుతూ పోతున్నాడు. రంగారావు హఠాత్తుగ ఆగి, రామిరెడ్డిని రెక్కపట్టి దగ్గరకి లాక్కొని "ఈ మాట అక్కడ వాళ్ళు ముందు అనేవుగట్ట. వాళ్ళు మాకూ కావాలని కూర్చొంటారు."

"అందర్కి కాస్త కాస్త యిప్పిస్తే రేపు పంచాయతీ ఎన్నికల్లో నాకు తప్పక ఓటు వేస్తారూ అని-" రామిరెడ్డి.

"నీ ఓటు పాడుగాను, నీకు ఎన్ని ఓట్లు కావాలో నా మీద వదిలిపెట్టు నేను చూసుకుంటా. ముందు ఈ భూమిని ఎవ్వరి పాలు కాకుండా చూడు. రోడ్డుప్రక్కంి భూమి ముందు ముందు ధర పలుకుద్ది. రేపు మన పిల్లలకు ఏ ఉద్యోగము దొరక్కపోతే ఏదైనా ఇండస్ట్రీ. ఆఖరికి కోళ్ళఫారమైనా పెట్టొచ్చు. లేదా కొన్నాళ్ళాగి ప్లాట్సుచేసి అమ్మితే పైసలే పైసలు" కర్ణం తన ప్లాను బయటపెట్టక తప్ప లేదు.

"ఇదిగో రామిరెడ్డీ, ఎన్నికల్లో నిన్ను గెలిపించే భారం నాది ఈ విషయంలో నా మాట వినను. నేను అన్నీ చూసుకుంటా."

"సరేపదా" అంటూ ఇద్దరూ బంచరాయి చెలకవైపు నడిచారు.

అప్పటివరకే ఇంటికో మనిషి చొప్పున దాదాపు అరవై మందిదాక హరిజనులు చెట్లు కొడుతున్నారు. వాళ్ళ పిల్లలు,ముసలి వాండ్లు ఆ చెత్తనంత ఒక్కచోటికి చేరుస్తున్నారు. వాళ్ళ ఆడవాళ్ళు సద్ది గంపలతో వచ్చి, వాటిని గెట్టుమీద పెట్టి చెత్త కుప్పలకు నిప్పంటిస్తున్నారు.

కరణం, రామిరెడ్డి ఇద్దరు గెట్టు చేరేసరికి మస్కూరి వూరందరిని లేపుకొచ్చాడు. అందరు గెట్టుమీద నిలుచున్నారు. అంతవరకు చెత్తను కూడేస్తున్న ముసలివాళ్ళు కరణానికి,రామిరెడ్డికి నెత్తి రుమాళ్ళుతీసి దోసిలి పట్టుకొని వంగి దండంపెట్టారు.

"ఏం పాపిగ, ఎవరిని అడిగి ఈ భూమిలో చెట్లు గొడుతుండ్రు" దొర.

"అదేంది దొర, అందరి కెరుకనాయె. రామిరెడ్డి పటేలు గూడ దున్నుకొమ్మనే."

"మా గోపాల్-అదే రాజిగాని కొడుకు పట్నంలో హాస్టల్లో చదువుకుంటాడు. ఆడు తహశీలు దొరను అడిగి వచ్చిండట" అంటూ అందరిలోకెల్ల పెద్దవాడు మల్లయ్య నసిగాడు.

"పటేలు దున్నుకొమ్మనడం, మీరు దున్నటం, మరి ఆ తహశీలు దొరేమన్న పట్టా యిచ్చిండ, ముందు అందర్ని పని ఆపి ఇక్కడకు రమ్మను."

"మంచిది దొర, అరే ఓరి లింగయ్య, రంగయ్య, లచ్చయ్య, ఆ పుల్లి వాని పని ఆ పుల్లి, అందరు యిటు రాండ్రి, దొర ఏదో చెపుతాడట" అని అందరినిపిలిచాడు మల్లయ్య.

అందరు వచ్చాక "ఏడి ఆ రాజుగాడి కొడుకెక్కడ" కరణం.

"ఆడు సమితి ప్రెసిడెంటును కలిసొస్తానని పోయిండు. యింకా రాలేదు" మల్లయ్య.

"ఆ ప్రెసిడెంటు మిమ్మల్ని, ఈ వూర్ని అమ్మే బాపతు. ఆయన మీకేమి ఒరగ పెడతాడ్రా సన్నాసుల్లార. రేపు ఎలక్షన్సు వస్తున్నాయని ఓ ఎత్తు వేశాడంతే" దొర.

"అయినా తరతరాలనుండి ఈ గడ్డంతా ఎవ్వడు సాలు పెట్టలేదు. కొండ్ర ఎయ్యనూలేదు. ఇయ్యాల్లా మీరు గొసిపెట్టినార్రి దీన్ని దున్నడానికి".

కుడిచేత్తో కొంగుపట్టుకుని ఎడమచేతితో వాళ్ళను, భూమిని చూపిస్తూ వెటకారం నిండిన గొంతుతో అంటున్నాడు దొర.

"మంత్రులొచ్చినప్పుడు ఏదో మాట్లాడుతుంటారు. మన వాళ్ళు వాళ్ళ తోక పట్టుకుని గోదావరి ఈదుతాం అంటారు" రామిరెడ్డి.

"చెప్పరేమిరా-మీ వూరందరికీ ఇష్టమేనా వీళ్ళు దీనిని దున్నుకోవడానికి" కరణం అందరిని గద్దిస్తూ ప్రశ్నించాడు.

నెత్తిన వున్న గొంగళిని పంకలోకి మార్చుకొని పొడుగాటి కర్రను ఆసరాగ పెట్టుకొని" గొర్రె జీవాలు అటుఇటు తిరిగొచ్చి కాస్త నిలబడకుండా ఊరి పక్కన వున్న ఈ కాసింత భూమిని మీరు దున్నుకుంటే ఎట్లైద్ది మరి మేమెటు పోవాలి" అంటూ అడిగాడు వూరి పెద్దగొల్ల బీరప్ప.

"అవును — అవును ఈ మాట నిజం. పొలం తిరిగొచ్చి పశువులు పొద్దుగూకంగ కాసింత సేపు నిలబడడానికి జాగ లేకపోతే ఎట్లా" అన్నారు రైతులు.

చాకలి చౌడు కోసం, కుమ్మరి మన్ను కోసం ఊరన్నప్పుడు కొంత భూమన్న ఖాళీగా ఉండాలన్నారు.

అప్పుడెవొచ్చిన ఆ ఊరి పూజారి.

"ఇక దేవాలయం ఎన్నాళ్ళు అలా పాడుపడి వుంటుంది. దానికి మోక్షంలేదా! ఏదో ఆ దేవుడి పేర ఈ భూమిని పట్టా చేయిసే ఎవ్వరన్న మహానుభావులు సేవియ్యం చేసిపెడితే, గ్రామ ప్రజల తరపున ఇంత దీపారాధన చెయ్యొచ్చు.ఈవిషయం కూడ కాస్త ఆలోచించండి" అని ఓ గమ్మత్ నశ్యం పీల్చి, నశ్యం అంటిన వేళ్ళను తుండుగుడ్డకి తుడుచుకొన్నాడు.

అన్నీ విన్న కరణం, పటేలు గుస గుస మాట్లాడుకొని "ఏది ఏమైనా పూజారి చెప్పినది వినదగ్గది. మనమందరం తగు ఏర్పాట్లు చెయ్యవలిసింది గూడ. ఏమంటారు" అందరి వైపు చూస్తూ.

"మేము మాత్రం ఎలా కాదంటాము. దేవుడికి దీపారాధన వద్దంటామా" అన్నారు అందరు.

హరిజనులు తప్ప మిగతా కులాలవాళ్ళు అందరు సరెనని, ఆ భూమిని దున్నవద్దని హరిజనులకు మరి మరి చెప్పి వెళ్ళిపోయారు.

ఏంచేయాలో తట్టక కాలుతున్న కుప్పలను, వాటిని ఎగదోస్తున్న పిల్లలను చూస్తూ నిలుచున్నారు.

* * *

హరిజనులు భూమిని దున్నారు.

హరిజనులు దున్నిన నాగలి చాలులో ఓ దేవుడి విగ్రహం బయటపడింది.

ఆ విగ్రహం దగ్గర పూనకం వచ్చిన స్త్రీ కొలుపు చెప్తోంది. ఆమె చుట్టూరా జనం.

"ఈ భూమి దేవుడిదని, అందుకని తరతరాల నుండి దీన్ని ఎవ్వరూ ఆక్రమించలేకపోయారని, ఒకవేళ ఎవ్వరైనా అలాంటి ప్రయత్నం చేస్తే దానిఫలితం తీవ్రంగావుంటుంది" అని పూనకం వచ్చిన అమ్మవారు చెప్పింది. ఆ మాటలనే దొరగారు వూరంత చాటింపు చేయించాడు.

రకరకాల మాటలమధ్య అంతుపట్టని అనుమానాల మధ్య ఆ దినం గడిచింది.

అర్ధరాత్రి దాటాక హరిజనవాడ తగలబడుతున్న మంటలు. తట్ట, బుట్ట చంటి పిల్లల్ని చంకనెత్తుకొని, ముసలి వాళ్ల రెక్కలు పట్టుకుని గుడిసెల్లో నుండి బయటపడి తమ సర్వస్వం మంటల పాలై పోతుంటే చూస్తూ ఏడుస్తున్నారు.

అన్నీ పూరి గుడిసెలే. అందరు నిద్ర నుంచి లేచి, తాడు, బొక్కెన అనేలోపలనే మంటలు అంటుకున్నవి.

ఎన్ని ప్రయత్నాలు చేసినా మంటలు అదుపులోకి రావడం లేదు.

కోడి పిల్లలు, మేక పిల్లలు మొదలైన వాళ్ళ ఆస్తి అంతా క్షణంలో బూడిద అయింది. వూళ్ళో వాళ్ళందరు మంటల్ని ఆపే ప్రయత్నం ఎంతో చేశారు కాని ఆపలేకపోయారు.

హరిజనవాడ పూర్తిగా తగలబడిపోయింది! దొర పటేలు కర్మ సిద్ధాంతాన్ని విప్పి చెప్పుతున్నారు. దేవుడు భూమిని, దేవతా విగ్రహాన్ని కదల దున్నినందుకే హరిజనవాడ తగలబడ్డదని పూజారి అన్నప్పుడు "ఔను" అన్నాడు దొర "నిన్న కొలుపులో చెప్పినది నిజమైనది" అన్నాడు పటేలు.

"కాదు అంతా అబద్ధం" గోపాలం అరిచినప్పుడు జనం అంతా అతనివైపు, అతని చూపుడువేలు వైపు చూస్తున్నారు.

—బోయ జంగయ్య

# సంక్రాంతి లక్ష్మి

వచ్చింది వచ్చింది సంక్రాంతి లక్ష్మి
కొండంత సంబరము తెచ్చింది లక్ష్మి

గంగిరెద్దులవాని సన్నాయి పాటలతో
బుడబుడక్కలవాని ఢమరుక ధ్వనులతో
సాతాని జియ్యరుల హరికీర్తనములతో
స్వాగతము పలికింది సౌభాగ్యలక్ష్మి

చలిచలి గాలులతో గిలిగింతలనుపెట్టి
భోగిమంటలతోడ వెచ్చదన మొసగింది
ఆడబిడ్డలకేమో ఆనంద మొసగింది
ఎన్నెన్నో ఊహలను మదిలోన నిలిపింది

ఇంటి ముంగిల్లలో ముత్యాల ముగ్గులు
ముగ్గుల్లో మురిపెంగ గొబ్బెమ్మలను ఉంచి
గొబ్బెమ్మ శిరమందు గుమ్మడి పూలుంచు
కన్నెపిల్లలకెంతో సోయగము నిచ్చింది

పడచు పడతులకు గడుసుతన మిచ్చింది
గడుసు బావలమనసు ఉడికింప చేసింది
క్రొత్త అల్లుళ్లకు కోర్కెలను పెంచింది
మామగారల మనసు నొప్పింప చేసింది

సంక్రాంతి శుభాకాంక్షలతో,

ఎ. రామసుబ్బారెడ్డి,
హిందీ పండిట్,
జి. ప్ర. ప. ఉన్నత పాఠశాల
కొండాపురం,

### నిజం సార్

ఒక ప్రఖ్యాత టైర్ల కంపెనీ వ్యాపార ప్రకటనలో యిలా వుంది— "జీవితంలో ఒక సారి మా టైరుని వేసుకుంటే చాలు. మళ్ళీ మళ్ళీ దీనినే కోరుకుంటారు."

## ANSWERS TO THIS MONTH'S QUESTIONS

1. The definition of a mountain/ hill/hillock is based on the height of the elevated ground. Generally mountain is one which is about 2000 ft above sea level, plus steep slopes, lofty peaks, rugged terrain; while hill is one where the height is more than 100 feet with not much of steep slopes, peaks etc. Hillock is one which is less than 100 feet height and can be levelled.
2. In geology, the technical name for mountain building is orogenesis.
3. Structurally, mountains are of several kinds. They include isolated volcanic mountains constructed from accumilated lava flows, and extruded igneous rocks. Another kind of mountains are formed by tilt of the blocks along such areas of separation as the rifts and fractures of the earth's crust. This gives rise to different kinds of soil, rock and gravel and in variable combination of these - giving rise to many different kinds of mountains.
4. Most mountains are formed by faulting, folding or volcanic activity. Mountains formed by vertical faults are called block mountains e.g., Sierra Nevada Mountains in CA. Folding can cause mountains in two ways: in geosynclinical folding, deep depressions are formed which gradually gets filled which gets squeezed in course of time by the two sides and thus rises up as a mountain. The Alps and the Himalayas are formed by the second method of folding, where sideways movement of the plates cause the formation of the mountains. It is easy to imagine how a volcano can produce a mountain.
5. Mount Everest, Godwin Austen (K-2), Kanchunjunga I, Lhotse I, Makalu I, Dhaulagiri; Mansalu I; Cho Oyu; Nanga Parbat I; and Annapurna.I.
6. Kanchunjunga I at 28,208 ft was conquered in May 1955, led by Charles Evans (English Expedition)He didn't step on the actual summit at the request of the Sikkim government, as they consider that peak as very sacred.
7. (1) Mt McKinley (Alaska),(2) Mt Whitney, CA 14,494';(3) Aconcagua (Argentin (4) Communism Peak or Stalin peak (5)Mt Cook;(6) Mt Kilimanjaro (Tanzinia) (7)Mt Blanc (France/ Italy border). Mt Everest is 29,028 ft at its peak.
8. Many, or rather innumerable ! As informed above, almost every country has one or more mountain ranges due to structural formations. The most important are the Himalayas, Alps, Rockies, Andes, etc.
9. Mountain range Caucasus of USSR, which separates Europe from Asia.
10. Annapurna III was climbed by an all women Japaneese team in 1970; while an all women US team climbed Mt McKinley also in 1970.
11. One submarine mountain, discovered in 1953, near the Tonga Trench between Samoa and New Zealand, rises 28,500' from its sea bed; yet 1200' below surface. The world's tallest mountain measured from its submarine base in the Hawaiian Trough to peak,is Mauna Kea, on the island of Hawaii with a combined height of 33,476' of which 13,796' are above sea level.
12. Dhaulagiri (26,810') was considered the tallest until Sir George Everest, former Surveyor General of India prooved that the peak hitherto known as Sagarmatha or Qomolongma was the tallest at 29,028' ± 25'. First attempts to climb that peak started in 1921; apart from many abandoned attempts, 11 men died, before Mt Everest was finally conquered at 11.30 am IST on May 29th, 1953 by Edmund Hillary of New Zealand and Sherpa Tenzing Norgay of Nepal.
13. Mauna Kea of Hawaii (see answer 12).
14. Dhaulagiri, conquered in 1960.
15. Kanchenjunga I at 28,208' is considered most difficult to climb due to its steep slopes on three sides; Conquered in 1955 by Charles Evans.
16. Amongst all aspects of mountain climbing, rock climbing and rope handling (especially rope handling - essential line of retreat) are vital arts.
17. A.F.Mummery, a brilliant British mountaineer of the late 19th century, who disappeared on Nanga Parbat (26,660') during one of his Himalayan expeditions, was the true forerunner of rock climbing and mountaineering.
18. In 1760, a Genovese scientist, Horace Benedict de Saussure, overcome by the beauty of Mt Blanc, poineered mountain climbing for cash awards.
19. Yes ! There is every chance for a new mountain to form at any time due to earthern plates which rub against each other or by volcanos.
20. This is a tricky question. Mountain ash is different from volcanic ash. Mountain Ash is a flower plant. Eucolyptus plant also is known by this nam

# ONE·STOP·TRAVEL

**Travel is more than tickets—and we're more than an average agency—we're full service!**

- Business travel
- Complete vacation planning
- Cruise Specialists
- Club Med Experts
- Gift Cheques
- 1400 Offices* worldwide for your convenience and assurance
- American Express® Travelers Cheques

WORLDWIDE · CUSTOMER CARE

AMERICAN EXPRESS Travel Service

• Offices of American Express Travel Related Services Company, Inc., its affiliates and representatives.

*Shanthi Travel, Inc.*

194 DIAMOND BRIDGE AVE., POST OFFICE BOX 446,
HAWTHORNE, NEW JERSEY 07507
(201) 423-4444

Member ASTA American Society of Travel Agents

AMERICAN EXPRESS Travel Agency Representative

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN
WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'S & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ ~~14~~ 16 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**